Vol. IX

Book - 2

31st August, 1982

(Tuesday)

9 Bhadra, 1904 S. E.

THE ANDHRA PRADESH

LEGISLATURE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

CONTENTS

			Pages
1.	Oral Answers to Questions.	...	152
2.	Short Notice Questions and Answers	...	168
3.	Business of the House.	...	183
4.	Statements by the Minister for Power :		
	re : Failure of Power supply on 30-8-1982.	...	183
	re : Commissioning of the first unit at Srisailam Power Station.	...	184
5.	Business of the House	...	185
6.	Matters Under Rule 329		
	re : Fire accident to Kurravaripalem in Prakasam District.	...	185
	re : Irregularities in the admissions to the Private Engineering Colleges in the State	...	187
	re : Shifting of the Head Quarters of Sher Mahammadpuram Panchayat Samithi.	...	193
7.	Calling Attention Matters :		
	re : Fire accident at Chinnaboyalapalli, Yerragendapalem Taluk.	...	196
	re : Late Publication of the results of the Technical Examinations.	...	196
	re : Promotional Avenues to the candidates who have passed B.Sc., Public Health course.	...	197
	re : Need to increase the number of seats in the S. V. Medical College, Tirupathi.	...	200
	re : Construction of a Reservoir on Naguleru near Karampudi in Guntur District.	...	202
	re : Distribution of House site pattas.	...	204
8.	Presentation of Petitions – A. P. Teachers Federation	...	206

To be Continued in the Cover 3rd Page

Printed by the Director of Printing, Government of Andhra Pradesh 1987

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	
Deputy Speaker :	Sri A. Eswara Reddy
Panel of Chairmen :	1. Smt. D. Indira 2. Sri D. K. Samarasimha Reddy 3. Sri B. Niranjana Rao 4. Sri V. Sobhanadreswara Rao 5. Sri K. Govinda Rao 6. Sri C. N. Reddy
Secretary :	Sri E. Sadasiva Reddy
Joint Secretary :	Sri D. L. Narasimham
Deputy Secretary :	Sri M. Ramanadha Sastry
Assistant Secretaries :	1. Sri S. Purnananda Sastry 2. Sri M. Viswanatham 3. Sri J. V. Ramana Murthy 4. Sri P. Bashaiah 5. Sri A. V. G. Krishna Murthy 6. Sri M. V. Hanumantha Rao 7. Sri N. Pattabhirama Rao 8. Sri Habeeb Abdur Rahman
Chief Reporter	Smt. M. V. S. Jayalakshmi

(Contd from Cover Page 1)

9	Papers laid on the Table	206
10.	Papers placed on the Table.	206
11.	Government Motion	
	re : A. P. Electricity Board – Borrowing Power	207
12.	Annual Financial Statement (Budget) for 1982-83 Demands for Grants –	214
	Relief and Rehabilitation – Community Development – Civil Supplies Administration – Labour and Employment – Housing	
13.	Statement by the Minister for Education	
	re : Solvation of Educational Problems.	245
14.	Annual Financial Statement (Budget) for 1982–83 Demands for Grants–Relief and Rehabilitation etc.	247

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES OFFICIAL REPORT

Thirty fourth Day of the Twelfth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
TUESDAY THE 31st AUGUST, 1982

The House met at Half-Past Eight of the Clock.
(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

BREACH OF HATTI BELAGALLU TANK IN ALUR TALUK

331—

*10009–Q.–Sri M. Eranna (Aluru) :— Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) Whether it is a fact that the Hatti Belagallu Tank in Alur taluk of Kurnool District, was breached on 27–6–82 on account of rains;

(b) When was the said tank constructed and the amount allotted.

(c) the estimated cost of it;

(d) when the tank was breached, the extent of land in which crops were damaged;

(e) whether any compensation was paid to the ryots, whose crops were damaged on account of the breaching; and

(f) the quantity of the Cement allotted under the D.P.A.P. the quantity of the concrete metal that was used and when?

An Asterisk before the name indicates Confirmation by the Members.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES OFFICIAL REPORT

Thirty fourth Day of the Twelth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
TUESDAY THE 31st AUGUST, 1982

The House meet at Half-Past Eight of the Clock.
(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

BREACH OF HATTI BELAGALLU TANK IN ALUR TALUK

331—

*10009-Q.-Sri M. Eranna (Aluru) :— Will the Minister for Minor Irrigation be pleased to stete :

(a) Whether it is a fact that the Hatti Belagallu Tank in Alur taluk of Kurnool District, was breached on 27-6-82 on account of rains;

(b) When was the said tank constructed and the amount allotted.

(c) the estimated cost of it;

(d) when the tank was breached, the extent of land in which crops were damaged;

(e) whether any compensation was paid to the ryots, whose crops were damaged on account of the breaching; and

(f) the quantity of the Cement allotted under the D.P.A.P. the quantity of the concrete metal that was used and when ?

* An Asterisk before the name indicates Confirmation by the Members.

చిన్నతరహా నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు)

(ఎ) 27-6-1982/28-6-1982 రాత్రి కురిసిన భారీ వర్షాలవల్ల ఆకస్మికంగా ఉధృత ప్రవాహాలు రావడంవల్ల 27-6-1982 తేదీ వేకువజామున హత్తిబెల్గల్లు చెరువుకు గండి పడింది.

(బి) నిర్మాణం పనిని 8,71లో చేపట్టారు. 3/78లో పూర్తయింది. ఈ పనికి 3.992 లక్షల మొత్తం కేటాయించబడింది.

(సి) దీనికి అంచనా వేసిన ఖర్చు 3.992 లక్షలు.

(డి) 28-6-1982 తేదీ వేకువజామున చెరువుకు గండి పడింది. రుతువులో అదే మొదటి వర్షం కనుక గండి పడే సమయానికి పంటలు ఏమీ లేనేలేవు. అందు చేత పంటలకు నష్టం వాటిల్లే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఏఫ్) అసలు పనికి గండిపూడ్చే పనిని సాధారణ నిధుల నుండి మంజూరు ఇచ్చారు. అందుచేత అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం క్రింద సిమెంటు కేటాయించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్. ఈరన్న : 1971లో పని ప్రారంభించారని చెప్పారు. 1971 నుంచి ఎప్పుడూ ఆ చెరువుకు గండిపడలేదా? ఆ పని జరిగినప్పటినుంచి ఎన్నిసార్లు ఆ చెరువుకు గట్టు తెగింది. 27-6-82న మాత్రమే ఆ గట్టు తెగిపోయిందా? అంతకు ముందు ఎప్పుడైనా తెగిందా? అక్కడ రైతులు పంటలు వేసుకున్నారా లేదా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు : ఇది నల్లరేగడి నేల. అందుచేత ఆ చెరువుకు అప్పుడప్పుడు రిపేర్లు వచ్చాయి. సుమారు 8, 9 సార్లు రిపేర్లు చేయవలసి వచ్చింది. రు. 4,82,217 లు పెట్టి రిపేర్లు చేయించడం జరిగింది. ఇటీవల 28-6-82 న గండి పడింది. ఆ గండికి రూ. 25వేలు ఖర్చుపెట్టి రిపేర్లు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్ ఈరన్న : నేను మంత్రిగారికి ఆడ్వాన్సుగా మనవిచేసాను. 5-6-82వ తేదీన మా జిల్లాలో కలెక్టరు సమావేశం ఏర్పాటు చేసినప్పుడు మంత్రిగారు వచ్చారు. అప్పుడు చెప్పాను. సంవత్సరానికి రెండుసార్లు ఈ చెరువుకు గండి పడుతున్నది. దానికి ఇచ్చిన సిమెంటును ఇంజనీర్సు, కాంట్రాక్టర్సు కలసి తినేసారు అని

చెప్పడం జరిగింది. ఆ అధికారులమీద ఏమి చర్య తీసుకున్నారు? ఆపని ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను ఆ రోజునే ఎస్. ఇని పిలిచి పర్సనల్‌గా ఆ టాంకును ఇనస్పెక్టుచేసి పీలైనంత త్వరలో ఆ రిపేర్సు చేయాలని చెప్పడం జరిగింది. ఆ రోజున ఆకస్మాత్తుగా వర్షం పచ్చింది. దానివల్ల ఆ గండి పడడం జరిగింది. వెంటనే ఈ పని పూర్తి చేయడం జరిగింది. నేను ఇరిగేషన్ ఎస్.ఇ. గారికి చెప్పాను. ఆ గండి పూడ్చి ఆ టాంకు బండును స్ట్రెంథెన్ చేయాలని చెప్పడం జరిగింది.

డా. ఎన్. చంద్రమౌళి (చీరాల) :- గౌరవనీయులైన ఈరన్నగారు దాదాపు 22 రోజులముందే ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని పచ్చామని చెబుతున్నారు. ఇందులో కుంభకోణం ఉందని తెలుస్తున్నది. అందువల్ల దీనిని తిరిగి విచారణ చేయించి బాధ్యులైన వ్యక్తులను శిక్షిస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నేను కర్నూలు పోయినప్పుడు శ్రీ ఈరన్నగారు ఓరల్‌గా చెప్పారు. నల్లరేగడి నేలవల్ల గండి పడిందని, రా చెరువులోనే కాకుండా ఇంకొన్ని చెరువులలో ఈ విధంగా ఉంది. వాటిన్నిండికి రిపేర్సు చేయించాలని చెప్పారు. నేను ఎస్.ఇ. గారికి చెప్పను. పర్సనల్‌గాపోయి ఆపన్ని ఇనస్పెక్ట చేసి రిపేర్సు చేయాలని చెప్పడం జరిగింది. ఆ రోజున భారీ వర్షాలు పచ్చాయి. అది నల్ల రేగడి నేల కావడంవల్ల గండి పడింది. ఎక్కువ ఎండలు ఉంటే బాగా ఎండి వర్షాలు పడితే లూజ్ అయి గండ్లు పడుతున్నాయి. ఇందులో ఏ మాత్రం కుంభకోణం లేదు. ఆ టాంకు బండుకు అతిత్వరలో బాగా రిపేర్సు చేయిస్తాము.

శ్రీ వి.వి తిరుమలయ్య (వికారాబాద్) :- ఆ మట్టి మంచిది కాదని మంత్రిగారు అంటున్నారు. అందుచేత వేరే చోటనుంచి మంచి మట్టిని తీసుకొనివచ్చి ఆ టాంకు బండును స్ట్రెంథెన్ చేయడానికి మంత్రిగారు చర్యయి తీసుకుంటారా ? ఆ కట్ట శిసార్లు పోయిందని అంటున్నారు. ఎందుకు ఆ విధంగా జరుగుతున్నదో ఎంక్వయిరీ చేయించి దానికి తగు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- బైటనుంచి మట్టి తీసుకొనివచ్చి ఆ టాంకుమండుకు రిపేర్సు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎమ్. ఈరన్న :- 27వ తేదీన భారీ వర్షం పడిందని మంత్రిగారు అంటున్నారు. నా నియోజక వర్గంలో ఇంతవరకు క్రాగడానికి మంచినీరు లేదు. చిన్న

వర్షం వచ్చినా గండ్లు పడుతున్నాయి. రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో ఇది తెగి సర్వనాశనం అయిపోయింది. నా గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న హట్టిబెలగల్లు చెరువును నేను తనిఖీ చేసాను. నేను అధికారులకు చెప్పానని మంత్రిగారు అంటున్నారు. చెప్పడం సరిపోదు. మంత్రిగారు గట్టిగా శ్రద్ధ తీసుకొని ఆ పని చేయించాలని మనవిచేస్తున్నాను, సిమెంటు కాంక్రిటుతో కొత్తగా ఎస్టిమేటు తయారు చేయించి ఆ పని పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : వారి ఆవేదన నాకు అర్థము అయింది. తప్పకుండా పరిశీలించి ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తాను.

(882, 888 and 885 Post poned)

IMPROPER LOCALISATION OF LANDS IN METPALLY ETC., TALUQS UNDER SRIRAMSAGAR PROJECT

334—

*9965-(U)-Q-Sri D. Surender Rao (Jagtiala) :- Will the Chief Minister be pleased to state :

(a) Whether the Government are in receipt of any complaints regarding the improper 'localisation' of lands in Metpalli, Jagityala and Malyala taluks which have been brought under cultivation under Sriramasagar Project ;

(b) Whether it is a fact thet thousands of acres without water facilities are shown as "Wet" lands while the lands having water facilities are shown as "Dry" lands ;

and

(c) If so, whether Government will take up re-localisation of this entire area ?

Sre chi. Venkata Rao (Minister for Agriculture)

(a) Yes, Sir.

(b) No, Sir.

(c) The re-localisation proposals are under consideration of the Government.

OPENING 10 BEDDED HOSPITAL ALL NEWLY FORMED TALUKS

338—

*10027-Q-Sir K. A. N. Bhukta (Haris chandrapuram) :- Will the Minister for Health and Medical be pleased to state :

(a) Whether the Government are having any proposal under consideration to open 10 bedded hospital in all the newly formed taluks in the State ; and

(b) If so, the stage at which the proposal stands now ?

(Sri A. Madan Mohan) :-Minister for Health and Medical and Legislature.

(a) No, Sir.

(b) Does not arise.

(The above answer has been approved by)

శ్రీ ఎల్. అంజనేయులు (మహబూబ్‌నగర్) :- ఉప్పుగు గ్రామీణ ప్రాంతాలలో తాలూకా హెడ్‌క్వార్టర్సులో ఉన్నటువంటి వారికి వైద్య సౌకర్యం కల్పించాలని, వా నియోజక వర్గంలో ఉన్న కోయిలకొండలో ఉన్న ట్రీ బెడెడ్ హాస్పటలును 10 పడకల హాస్పటలుగా చేస్తారా ?

SRI A. MADAN MOHAN : According to the yardstick, each taluk hospital should be provided with 30 bedded hospital. We are taking it up with priority. Due to paucity of funds, we are not able to take but with the available monies, we will certainly take up.

శ్రీ వెంకటేశ్వరరావు (చింతలపూడి) :- ప్రతి తాలూకాకు రెగ్యులర్ హాస్పటల్స్ ప్రొవైడు చేస్తారా ?

SRI A. MADAN MOHAN : When the medical & Health Department had the planning, some of the taluks existing, were not there, in the plan. So, whenever the funds are available, we will certainly take up all the taluks.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రావూరు) :- ప్రతి ప్రయిమరీ హెల్త్

సెంటరులో కూడా దాదాపు ముగ్గురు డాక్టర్లు పని చేస్తున్నారు. అందుచేత అక్కడ మీరు 20 బెడెడ్ హాస్పటల్స్ ఏర్పాటు చేస్తే మీకు ఎడిషనల్ కమిట్ మెంటు ఎమీ ఉండదు. దీనిమీద లోకల్‌గా ఎమైనా చేసుకునే అవకాశాలు ఉన్న దగ్గర దీనిని మీరు పరిశీలించి ఏదైనా ఏర్పాటు చేస్తారా ?

SRI A. MADAN MOHAN : We are doing this. In fact, we are taking one P.H.C. and upgrading to 30 bedded hospital. It is a continuing programme and it is going on.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :- మీ అంచనాల ప్రకారం ఎన్ని సంవత్సరాలలో ఈ క్రొత్త తాలూకాలలో 10 పడకల హాస్పటల్స్ ఏర్పాటు చేయగలుగుతారు ?

శ్రీ ఏ. మదన్ మోహన్ : ఆ అంచనా మా దగ్గర లేదు. ఒక 500 కోట్ల రూపాయలు ఈవేళ దొరికితే వచ్చే సంవత్సరంలో పూర్తి చేయగలుగుతాము.

శ్రీ ఎ జి. కృష్ణ (ఇబ్రహీంపట్నం) :- బి. కి. జవాబు చెబుతూ ఆలోచిస్తామని చెప్పడం జరిగింది. ఎంత ప్రైములో వారిని నియమించడానికి అవకాశం ఉందో సెలవిస్తారా ?

SRI A. MADAN MOHAN : I cannot say, Sir.

డాక్టర్ వి. శివరామకృష్ణ (బద్వేల్) :- వి. హెచ్. సి లలో ముగ్గురు ఉన్నారు. వారికి పని లేదు. వీరిని విభజించి ఒక్కొక్క కేంద్రంలో ఒక్కొక్కరిని ఏర్పాటు చేసి రూరల్ అవసరాలను తీర్చే దానిని ప్రభుత్వం యోచిస్తుందా ?

SRI A. MADAN MOHAN : As per the present posts, 2 doctors should be in the hospital and 2 doctors should tour in the area. If the Hon'ble Member has got any specific proposal, let it be sent to the Government and we will consider it.

శ్రీ ఎ, వెంకటేశ్వరులు (వినుకొండ) :- గుంటూరు జిల్లా, వినుకొండ తాలూకా చాలా పురాతనమైన తాలూకా. అక్కడ ఏడు పడకల ఆసుపత్రియే ఇప్పటికి వుంది. దానిని 30 పడకల ఆసుపత్రిని చేస్తామని అన్నారు. ఈ సంవత్సరమైనా చేస్తారా ?

SRI A. MADAN MOHAN : I have personally visited this Vinukonda taluk haspital. As per the attending patients, it is inadequate and it will certainly have top priority.

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గుర్లా) :- మేము 2 లక్షలు డొనేషన్ యిచ్చి, సైటు కూడా ఇస్తాము. 80 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- సైటు, రెండు లక్షలతో ఆసుపత్రి పూర్తి కాదు. మనకు ప్లానింగ్ వారు 1975లోనే ప్రయారిటీస్‌ని ఫిక్స్ చేశారు. వారు మరి ఏ ప్రాంతము గురించి చెబుతున్నారో నాకు తెలియదు. ఏదైనా ఒక ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొన్నపుడు, దానికి సంబంధించిన పస్ థర్డ్ లేక టూథర్డ్ కంట్రి బ్యూషన్స్ ఫిక్స్ అయి వున్నాయి. 2 లక్షలు, మూడు లక్షలు అనే నిబంధన ఏమీ లేదు. ఎంత అవసరముంటే అంతా వారు యిస్తే, మిగతాది ప్రభుత్వము దగ్గర డబ్బులుంటే, దానిని మంజూరు చేయడం జరుగుతుంది. ఇపుడు మీరు ఆడిగిన దానిని గురించి ప్రభుత్వానికి మీరు పంపిస్తే, ఆధికారులకు పరిశీలన చేయమని చెబుతాను.

TAKING OVER OF KAMBIRIGAM MOKHASA IN PALASA TALUQ UNDER ESTATES ABOLITION ACT.

336—

*9555-Q-Sri K. Govinda Rao (Anakapalli) :- Will the Minister for Revenue be pleased to state :

(a) Whether 'Kambrigam' Mokhasa in Palasa taluk,Srikakulam District is taken over under Estates Abolition Act.

(b) if so, when;

(c) whether pattas have been distributed to the cultivating tenants as per the provisions of the said Acts; if not the reasons therefor ;

(d) whether the village has been surveyed;

(e) whether land revenue is being collected from the villagers, and

(f) if not, the reasons there for ?

రెవిన్యూ విద్యుచ్ఛక్తిశాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి) :-

(ఎ) తర్వ జమీందారీతోపాటు శ్రీకాకుళం జిల్లా, పలాస తాలూకాలోని కంబ్రిగాం గ్రామాన్ని 12-1-1951న రద్దుచేయడం జరిగింది. ఆ గ్రామాన్ని మొదట

1948, ఎస్టేట్ల రద్దు చట్టం, 4 వ విభాగం క్రింద ప్రకటించడం జరిగింది. భూస్వాములు సివిలు వ్యాజ్యంలో దిగారు, ఆ గ్రామం 1908, ఎస్టేటు భూమి చట్టం క్రింద ఎస్టేటు కాదని సివిలుకోర్టులు తీర్పునిచ్చారు. ఫలితంగా, 1948, ఎస్టేట్ల రద్దు చట్టం 4వ విభాగం క్రిందజారీచేసిన ప్రకటనను 1962 డిసెంబరులో రద్దు చేయడం జరిగింది.

తరువాత, 4-8-76న చెక్కలి, ఇనాముల డెప్యూటి తహసీల్దారు కంబ్రి గామం మొఖాసాను వాజ్యం క్రిందకు రాని జమీన్ గ్రామంలోని ఇనాముగ నిర్ణయించారు. మొఖాసాదార్లు అప్పీలు చెయ్యడంతో, 8-5-77న చెక్కలి రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇనాం రద్దు చట్టం ఈ గ్రామానికి వర్తించదని తీర్పు ఇచ్చారు.

చెక్కలి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఉత్తరువులపై సర్వే, సెటిల్‌మెంట్లు, భూమి రికార్డుల కమీషనరు తనంత తానే 1980 సెప్టెంబరులో సవరణ చేపట్టిన మీదట, విచారణ 25-9-80కి వాయిదా వేయబడడంతో మొఖాసాదార్లు మళ్ళీ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో 4653/80లో రిట్ అర్జీ దాఖలు చేశారు. ఈ కేసులో సర్వే, సెటిల్‌మెంట్లు, భూమి రికార్డుల కమీషనరు తదుపరి ప్రొసీడింగ్‌ను నిలిపివేయమని హైకోర్టు 23-9-80న ఉత్తరువు చేసింది. ఇలా ఈ విషయం హైకోర్టులో పెండింగులో వున్నది. రిట్ అర్జని త్వరగా పరిష్కరించడం కోసం ఈ విషయం అడ్వకేట్ జనరల్‌కు అప్పగించబడింది. అందుచేత, కంబ్రిగాం మొఖాసాను స్వాధీనం చేసుకోవడం జరుగలేదు.

(బి) నుండి (ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

(ఎఫ్) ఆ గ్రామ స్వాధీనానికి సంబంధించిన విషయం వివాదంలో వుండడంచేత గ్రామ స్థులనుండి భూమిశిస్తును వసూలుచేయడం లేదు.

ఈ సందర్భములో గోవిందరావుగారు నాకు వ్యక్తిత్వంగా ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. వారి రెప్రజెంటేషన్ మీద, ఈ కేసును అడ్వకేట్ జనరల్‌కు రెప్రజెంట్ చేయమని చెప్పడం జరిగింది. కోర్టులో కేసు వుండి కాబట్టి, దీనిని అడ్వకేట్ జనరల్ ద్వారా న్యాయం చేయడంతప్ప, ప్రభుత్వము చేసేది ఏమీలేదు.

శ్రీ కె. గోవిందరావు :- మొఖాసా చాలా తెలివైనవాడిగా కనబడుతున్నాడు. ఎస్టేట్ ఎబాలిషన్ యాక్ట్‌క్రింద లేదా ఇనాం ఎబాలిషన్ యాక్ట్‌క్రింద అతను సర్వే జరగనీయడం లేదు. ప్రభుత్వము అక్కడ పనిచేస్తున్నదో లేదో తెలియదు. కనీసము సెక్షన్ 145 క్రింద వాళ్ళనే సాగుచేయటానికి అవకాశము కల్పిస్తారా మిగతాది కోర్టులో తేలేవరకు? ఎన్నో తరాలనుంచి వాళ్ళు ఆ భూమిని సాగు చేస్తున్నారు. ఇప్పుడు రది మీదు పడి వుంది.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : నేను చెప్పాను. 20-8-80న హైకోర్టు స్టే ఆర్డరు ఇచ్చింది. ఈ సాగుచేసే భూమిలో ఇబ్బంది లేకపోతే నేను విచారించుతాను. మేము రైతుపరంగా మాత్రము పోరాడుతూ ఎస్తున్నాము. ఎన్ని ఎలిజిలు పెట్టినా, మేము అడ్వకేట్ జనరల్‌ను అప్పియర్ కమ్మని దీని విషయంగా చెప్పాము. ఒరుగుచున్నది. ఇది లీగల్‌గా హైకోర్టులో పెండింగులో వుంది. కాబట్టి కంటెమ్ట్ ఆఫ్ ది కోర్టు కాకుండా, వుంటే, నేను ఆలోచించి, రెవిన్యూ శాఖ ద్వారా వారికి తగిన ప్రయత్నము చేస్తాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :- ఇనాం భూముల తాలూకు శిస్తులు వసూలుచేసే గ్రామాలు చాలా వున్నాయి. 10 సంవత్సరాల నుండి శిస్తు వసూలు చేయడం జరగ లేదు. ఎంతకాలంలో వసూలు చేసే కార్యక్రమం తీసుకొంటారు ?

Sri N. JANARDHANA REDDY : This supplementary does not arise out of this.

శ్రీ ఎల్. ఆంజనేయులు :- ఈ నాందారులు ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా నేరెడి వాళ్ళకు, కావడివాళ్ళకు యిచ్చిన భూములున్నాయి. ప్రత్యేకంగా వాళ్ళపేర పట్టాచేసే కార్యక్రమం ఏమైనా తీసుకుంటారా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- మొన్ననే ఆ చట్టము ప్రవేశపెట్టాము. అది తమరి ముందుంది. దానిని త్వరగా పేకప్‌చేసి, ఈ సెషన్‌లోనే చేయాలని అనుకున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు) : ఇది ఒక ఊరిలోనేకాదు, ఈ రాష్ట్రములో ఇనాందార్ల పరిస్థితి, ఇట్లా ప్రతి జిల్లాలో వుంది. టూ డికేడ్స్ నుండి వుంటున్నది ఇది. రైతులు పండించేదాఎకి అనుకూలంగా ఆర్డర్సు ఇప్పించి పంట పండించేదానికి అవకాశము కల్పిస్తారా?

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి : వారి వూరు కూడా ఇనాందారి వూరే. పెపరేట్‌గా ప్రశ్నవేస్తే, చూస్తాను.

శ్రీ కె. గోవిందరావు : ఇందాక సెక్షన్ 145 క్రింద, సాగు చేస్తున్నారు కాబట్టి, సాగును కంటిన్యూ చేయటానికి నీలు వుందా అంటే, మంత్రిగారు దానికి కూడా స్టే ఆర్డరుందని అన్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : నేను, కంటెంప్ట్ ఆఫ్ ది కోర్టు కాకుండా లీగల్‌గా

ప్రాసిజరును చూచి, రైతుకు ప్రొటెక్షన్ యిచ్చే అవకాశముంటే చూస్తానని అన్నాను.

శ్రీ కె. గోవిందరావు : కనీసము రైతు సాగుచేయటానికి పోలీసు రక్షణ ఇచ్చి, డిస్ట్రిక్ట్ కలెక్టరు ద్వారా ప్రయత్నము చేస్తారా?

SRI N. JANARDHANA REDDY : Whatever may be the Court order, the District administration is there.

వాళ్ళుపోయి దున్నుకుంటారు కోర్టుకు వ్యతిరేకమయినా, దానిని మీరు గమ్మున వుండమంటే...ప్రొటెక్షన్ యిప్పండని అంటే, I will look into that and get it examined legally aiso.

COMMITTING THEFT OF ELECTRIC ENERGY BY M/S. KAMADENU RICE MILL AT CHENNUPALLI VILLAGE IN ADDANKI TALUK

337—

*9968-C. Q-Sri M. Venkaiah Naidu (Udayagiri) :- Will the Minister for Revenue and Power be pleased to state.

a) whether it is a fact that M/s. Kamadhenu Rice Mill situated in Chennupali village in Addanki taluk of Prakasam Dist. committed theft of Electric Energy in the year 1979-80;

b) whether it is fact the theft was detected on 21-11-1980 and penalty of Rs. 1,42,700 - levie;

c) the reasons for reducing the penalty to Rs. 27,000– by the S.E. Vijayawada : and

d) whether the amount was collected or left. off by the authorities concerned?

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి) :-

(ఎ) అవునండీ.

(బి) అవునండీ. పర్యవేక్షణ ఛార్జీలు నిమిత్తం రూ. 60/-లు కాక, విద్యుచ్ఛక్తిని దొంగిలించడంవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థను రూ. 1,41,868.00 నష్టం కలిగిందని తాత్కాలికంగా చేసిన మదింపువల్ల చేసిన అంచనా వేయడం జరిగింది.

(సి) తాను వినియోగదారుకు జారీచేసిన సంఖ్యాయిక్త నోటీసుకు సమాధానంగా మోటార్ల కొనుగోలుచేసిన 25-8-1980 తేదీ,6-9-1980 తేదీగల బిల్లులను సాక్ష్యంగా దాఖలు చేయడం జరిగింది. దాని దృష్ట్యా మిల్లుపని 7-9-1980న ఆరంభమయిందని నిర్ధారిస్తూ విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీరు (మదింపు) పర్యవేక్షణ ఛార్జీలు రూ. 50/—లతో పాటు ఈ అంచనాను రూ. 12,888/-లుగా నిర్ణయించడం జరిగింది.

(డి) సంస్థకు సంబంధించిన సరఫరా నిబంధనలు, షరతుల ప్రకారం కేసు ముగిసేలోగా 50 శాతం డాక్యూమెంటు మదింపు నిమిత్తం వినియోగదారు రూ. 70,759/- మూడు వాయిదాలలో చెల్లించారు.

దీనిలో సప్లిమెంటరీలు వేయకముందే నేను కొన్ని విషయాలు చెప్పాలని అనుకొన్నాను. ఈ వినియోగదారుడు రైస్‌మిల్లు పెట్టి, ఆప్లికేషన్ పెట్టి, విద్యుచ్ఛక్తి బోర్డు కరెంట్ సప్లయి యివ్వకుండానే అయనంతట అయనే కనెక్షన్ తీసుకొన్నాడు. దాని ఫలితంగా, ఎలెక్ట్రిసిటీ బోర్డు ఒక సంవత్సరానికి మదింపు చేసింది. తిరిగి ఆయన బిల్లును ఫలాన తేదీన కట్టమని చెప్పారు. ఇది చాలా దారుణమైన విషయంగా బోర్డు భావిస్తున్నది. ఎంక్వయిరీ చేయమని నేను సి.ఐ.సి అదేశించడం జరిగింది. ఇందులో పిల్‌ఫరేజ్ ఒకటి, కనెక్షన్ యివ్వకుండానే అయనే స్వతంగా తీసుకొనడం వుంది. దీనిలో డివ్యూటీ తహశీల్‌దారు, కరణము, ఒక టీచరూ వున్నారు. వీరిమీద చర్య తీసుకొంటాము. ప్రశ్నవేసిన గౌరవసభ్యులకి కృతజ్ఞతచెప్పాలి. ఎలెక్ట్రిసిటీ బోర్డులో ఇటువంటి కేసు వుండికూడా, బోర్డు అధికారులు ఇంతకాలము నిర్లక్ష్యంగా వున్నందుకు, నేను వారిమీద చర్య తీసుకొంటాను.

CONSTRUCTION OF ROAD BRIDGE ACROSS KRISHNA RIVER NEAR ILURU VILLAGE, VUYYURU TALUK

339—

*9945-Q.–Sri V. Sobhanadreeswararao (Vuyyuru) : Will the Minister for Roads and Buildings be pleased to state.

a) Whether is there any proposal before the Government to construct Road Bridge across Krishna River near Iluru village Vuyyuru taluki Krishna District: and

b) if not, whether the Government will examine the issue to relieve terrible traffic pressure at Vijayawada ?

Minister for Roads and Buildings (Sri M. Manik rao).

a) No, Sir.

b) Yes, Sir, To relieve the traffic congestion at Vijayawada going towards Guntur side, an additional bridge across river Krishna at Vijayawada is coming up on National Highway No. 5 and the tenders for this work are under finalisation of the Government of India.

ప్ర. 339

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- విజయవాడ వద్ద ఒకరోడ్డు బిడ్డి కడతామని అన్నారు. సంతోషమే. అయితే భవిష్యత్తులో ఎగ్రోమొరేషన్ చాలా ఎక్స్‌పెండ్ అవుతుంది కదా. అపుడు

Inspite of providing a bye-pass road, or ring road, at Vijayawada. :

ప్రాక్టికల్‌గా కొద్దిగా కష్టాలొస్తాయి. హనుమాన్ జంక్షన్ నుండి వయా గుడివాడ, కూచిపూడి, ఐలూరు అది ఆర్. ఎండ్ బి. నేషనల్ హైవే. అక్కడ కట్టడం వుపయోగకరంగా వుంటుందని నా అభిప్రాయం. దానిని గురించి పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. మాణిక్‌రావు :- శోభనాద్రీశ్వరరావుగారు వారు బి.ఇ. కాదు. వారుఇంజినీరు. నాకంటేటెక్నికల్‌గా ఎక్కువగా తెలుసు. కోస్టల్ రోడ్డుకు 1978లో చూస్తే 9 కోట్లు వర్క్‌సిమెంట్ వచ్చింది.200 కోట్లు పెట్టిసపుడు మనం దీనిని సర్వే చేశాము. ఈ కిష్టాబ్యారేజికి రెండు లైన్సు వేయమని కేంద్ర ప్రభుత్వము పర్మిషన్ యిచ్చింది. ఈ మధ్యనే ఒక నెల క్రిందట కేంద్ర ప్రభుత్వముతో కొట్లాడి, వారితో మేముఅన్నాము :-

"The State Government has voluntarily agreed to finance."

ఇదివ్రాశాము, గౌరవ మిత్రులు అన్నట్లుగా,

There is lot of pressure.

ఐలూరు, వులిగెడ్డ ఈ 2-3, ఇదిపరకే గుంటూరు-పృష్టో పధ్య అయితే కనీసము 11 కోట్లు అవుతుంది. ఆ 11 కోట్లు భగవంతుడు ఎట్లా ఇప్పిస్తాడో...

I am trying to conduct preliminary survey and I am trying to get more allocation by 7th.

ERECTION OF NTPC POWER LINE FROM LOSS FOR TODDY TAPPERS SOCIETIES BY RAMAGUNDAM TO HYDERABAD

340—

*9853. Q. —Sri D. China Mallaiah (Indurti): Will the Minister for Excise be pleased to state.

a) whether it is a fact that in the process of erecting the N.T.P.C. power line from Samagundam to Hyderabad as many as 6000 palm and date trees used for toddy tapping were felled;

b) if so, whether the said trees are covered by 3 years licences obtained by the TCs and TFs and resulting in loss to the societies; and

c) whether the Government consider to compensate the societies suitably?

ఆబ్కారీ శాఖమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి

ఎ) ఎన్.టి.పి.సి. విద్యుచ్ఛక్తి లైన్లను వేసే సమయంలో మెదక్‌జిల్లాలో 9 గీత చెట్లు, కరీంనగర్ జిల్లాలో 229 గీతచెట్లు, 600 గీతకు ఉపయోగించిన చెట్లను నరికి వేశారు.

బి) రాంపూరు, నర్మెట్ట, బాండారం గ్రామాల గీత పనివారి సహకార సంఘాలకు జారీచేసిన లైసెన్సులలో, మెదక్‌జిల్లాలో 9 గీత చెట్లు చేరివున్నాయి.

కరీంనగరు జిల్లాలోని చెట్లు లైసెన్సు క్రిందలేవు.

·00 a.m. శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి (నరసపూర్) : కనీసము పర్మిషన్ అయినా తీసుకొని, తాటిచెట్లను నరకడం జరిగినదా లేదా? ఈ చెట్లు, ప్రయివేటు వాండ్లు,

పేద హరిజనులు, బలహీనవర్గాల భూములలో కూడా వున్నాయి. నిర్దాక్షిణ్యంగా చెట్లను కొట్టేశారు. ఆ చెట్ల యజమానులకు నష్టపరిహారము యివ్వటానికి పూనుకొంటారా?

డా॥ వై. ఎన్. రాజశేఖరరెడ్డి : ఎక్సైజు ఆక్ట్ ప్రకారం పబ్లిక్ పర్పసెస్‌కు తీసుకొన్న ఆ చెట్లను గీతపనివారికి అంతకు ముందు ఎవరికైతే ఎలాట్‌చేసి వుంచామో, వాటికి నష్టపరిహారము చెల్లించవలసిన అవసరము లేదు.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి : ఈ కొట్టివేయబడిన తాటిచెట్లు ప్రయివేటు వాళ్ళ భూములలో, పట్టా భూములలో పేద హరిజనుల, బలహీనవర్గాల వారి భూములలో వున్నాయి కదా. ఆ తాటి చెట్లకు నష్టపరిహారము యివ్వకుండా నరికేశారు కదా. ఆ నష్టపరిహారము యివ్వటానికి ప్రభుత్వము పూనుకొంటుందా?

డా॥ వై ఎన్. రాజశేఖరరెడ్డి : జనరల్‌గా నష్టపరిహారము యిచ్చేది పవర్ లైన్స్‌వేసే పవర్ డిపార్టుమెంట్ చూస్తుంది. మాకు సంబంధము లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) ; నష్టపరిహారానికి పవర్ డిపార్టుమెంట్‌ది బాధ్యత అయినప్పటికి, ఆ చెట్లు ఎక్సైజు యాజమాన్యములో వున్నాయి కదా. ప్రభుత్వ భూములయితే నష్టపరిహారము అవసరము లేకపోవచ్చు. కాని ఆ చెట్లు ఏ గీత పారిశ్రామిక సంఘాలకు ఎలాట్ చేశారో, వాటికి ప్రత్యామ్నాయంగా ఎలాట్‌చేసే బాధ్యత ఎక్సైజు మీద వుంది. ఒకవేళ పట్టేదార్ల స్వంత చెట్లు అయితే వాటి క్రింద నష్టపరిహారము చెల్లించవలసిన బాధ్యత పవర్ డిపార్టుమెంటుకు వున్నా, ఎక్సైజు డిపార్టుమెంట్, ఆ నరికివేయబడిన చెట్ల వివరాలను గురించి పవర్ డిపార్టుమెంటుకు వ్రాయవలసి వుంటుంది కదా. అవి చేస్తారా?

డా॥ వై. ఎన్. రాజశేఖరరెడ్డి : చేస్తాము.

శ్రీ ఎల్. అంజనేయులు : ఎక్సైజు డిపార్టుమెంటుకు ప్రత్యేకంగా ఈ చెట్ల వల్ల లాభము వస్తున్నది. ఈ చెట్ల సంఖ్య ఇటీవల తగ్గిపోతున్నది. ప్రత్యేకంగా చెట్లను పెంచే కార్యక్రమము ఎక్సైజు డిపార్టుమెంటు తీసుకొంటుందా?

డా॥ వై. ఎన్. రాజశేఖరరెడ్డి : అది ఇపుడు కూడా వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) : దీనిలో రెండు సమస్యలున్నాయి. సభ్యులేమో ఆరువేల చెట్లని అన్నారు. మంత్రిగారు ఏమో 10-20 చెట్లని అన్నారు. మంత్రిగారు డబ్బు యిచ్చే సమస్య లేదని అంటున్నారు. అక్కడ ఏమవుతుందంటే, దొంగతాళ్ళ నెంబర్లు వేసుకొని గీసుకొన్నా మీ ఎక్సైజు డిపార్టుమెంట్ వారు నెంబర్లు

వేయరు. అవి ఎకౌంటులోకి రావు. అందుపల్లనే మంత్రిగారు ఇచ్చే సంఖ్య తక్కువగా చెప్పారు. ఎకౌంటుకురాని చెట్లను కొట్టిసందుపల్ల గొండ్లవాండ్లకు చాలా నష్టము వచ్చింది. దయచేసి అది గీసినా గీయకపోయినా, దీనివల్ల టాపర్స్‌కు చాలా నష్టము వచ్చింది కాబట్టి your Department should take up the responsibility of training the men.

Dr. Y.S. RAJASEKHARA Reddy : We write to all the departments.

L.A.Qs postponed from 21-8-1982.

BIFURCATION OF CHANDRAGIRI REVENUE DIVISON OFFICE IN CHITTOOR DISTRICT

205—

*9941 Q.—Sri R. Chenga Reddy (Nagari) ; Will the Minister for Revenue be pleased to state :

a) whether there is any proposal to bifurcate Chandragairi Revenue divison Office in Chittoor District; and

(b) if so, when it will come into effect?

రెవిన్యూశాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి)

ఎ), బి) రెవిన్యూ డివిజన్లను పున వ్యవస్థీకరించే విషయాన్ని లేక సభ్య సంఘం పరిశీలన

MISAPPROPRIATION CHARGES AGAINST VILLAGE OFFICERS OF MEDICHERLA VILLAGE, KOTAPADU TALUK

206—

*9796 Q.—Sri K. Govinda Rao :- Will the Minister for Revenue be pleased to state:

a) Whether the Village Officers of Medicherla village, Kotapadu taluk, Vizianagaram district have been dismissedfrom service in the year 1980-81 on misappropriationcharges;

b) the amount of misappopriation involved;

c) whether the dismissal orders have been modified or cancelled later?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి (రెవెన్యూమంత్రి) :- ఎ) అవునండీ, బి) గ్రామ మున్సబు రు. 327/ల మొత్తాన్ని గ్రామ కరణం రు. 681/-ల మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. సి) తాత్కాలిక సస్పెన్షన్‌తో కలుపుకొని రెండు సంవత్సరాలపాటు సస్పెండు చేస్తూ గ్రామ మున్సబు తొలగింపు ఉత్తరువును ఆఫీళ్ళలో మార్చడం జరిగింది. గ్రామ కరణం తొలగింపు ఉత్తరువును అప్పీలులో జాయింట్ కలెక్టరు కొట్టివేశారు.

శ్రీ కె. గోవిందరావు: మినిష్టరుగారు పీరిపట్లసాలాఉదారబుద్ధి చూపిస్తున్నారు. ఒక్కొక్క రు రు. 800 లు, రు. 400 లు తినేశారని అంటున్నారు. ఒక్కొక్క రైతు దగ్గర నుండి రు. 800 లు అదసంగా తీసుకొన్నారు. ఈ ఎమౌంటును వాళ్ళు ప్రభుత్వానికి రెమిట్ చేయనందుచల్ల. వాళ్ళను డిస్మిస్ చేశారు. ముందు డిస్మిస్‌చేసిన ఆర్డర్సును తిరిగి రివైజ్ చేసినట్లు, ఒకరివేమో పనిలో పెట్టినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా చేయడం న్యాయం కాదు. దీనిని తిరిగి ఎంక్వయిరీ చేయిస్తారా; మేము ఋజువు చేయటానికి సిద్ధంగా వున్నాము. ఒక అవకాశం యిప్పించి, కలెక్టరుచేత ఎంక్వయిరీ చేయిస్తారా? జిల్లాలో ఇటువంటి ఫ్రాడ్ ఇవిపరకు ఎపుడూ జరగలేదు. దీనిని గురించి ఇంతకు ముందు శాసనసభలో చెప్పాను కూడా.

SRI N. JANARDHAN REDDY :- Sir, it is a quasi-judicial nature where the Joint Collector has decided about converting his dismissal into a suspension for two years.

దీనిమీద సి. ఎల్. ఆర్‌కు అపీల్ చేసుకున్నాడు. మేము కన్‌ఫర్మ్ చేశామేగాని.ఆ పనిష్‌మెంటు తగ్గించలేదు. వారివద్ద ప్రైవేటగా ఇంకా ఏమైనా పీరిపై ఎలిగేషన్సు వుంటే నాకు చెప్పమనండి. నేను వాటిని చూస్తాను.

'I will send the enquiry authority to enquire in to and award punishment.

శ్రీ కె. గోవించరావు :- సి. ఎల్. ఆర్ ఇచ్చిన ఆర్డర్‌పైన రివిజన్ పెటిషన్ పెటిస్తాం : దయచేసి, గవర్నమెంటును కూడా ఎంక్వయిరీ చెయ్యమనండి. లేదూ, కలెక్టరుచేత ప్రైవేటగా ఎంక్వయిరీ చేయించండి. నేను రుజువు చేయ్యడానికి సిద్ధంగా వున్నానని చెబుతున్నాను, ఒక్కొక్కరి దగ్గర 800 రు. లు తీసుకుంటే, వూరి మొత్తంపైన 800 రు. లు తీసుకున్నారని డిస్మిస్ చేశమంటున్నారు. అది అబ్సర్డ్,

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- వారు పెటిషన్ పెటిస్తామన్నారు : అంటే రైతులవద్ద నుంచి పెట్టిస్తారు. కాని, రైతులు ఇంపులో ఎగిస్ట్ పార్టీ కాదు. నేను చెప్పాను-ఇది కన్సిడర్ చేసి, కిన్‌ఫర్మ్ చేశామని. అందువలన, దానిపై అపీలు లేదు. వారు-కొత్తగా నాపద్ద ఎలిగేషన్సు వున్నాయి-అంటున్నారు. అవి నాకు ఇవ్వమనండి. నేను ఫ్రెషగా ఎంక్వయిరీ కండక్ట్ చెయ్యడానికి ఆలోచిస్తాను.

MR. DEPUTY SPEAKER :- Question No : 274 is postponed, at the request of the Member.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

. స్వల్పకృపది ప్రశ్న నెం: 9960 టడ్. సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ,
ఎన్. రాఘవరెడ్డి
శ్రీమతి ఎం. స్వరాజ్యం,
శ్రీ ఎం. ఓంకార్,
ఎం. ఎల్. ఏలు.,

CHARGING OF HIGHER RATES BY A. P. S. E. B. FOR THE VILLAGES UNDER SPECIAL GUARANTEE SCHEME.

340—A

*S. N. Q. No° 9960—Z : Sarvasri A. Lakshminarayana. (Miryalaguda) N. Raghava Raddy, (Nakrekal) M. Swarajyam (Thungathurthi) and M. Omkar, (Narasampet) : Will the Minister for Revenue and Powar be pleased to state :

a) Whether it is a fact that the A. P. S. E. B. authorities have been charging Rs. 300/- per HP in these villages which are not 'Remunerative under 'The Special Guarantee Scheme' whereas Rs. 90/- per hp is charged in the villages under the State Scheme ;

b) Whether it is a fact that even the Scs and STs are not spared from higher charges under special guarantee scheme ; and

c) If so, the action taken to remove the difference ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి .

(ఎ) ఒక పథకపు అంచనా ప్రకరం ప్రాతిపదిక రేట్లతో మూలధనం పెట్టుబడిపై

12 ½ శాతం ఆదాయాన్ని గడిస్తే అది స్వయం పోషకంగా పరిగణిస్తారు. వ్యవసాయ విద్యుచ్ఛక్తి, బేసిక్ రేటు హెచ్. సి. ఒక్కింటికి సంవత్సరానికి రూ. 93/-లు రాబడి 12/½ శాతం కన్న తక్కువ ఉన్నపుడు, ఈ లోటు భర్తీ చేయడానికి ప్రత్యేక హామీ తీసుకొంటారు. గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరు చేసిన పథకాల క్రిందికి వచ్చే వాటి విషయంలో ప్రత్యేక గ్యారంటీ అనేది ఉండదు.

(బి) ఒక అంచనా క్రిందికి వచ్చే ప్రయోజనదారులందరికీ ప్రత్యేక చార్జీలను సమానంగా వేస్తారు. సాధ్యమైనంతవరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికిచ్చే అన్ని విద్యుచ్ఛక్తిలోడులను గ్రామీణ విద్యుదీకరణ పథకాల క్రిందకు వచ్చే విధంగా చూస్తారు. అందువల్ల వారిపై అట్టి గ్యారంటీ చార్జీలు విధించే అవసరం ఉండదు.

శ్రీ ఎం. ఓంకార్ : ఏ స్కీము ఐనప్పటికి, ఎలక్ట్రిసిటీ యిచ్చేది, విధించేది అంతా చేసేది బోర్డే. ఒక గ్రామాన్ని రెమ్యూనరేటివ్‌గా మార్చాలంటే ఉపాయవంతులు డబ్బిచ్చి మార్చుకుంటున్నారు. ఇవ్వలేని, దురదృష్టవంతులు, డబ్బు పెట్టలేని వారు రెమ్యూనరేటివ్‌గా మార్చుకోలేకపోతున్నారు. స్పెషల్ గ్యారంటీ స్కీము పెట్టారు· ఐతే, దీనిక్రింద యిప్పుడు విధించబడుతున్న రేట్లు భరింపరానివిగా వున్నాయి. కాబట్టి, వాటిని తగ్గించడానికి ఇప్పటికయినా ఆలోచిస్తారా? రెండవది-యన్.సి.ల ఎన్.టిల విషయంలోమంత్రిగారు 'సాధ్యమైనంతవరకు' అని అంటున్నారు. 'సాధ్యమైనంతవరకు' అనిగాక, మిగతాచోట్ల మాదిరిగానే పిరిపై అదనపు భారం వెయ్యకుండా చూస్తారా? ఈ 'సాధ్యమైనంతవరకు' అన్నదాంట్లోనే వుంది కుంభకోణం అంతా. అందువలన, వారిపై బాధపడకుండా చూస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : ఇందులో కుంభకోణమేమీ లేదు. యన్.సి, లకు సహాయం చెయ్యాలని దృష్టితోనే చెప్పడం జరిగింది. అదంతా నేను ఎక్స్‌ప్లెయిన్ చేశాను. ఏదైనా ఒక స్కీము వయబుల్ కావాలంటే పన్నెండున్నర శాతం వుండాలి. రు. 98లు పర్.హెచ్.పి చూస్తారు. లేకపోతే, దానినిబట్టి రు. 800 ల వరకు గ్యారంటీ తీసుకుని చేస్తారు. నేను ఇంతకుముందు చెప్పినట్లు-యన్.సి.యన్.టి లను రూరల్ ఎలక్ట్రిఫికేషన్ స్కీము క్రింద చేర్చి చేస్తున్నాం. ఎక్కడయినా తప్పకపోతే తప్ప. అందుకనీ 'సాధ్యమైనంతవరకు' అని చెప్పాను: ఇందులో కుంభకోణమేమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్ : నేను వారి రూలుసుగాని, అధికారాన్ని గాని కొచ్చిన్ చెయ్యడం లేదు. స్పెషల్ గ్యారంటీ స్కీము ఒకటి ప్రవేశపెడుతున్నామనే పేరుతో అదనంగా భారం వెయ్యడం భావ్యం కాదు. దీనిని మీరు తగ్గించండి. రెమ్యూనరేటివ్ అనేది వస్తే-డబ్బులు యిచ్చుకోగలిగిన వారు ఆ గ్రామాన్ని రెమ్యూనరేటివ్‌గా డిక్లేర్ చేయించుకోవడం కష్టంకాదు. ఈ పరిస్థితి వుంది కాబట్టి వానిని తగ్గించండి. రెండవది-యస్. సి, యస్.టిల విషయం దృష్టిలోకి తీసుకుని, యీ స్పెషల్ రెమ్యూనరేటివ్ స్కీము క్రింద వారిపై భారంవెయ్యకుండా చూడండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : ఎలక్ట్రిసిటీ బోర్డు ఋణాలు తీసుకొని యీకార్య క్రమాలు చేస్తున్నదనే విషయం సభ్యులకు తెలుసు. ఆర్.ఎ.సి క్రింద యిచ్చేరుణాలు, వర్సెండేజి విషయం కూడా మీకు తెలుసు. అందులను, లోన్‌గా పయబుల్‌గా వుండేటట్లు తీసుకుపస్తారా? అంటే-లైను కాంపెక్యులేట్ చేసేటప్పుడు లైన్‌కాస్ట్, ట్రాన్స్ మిషన్, మీటర్సు యీ విషయాలన్నీ చూస్తారు,

శ్రీ ఎం. ఓంకార్ : నేను తగ్గించమంటున్నాను. మీ అధికారాన్ని, రూలును వేను కొచ్చిన్ చెయ్యడంలేదు. ఇది భావ్యంగా వుండదు. దీనిని తగ్గించండి. రెమ్యూనరేటివ్ కాదనే పేరుతో స్పెషల్ గార్యంటీ స్కీమును మీరు ఆక్కడ ప్రవేశ పెట్టినప్పుడు దానికి వున్న ప్రత్యేక తేడాను గమనించండి. ఉపాయం వున్నవారు తమ గ్రామాన్ని రెమ్యూనరేటివ్ గ్రామంగా మార్పించుతుంటున్నారు డబ్బు యిచ్చుకుని, లేని వారు అలా చెయ్యలేకపోతున్నారు. అదనపు భారం లేకుండా చెయ్యమనినేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : పాసిబిలిటి లేదు.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) : ఎలక్ట్రిసిటీ బోర్డు ప్యూర్‌లీ కమర్షియల్ ఆర్గనైజేషన్ కాదని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. కమర్షియల్ ఎలిమెంట్ ఇగ్నోర్ చెయ్యగూడదు తప్ప. ఇది ప్యూర్‌గా కమర్షియల్ ఆర్గనైజేషన్ కాదు. ఆ సందర్భంగా-మినిమమ్ గ్యారంటీ స్కీము పెట్టడంవలన, దీనిని కమర్షియల్ ఆర్గనైజేషన్ క్రింద మార్చిపట్టు అవుతుంది. ఒకవేళ, స్కీము వున్నప్పటికి కూడా, యస్.సి, యస్.టిలతో బాటుగా, మనం 'సాల్మ్ ఫార్మర్' ఎవరో డిఫైన్ ఇచ్చాము కాబట్టి, దాని ప్రకారం స్మాల్‌ఫార్మర్‌ను యీ మినిమమ్ గ్యారంటీ స్కీము నుంచి ఎగ్జెంప్షన్ యిచ్చేందుకు వీలు వుందిందా?

SRI N. JANARDHANA REDDY :- We are not considering any such proposals.

L A Q Postponed from 24-8-82

DEVELOPMENT OF BORDER ROADS

274—

*9873–Q.–Sri R. Chenga Reddy:– Will the Minister for Roads & Buildings be pleased to state :

(a) Whether it is a fact that Tamilnadu State Roads and Buildings Department have developed the Border Roads near Tiruttani; and

(b) If so, the step taken to develop our Border Roads?

శ్రీ ఎం. మాణిక్‌రావు

ఎ) అవునండి

బి) సాధారణ నిర్వహణ నిధుల క్రింద మనరాష్ట్రి సరిహద్దు రోడ్లను కూడా అభివృద్ధి చేస్తున్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : మద్రాసు–తిరుపతి సమీపములో కొన్నిరోడ్లలో కొన్ని ఫర్లాంగుల వరకు మనవి. కొన్ని ఫర్లాంగులవరకు వారిని, ఇది వివాదాస్పదంగా వుంది. ఆ రోడ్డులో వారివైపు వారు బాగు చేశారు. మనం బాగు చెయ్యలేదు. వారు బ్లాక్‌టాపింగ్ చేశారు, మన వారు మెటలింగ్ కూడా చెయ్యలేదు. అంతేగాక, వారది నార్మల్ గ్రాంటునుండిగాక, స్పెషల్ గ్రాంటుతో చేస్తున్నారు. మన ప్రభుత్వం కూడా స్పెషల్ గ్రాంటుపెట్టి చేస్తారా?

శ్రీ ఎం. మాణిక్‌రావు : గౌ. సభ్యులు చెప్పినట్లుగా తమిళనాడు బోర్డరులో వారు చేస్తున్నారు. నేను హామీ యిస్తున్నాను. అక్కడ వున్న బ్రీచెస్ కంప్లీట్ కాబోతున్నవి. బోర్డరు రోడ్ల విషయంలో సెంట్రల్ గవర్నమెంటు నుండి డబ్బువస్తే, మన డబ్బు కూడా వేసి యివి చేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎన్. పి. వేంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :– బోర్డరులో ఎంటర్ అయేటప్పటికి సుస్వాగతం, ఆంధ్ర ప్రదేశ్ అని వ్రాసి ఉంటుంది. మొదట్లోనైనా కొంత దూరం వెడల్పు చేసి ఎంటర్ అయేటప్పుడే బాడ్ ఇంప్రెషన్ రాకుండా –

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :– మద్రాసు రోడ్డు మీద పోతే కారు చలించదు.

శ్రీ ఏం. మానిక్ రావు :– మద్రాసు రోడ్డు మీద పోతుంటే పడుకుంటారు. మన రోడ్డు మీద లేచి కూర్చుంటారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :- ఒరిస్సా-ఆంధ్ర బోర్డరులో కూడా ఇదే పరిస్థితి ఉంది. ముసకంచె ఒరిస్సా వెనుకబడిన రాష్ట్రం. తమిళనాడు అంటే ఫార్వర్డ్ స్టేటు. బోర్డరు రోడ్లు విషయం చూస్తారా ?

శ్రీ ఎం. మానిక్ రావు :- ఆరి టైటు మాట్లాడవలసిన ఉంటుంది. అది అంతగా దెవలప్ కాదు. ఇరగేషనులో పెయిడ్ ఎండి ప్రాబ్లం ఉంటుంది. బొంబాయి-పూనా రోడ్లు బాగానే ఉన్నాయి. బోర్డరు రోడ్ల విషయం చాలా కాలంగా వస్తున్న విషయము. పెట్రోలు మీద 2.5 పైసలు వేసి దానిలోనుంచి రోడ్లు సేఫ్టీ ఫండు అని ఇస్తారు. కాని అది సరిపోవడం లేదు. దానికించక కొన్ని స్కీములు తీసుకునే టప్పుడు ఇంటర్-స్టేటు బోర్డరు రోడ్లకు ప్రయారిటీ ఇస్తారు. డాయిటు మీటింగులు పెట్టుకుని చేయడం జరుగుతుంది. కర్నాటకతోను మహారాష్ట్రతోను జరిగాయి. బోర్డరు రోడ్లు విధయంలో ప్లాన్ చేయడం జరుగుతోంది.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (గాజుపేట) - బోర్డరు రోడ్లకు తమిళనాడు ప్రభుత్వం కేంద్రం నుంచి ఎక్కువ ఫండ్సు తెచ్చుకుంటున్నట్లు తెలుస్తున్నది. మన రాష్ట్రానికి ప్రయారిటీనేటుగా రావడం లేదు. కేంద్ర ప్రభుత్వంతో చేకప్ చేసి ఎడిషనల్ ఫండ్స్ తెప్పిస్తారా ?

శ్రీ ఏం. మానిక్ రావు :- మనం కూడా చేస్తున్నాం.

I can say proudly that we are taking both the National Highways and I should not say in this House that I got good money in the last March.

MR. DY. SPEAKER :- Yes, you are capable of getting.

340-C

IMPROVEMENT OF BED STRENGTH OF JUBILEE HOSPITAL (MATERNITY HOSPITAL) NELLORE :

*S.N.Q NO.9969-A : Sarvasri K V. Subba Reddy (Nellore) and C. V. Sesha Reddy, (Sarvepalli) : Will the Minister for Medical and Health be pleased to state :

a) Whether there is any proposal to improve the bed strength of Jubilee Hospital (Maternity Hospital) Nellore from 50 to 100 beds and if so at what stage the matter stands ;

b) Whether there is any proposal to establish a Blood Bank and K-Ray Plant Plant in this Hospital and if so at what stage the matter lies ;

c) When will additional buildings under construction be completed ;

d) whether there is any proposal to construct waiting hall for out patients ; and

e) If not. why ? if so, when will it be sanctioned and completed ?

(సి) నిర్మాణంలోవున్న అదనపు భవనాలు ఎప్పుడు పూర్తవుతాయి ?

(డి) ఐయటి రోగుల కోసం నిరీక్షణ గదిని నిర్మించే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

(ఇ) లేనట్లయితే ఎందుచేత ? అయినట్లయితే, అది ఎప్పుడు మంజూరు అవుతుంది, ఎప్పుడు పూర్తి చేయబడుతుంది ?

శ్రీ ఎ. మదనమోహన్ (వైద్య, ఆరోగ్యశాఖామంత్రి) :-

(ఎ) లేచండీ.

(బి) లేదండీ.

(సి) ప్రసూతి ఆసుపత్రికి భవనాల నిర్మాణంకోసం ఎట్టి ఉత్తరువులు జారీ కాలేదు.

(డి) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

340-సి

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :- నేను మెడికల్ డిమాండులో కూడా చెప్పాను. అది ఎన్‌సి, ఎన్‌టి, ఇతర బలహీన వర్గాలకు స్త్రీల ప్రసూతి హాస్పటలు. పట్టణంలో అనాదిగా ఉంటున్న హాస్పటలు 50 పడకలుంటున్నాయి. అందులో ఫామిలీ ప్లానింగు కూడా ఉంది. అమిత రద్దీ కావడం వల్ల స్త్రీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిల్డింగ్ లేదంటున్నారు. 28 సంవత్సరాల నాడు మొదలు పెడితే అగిపోయి ఇటీవలనే కంప్లీట్ అయినది. దాదాపు 50 పడకలకు అనువుగా కట్టారు.

బిల్డింగ్ పూర్తి అయే దశలో ఉంది. అందువల్ల హాస్పటలును 60 పడకల నుంచి 100 పడకలకు పెంచుతారా ? ఇటర్నిటీ ఉన్న టోటు ఎక్స్-రే, ల్యాబ్ కూడా అవసరం. ఆ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 100 పడకలకు పెంచుతారా ?

SRI A. MADAN MOHAN :- Sir, inspite of the fact that there is no teaching hospital in Nellore, you can kindly that CSR Government Head-quarters Hospital Nellore is having 230 beds., T.B. Hospital got 264 beds; Rebals Saraswathamma Hospital, Nellore, for Children got 30 beds; and Government Leprosy Hospital at Nellore got 24 beds. When we look to the Bed-strength-it is much more than we normally have in the District Head-quarters Hospital. What I have said is-in future depending upon the availability of funds, we will definitely look into it but as on to-day we are not in a position to take it up.

శ్రీ సి. వి శేషారెడ్డి :- ఈ రోజు గర్భవతులు బెడ్స్ చాలక అవస్థలు పడుతున్నారు. దానిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా ? నెల్లూరులో ఇప్పటికే ఎక్కువ పడకలున్నాయి అనడం విచారకరం. ఆక్కడలోగులకు పడకలు దొరకడం లేదు. పెంచవలసిన అవసరం ఉంది. దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

SRI A. MADAN MOHAN :- Sir, I will look into it.

శ్రీ జి. సుందరరామయ్య :- టిబి హాస్పటలులో బెడ్ స్ట్రెంత్‌కు మెటర్నిటీ హాస్పటలులో బెడ్ స్ట్రెంత్‌కు సంబంధం లేదు. మెటర్నిటీ హాస్పటలులో చేరాలి అనుకునే వారు టిబి హాస్పటలకు వెళ్ళి ప్రవేసించ లేరు.

With this light thrown on the issue, can the Health Minister see that it is sanctioned and implemented ?

SRI A. MADAN MOHAN :- Sir, I quite appreciate the knowledge of the Hon'ble Member. I also never said that the bed-strength of the T. B. Hospital could be converted into Maternity beds. I am aware of it and I am aware of it and I am handling this portfolio for the past four and a half years. What I said is-that when you look into the total bed-strength and compared with the other district head-quarters Hospital, it is far better. I am not saying that they should not have it. They are very lucky people that they have got so much of bed-strength in the hospitals. About expansion of the Maternity Hospital is concerned, it all depends upon the availability of funds. I said I will look into it.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- ఇది ముఖ్యమైనది. అక్కడ ఉన్న అవసరం చెబితే బిల్డింగ్ లేదన్నారు. ఇది మరీ ఘోరంగా ఉంది. అక్కడ బిల్డింగ్ పూర్తి కావస్తున్నది అంటే లేదంటే ఎట్లా? బిల్డింగ్ ఒక స్టేజికి వచ్చి ఆగిపోయిన తరువాత ప్రభుత్వ ఫండ్సుతో కట్టారు. పూర్తి కావస్తున్నది. అనేక మంది స్త్రీలు అక్కడ ఇబ్బంది పడుతున్నారు. ఆ దృష్ట్యా అయినా ఈ ఆర్థిక సంవత్సరంలో కొంత బెడ్ స్ట్రెంత్ అయినా పెంచుతారా?

శ్రీ ఎ. మదనమోహన్ :- 15 సంవత్సరాల క్రితం రేబాల నరసింహా రెడ్డి, ఎక్స్-ఎం. పి గారు కట్టించారు. అది పూర్తి కాలేదు. అది పూర్తి కాలేదు. ఈ మధ్య పూర్తి అయిందేమో. మా నిధులను దృష్టిలో పెట్టుకుని నేను చెప్పాను. ఎక్కువగా నిధులు దొరికే పరిస్థితులలో ఆలోచిస్తాం.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 9968-ఎఫ్. సర్వశ్రీ
సి. హెచ్. రాజేశ్వరరావు

340-B

ABOLITION OF RULE OF RESERVATION IN POLYTECHNIC COLLEGE FOR THE STUDENTS PASSED FROM TECHNICAL SCHOOLS

S N.Q. No 9968-F: Sarvasri Ch. Rajeshwara Rao, Poola Subbaiah, K. Govinda Rao, D. China Mallaiah, Ch. Vittal Reddy and S.R.T.P.S. Veerapa Raju, Will the Minister for Technical Education be pleased to state:

a) Whether it is a fact that the State Government have abolished the rule of reservation in the Polytechnic Colleges for the students who passed from the technical schools; and

b) if so, will the government reconsider and amend the rule?

కళాశాల్లో రిజర్వేషను పద్ధతిని ప్రభుత్వం నిషేధించినవిషయం నిజమేనా?

బి) అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలించి, అపద్ధతిని సవరిస్తుందా?

శ్రీ టి. హయగ్రీవాచారి (సాంకేతికవిద్య, కారతీయ వైద్యశాఖల మంత్రి)

ఎ) లేదండి.

బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

9.30 a.m.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : టెక్నికల్ హైస్కూల్స్‌లో పాస్ అయిన స్టూడెంట్స్‌కి రిజర్వేషన్ ప్రస క్తి లేదా?

శ్రీ టి. హయగ్రీవాచారి : రిజర్వేషన్ రద్దుచేయలేదు టెక్నికల్ హైస్కూల్‌కి ఐ టి.ఐ. స్టాటస్, డిప్లమో స్టేటస్ లేకపోవటవల్ల వీరికి పాలిటెక్నిక్స్‌లో 40 పెర్సంటు రిజర్వేషన్ వుంది. వీరికి ట్రయినింగ్ సరిగా వుండదని ఐ టి.ఐ లలో యిస్తానికి ఆల్ ఇండియా టెక్నికల్ బోర్డు ఒప్పుకోలేదు భారతదేశములోని అన్ని రాష్ట్రాలు ఈ టెక్నికల్ స్కూల్స్‌ని రద్దు చేసినవి. మన దగ్గర పాలిటెక్నిక్స్‌లో 40 పెర్సంటు రిజర్వేషన్ వుంది. వీరికి ఉద్యోగావకాశాలు లేకపోవటవల్ల రద్దు చేద్దామనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చింది. ఐ.టి ఐ.లలో 25 శాతం రిజర్వేషన్ ఇచ్చాము. క్రమముగా అబాలిష్ చేద్దామనే ఆలోచన వుంది

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె): టెక్నికల్ హైస్కూల్ స్టూడెంట్సుకి పాలిటెక్నిక్స్‌లో 40 పెర్సంటు రిజర్వేషన్ వుంది. క్రమముగా అబాలిష్ చేస్తాము అన్నారు. టెక్నికల్ హైస్కూల్స్‌ని రద్దు చేసిన తరువాత పేరు విషయం కాని ఇప్పుడు ఏమి చేస్తున్నారు? పాలటెక్నిక్స్‌లో చేరే అవకాశం వారికి వుందా? వుంటే యింతవరకు యిస్తున్నారు? రిజర్వేషన్ పాటిస్తున్నారా?

శ్రీ టి. హయగ్రీవాచారి : వీరికి ఎంతవరకు క్లాసులు నడుస్తాయో అంత వరకు రిజర్వేషన్ వుంటుంది. వీరిని డిస్క్రేజి చేయడం బాగుండదని 40 పెర్సంటు కాకుండా గత సంవత్సరమే 25 పెర్సంటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడ 25 పెర్సంటు రిజర్వేషన్ వుంటుంది. వచ్చే సంవత్సరం 15 పెర్సంటు పెట్టాలనే ఆలోచన. ఐ.టి ఐ లలో 25 పెర్సంటు మార్జిన్ యిచ్చారు. ఈ స్కూల్స్ వున్నంత వరకు రిజర్వేషన్ వుంటుంది. పూర్తిగా తీసివేయడంలేదు.

శ్రీ కొరటాల సత్యనారాయణ : టెక్నికల్ స్కూల్స్ ఎన్ని వున్నాయి? వాటి ట్రైనింగ్ ఎంత?

శ్రీ టి. హయగ్రీవాచారి : 12 స్కూల్స్ వున్నాయి. ఒక్కొక్క స్కూలులో 60 మంది. మొత్తము 720 మంది వున్నారు. టెక్నికల్ హైస్కూల్ తరువాత వీరికి ఎక్కడా ఉద్యోగము దొరకదు. స్టాండర్డ్ తక్కువ అని ఇంటర్‌మీడియట్‌లో అడ్మిషన్ దొరకదు. వీటివల్ల ఉపయోగము లేదనుకొన్నప్పుడు క్రమముగా

అబాలిష్ చేయాలనే ఆలోచన వుంది. ఈ సంవత్సరం 25 పెర్సంటు వుంది. వచ్చే సవంత్సరం 15 పెర్సంటు చేయాలని ఆలోచన వుంది. ఐ. టి. ఐ లలో కూడ 25 పెర్సంటు రిజర్వేషన్ యిచ్చాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : ఈ టెక్నికల్ స్కూల్స్‌వల్ల ఉపయోగము లేదను కొన్నపుడు ఇంతవరకు అడ్మిషన్ తీసుకొన్న స్టూడెంట్స్‌కి ఇదివరకు నిర్ణయించినప్రకారం పాలిటెక్నిక్స్‌లో అడ్మిషన్ యిస్తే బాగుంటుంది. ఒక ఖచ్చిత మైన పాలసీని ప్రకటిస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి : ఈ సంవత్సరం 25 శాతం రిజర్వేషన్ వుంది. వచ్చే సంవత్సరం 15 పెర్సంటు అన్నాము. ఈ స్కూల్స్‌ని అబాలిష్ చేసేవరకు 25 పెర్సంటు కంటిన్యూ చేస్తాము. అవి వున్నంతవరకు ఐ. టి. ఐ లలో 25 పెర్సంటు రిజర్వేషన్ కంటిన్యూ చేస్తాము. ఈ సంవత్సరం అడ్మిట్ అయిన స్టూడెంట్స్ 881 వరకు వుంటారు. వీరికి 25 పెర్సంటు రిజర్వేషన్ కంటిన్యూ అవు తుంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి : ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ స్టూడెంట్స్‌కి కూడ రిజర్వే షన్ మెయింటెయిన్ చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి : స్టేటు పాలసీ విషయం నిర్ణయం కావాలి. ప్రతి డిపార్టుమెంటు తన యిష్టము వచ్చినట్లు తీసుకొనే అవకాశం లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి : ఈ స్కూల్స్ అబాలిషన్ తొందరపడి చేస్తున్నా రనుకొంటాను ఈ స్కూల్స్‌లో పాస్ అయినతరువాత ఉద్యోగము దొరకకపోయినా సాంకేతిక పరిజ్ఞానం డెవలప్ అవుతుంది. వీటిలో టెక్నికల్ సబ్జెక్ట్స్‌ని పెట్టే ఐదులు అబాలిష్ చేస్తామంటున్నారు. అది మంచిది కాదు. టెక్నికల్‌గా డెవలప్ చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి : ఐ.టి.ఐ లు వున్నాయి. దానిలో యిచ్చే ట్రెయినింగ్ ఎక్కువ వుంటుంది. వెంటనే ఉద్యోగాలు వస్తాయి. ఐ.టి.ఐ లు పెట్టాలనే కొరిక మంచిది. వారికిచ్చే సిలబస్ చూపిస్తాను. వీరికి సరియైన ట్రెయినింగ్ లేకుండా వుండడం మంచిది కాదని టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు నిర్ణయం చేసినది. భారతదేశమంతా అబాలిష్ చేసినపుడు యిక్కడ కంటిన్యూ చేయకుండా అబాలిష్ చేయాలనే ఆలోచన వుంది. ఎక్కువ ఐ. టి. ఐ లు, పోస్ట్ డిప్లమో కోర్సు పెట్టాలనే ఉద్దేశ్యము బాగా వుంది. వీటిలోవున్న స్టాఫ్‌తో 4 పాలిటెక్నిక్స్ పెట్టవచ్చు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సమర్థవంతము చేస్తే మాకభ్యంతరం లేదు. అసలు ఈ టెక్నికల్ స్కూల్స్ ప్రభుత్వ రంగములో ఎన్ని వున్నాయి ? ప్రైవేటు రంగములో ఎన్ని వున్నాయి ? ప్రైవేటువాటిని రికగ్నయిజ్ చేశారా? వీటిని ఐ.టి.ఐ లుగాగాని, పాలిటెక్నిక్స్‌గాగాని మార్చటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. హనుమ్మగ్రీవాచారి : ప్రైవేటు టెక్నికల్ స్కూల్స్ ఏమీ లేవు. ప్రభుత్వ స్కూల్స్ 12 వున్నాయి. మొత్తం 720 మంది స్టూడెంట్స్‌ని తీసుకొంటున్నాం. వీటిని ఐ. టి. ఐ లుగాను, పాలిటెక్నిక్స్‌గాను కన్వర్ట్ చేయాలనే ఉద్దేశ్యము వుంది. ఆఫీషంగా కన్వర్ట్ చేస్తాము.

340-D

NON SETTLEMENT OF PENSION CASE OF RETIRED SANETARY INSPECTOR, SIVARAOPET.

S. N. Q. NO. 9968–U : Sarvasri M. Omkar, K.Satyanarayana, Smt. Swarajyam, and G. Dhana Suryavathi, ; Will the Minister for Municipal Administration be pleased to state :

a) Whether it is a fact that the pension case of Sri A A. Narasimham retired Sanitary Inspector of Sivaraopet post Bheemavaram in West Godavari District has not been settled yet though he retired 14 years back and reached 75 years age ;

b) Whether the case is pending with the Director of Municipal Administration on his file L. Dis. No. 35141/81-K5 ;

c) the reasons therefor ; and

d) the action taken thereon ?

శ్రీమతి బి. సరోజని పుల్లారెడ్డి : (మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రి)

(ఎ) లేదండీ. స్థానిక నిధి ఆకౌంట్లు ఎగ్జామినర్ ధృవీకరించినట్లుగా పదవీ విరమణ చేసిన శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఏ.ఏ. నరసింహానికి 26-12-1967 నుండి పింఛను చెల్లిస్తున్నాము.

(బి) లేదండీ. జిల్లా బోర్డులో అతనికిగల సర్వీసును లెక్కలోనికి తీసుకోమని శ్రీ నరసింహం చేసిన అభ్యర్థన పరిశీలనకు తగదని ఆ ప్రైలులో ఆయనకు తెలియజేయడం జరిగింది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :- సానటరీ ఇన్స్‌పెక్టరుగా వున్నప్పుడు ఆ సర్వీస్ కౌంట్ కాలేదు. అంతకుముందు పంచాయితి రాజ్ నుండి మునిసిపల్ సర్వీసుకు వచ్చాగు. అక్కడ కూడా పెన్షన్ ప్రైవిలైజ్ కాలేదు. ఆయన భార్యా బిడ్డలు రిప్రజెంట్ చేసుకున్నారు. ఇప్పటికైనా మొత్తం సర్వీస్ కౌంట్ చేసి పెన్షన్ ఇస్తారా ?

శ్రీమతి బి. సరోజని పుల్లారెడ్డి :- అయన మొదట జిల్లాబోర్డులో సర్వీసు మొదలు పెట్టారు.

The Dist. Board is defunct now. He began his service from 26-3-1932. Later on, on 25-3-1947 he left the Dist. Board of East Godavari and Visakhapatnam. From 24-5-47 to 30-3-1948 he worked in Palcok Municipality. From 1-4-48 to 21-12-49, he worked in different municipalities From 22-12-1949 he was appointed in Palkol Municipality. He was confirmed in the post on the date of joining. He was confirmed. He retired in 1967. He was paid pension of Rs. 33/-. So, the question of non-payment is not correct. Now he is drawing pension of Rs. 137.50 (including all benefits) He wants his District Board Service to be counted in this service i. e , 15 years. 1 month and 21 days, for the pension. District Board Service cannot become the Government service. The person also filed a suit in the Principal District Munisiff, court Bhimavaram, requesting for orders to count his ex-District Board service of 15 yrs. 1 month and 21 days for the purpose of pension, and the Court dismissed the petition. Later on, he went to Local Fund Accounts Examiner. Even there, they said that it would not be upheld. There was possibility of counting that service for the pension. His not getting the pension is not a fact. He is getting a pension of Rs. 137-50 as his pension.

శ్రీ ఎం ఓంకార్ :- పదిహేను సంవత్సరాలు జిల్లా బోర్డు క్రింద వున్న

శ్రీ జి వీరాంజనేయ శర్మ (గుంటూరు-2) :- మంత్రిగారు ఏ విషయం చెబుతున్నారో నాకు అర్థం కావడంలేదు. గుంటూరు పట్టణంలో అయిదు వేల పట్టాలు తయారైనవి, స్వాతంత్ర్య దినోత్సవం నాడు 1400 పట్టాలు ఇచ్చామన్నారు. అవి గుంటూరు పట్టణంలో ఇచ్చినవి కావు. ఎక్కడ ఇచ్చారో మాకు తెలియదు. గుంటూరు పట్టణంలో 5 వేల పట్టాలు తయారుచేసినవి ఎందుకు ఇవ్వలేదో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు :- ముఖ్యమంత్రిగారు 9-5-82 నాడు గుంటూరు వచ్చినప్పుడు అప్పుడు తయారైన 5 వేల పట్టాలలో 1015 పట్టాలు పంపకం చేయడం జరిగింది. 1015 మందికి ఆ రోజే ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ఇప్పించడం జరగదు. లాంఛనంగా కొంతమందికి ఇస్తారు. అరువాత అధికారులు కన్సర్డ్ పరన్స్‌కు మొత్తం 1015 ప్పట్టాలు ఇవ్వటం జరిగింది.

ఇంకా 4087 పట్టాలు యిప్యవలసి వుంది. అవి కూడ రెడీ చేసి వుంచారు. ఏదో ప్రైములో అవి అన్ని కూడ పంచడం జరుగుతుంది. గుంటూరు జిల్లా రూరల్ ఏరియాకు సంబంధించింది కాము అర్బన్ ఏరియాకు సంబధించింది అని శర్మ గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వీరాంజనేయ సర్మ : 4 వేల పట్టాలకు లాంఛనాలు ఏమీ అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు మొదట పంచారు, ఆ నాలుగు వేలు వెంటనే యిప్పించాలని పార్థిస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అక్కడున్నటువంటి ప్రజా ప్రతినిధులు ముఖ్య మంత్రి గారినో పెద్దవారినో పిలిచి యిప్పిస్తే బాగుంటుందనే అభిప్రాయం వుండి అది అపు జేయడం జరిగింది. అక్కడ వున్నటువంటి ప్రజా ప్రతినిధులు కలక్టరు గారి వద్దకు వెళ్ళి అది అక్కర లేదని వారిద్దరు చెబితే లాంఛనాలతో సంబంధం లేకుండా ఆ పట్టాలను దానికి సంబంధించిన బెనిఫిషియరీస్‌కు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వీరాంజనేయ శర్మ : 190 ఎకరాలు ఎక్వయిర్ చేస్తే కోర్టులో రిట్ వేశారు అన్నారు. ఆ స్టే వెకేట్ చేయించడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ కోనేరు రంగారావు : పేరాసైడ్ రిమార్క్స్ గవర్నమెంటు ప్లీడరు సిద్ధం చేయడం. డిపార్టుమెంటు నుండి తొందరగా స్టే వెకేట్ చేయించడానికి ఆదేశాలు యివ్వడం జరిగింది. అన్ని కార్యక్రమాలు పూర్తి అయినవి. స్టే వెకేట్ కాపడముతో పట్టాలు యిప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. నిరంజన రావు (ములుగు) : పట్టాలు యిస్తున్నారు, అయితే జిల్లాల్లో సర్వేయర్స్ లేక మన చేత పట్టాలు యిప్పించిన తరువాత కూడ సర్వే లేకుండా వున్నందున పట్టాలు హ్యాండోవరు చేయడం లేదు. మొన్న కూడ చెప్పడం జరిగింది. 10, 15 మందిని చేయిస్తే గాని యీ పని పూర్తి కాదు. అసహ్యంగా తయారు అయింది. మంత్రులు యిచ్చినా హ్యాండోవరు కావడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. మంత్రిగారు దానిగురించి చర్య తీసుకుంటారా ?

శ్రీ కోనేరు రంగారావు : ఫిజికల్‌గా అందించడానికి తప్పకుండా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఎక్కువ మంది సర్వేయర్సును చేయడం సాధ్యం కాదు ఆర్థిక పరిస్థితి వల్ల.

MR. DEPUTY SPEAKER: Before we go to papers to be laid on the Table, Mr. Jaipal Reddy has requested me seeking permission to present a petition on behalf of A.P. Teachers Federation.

Presentation of Petition – A.P. Teachers Federation.

SRI S. JAIPAL REDDY: I beg to present a petition on behalf of Andhra Pradesh Teachers Federation.

MR. DEPUTY SPEAKER: Petition presented. It stands referred to the Committee on petitions.

PAPERS LAID ON THE TABLE.

SRI N. JANARDHANA REDDY, Minister for Revenue & Power :– I beg to lay on the Table a copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1980-81, as required under sub-section (1) of section 75 of the Electricity (Supply) Act, 1940 as amended by the Electricity (Supply) Act, 1966 read with rule 59 of the Andhra Pradesh Electricity (Supply) Rules, 1958.

MR. DEPUTY SPEAKER: Papers laid on the table.

PAPERS PLACED ON THE TABLE.

SRI N. JANARDHAN REDDY:—On behalf of the Leader of the House, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business advisory Committee taken at its meeting held on 30 th August, 1982.

MR. DEPUTY SPEAKER: Papers placed on the table.

GOVERNMENT MOTION;

Re; A.P. Electricity Board – Borrowing Power.

SRI N. JANARDHANA REDDY, Minister for Revenue & Power;— I beg to move:—

"Wherers the Andera Pradesh State Electricity Board, constituted under section 5 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) is competent under sub-section (3) read with sub-section (1) of section 65 of the said Act, to borrow any sum reqiured for the purposes of the said Act, subject to a maximum of rupees ten crores, unless the State Goverment with the approval of the State Legislative Assembly' fixes a higher maximum amount;

AND wherears the State government of Andhra Pradesh with the approval of the Andhra Pradesh Legislative Assembly, have fixed under sub-section (3) of section 65 of the said Act, on different occasionns, commencing from December, 1962, different amounts, as maxima up to which the State Electricity Board could borrow;

And whereas the State Government with the approval of the State Legislative Assembly have last fixed on the 28 th February, 1980, the said maximum amount at three hundred and sixty crores of rupees;

And Whereas the State Government have considered it necessary that the borrowing limit of three hundred and sixty crores of rupees aforesaid should be raised further to five hundred and fifty crores of rupees;

And whereas ir appears to tae State Legislatize Assembly to be desirable that the State Government should fix a eigher maximum amount of five hundred and fifty crores of rupees;

Now therefore, in pursuance of sub-section (3) section 65 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) the Andhra Pradesh State Legislative Assembly, hereby approves that the State

Government of Andhra Pradesh, may fix five huudred and fifty crores of rupees as the maXimum amount which the Andhra Pradesh State Electricity Board, may at any time borrow for the purposes of the said Act under sub-section (1) Section 65 of the said Act."

CHAIRMAN: Motion moved.

శ్రీ యం. ఓంకార్ :- ఆధ్యక్షా, ఇప్పుడు 350 కోట్లనుండి 550 కోట్ల వరకు అప్పు తీసుకునే పరిమితిని పెంచడానికి ఎలక్ట్రిసిటీ బోర్డుకు అధికారం కావాలని యిది తీసుకు వచ్చారు. ఈవాడు ఎలక్ట్రిసిటీ బోర్డుకు వున్న బృహత్తర కార్యక్రమాల దృష్ట్యా అనేక ప్రాజక్టులు పూర్తి చేయవలసి వుంది. కొత్తవి చేపట్టవలసి వుంది. అట్లాగే ఎన్నో కమిట్‌మెంట్స్ వున్నవి. పెరుగుతున్న ధరలదృష్ట్యా చూచినప్పటికి దీనికి యీ అధికారం యివ్వడం సమంజసముగా వుంటుంది. ఈ సందర్భంగా కొన్ని కఠోరమైనటువంటి సత్యాలు మాత్రం మీ దృష్టికి తీసుకురావలసి వుంది. మొదటి విషయం ఏమంటే, యీ ప్రభుత్వము ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇస్తున్నదానిపైన విధిస్తున్న వడ్డీ రేటు ఏ విధంగా వుంటున్నది? ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు రిప్రజంటు చేశారు. కాబూలీవాలా తీసుకునే వడ్డీ మాదిరిగా వుంది. యీ వడ్డీని యింత రేటుతో వేయకుండా తక్కువచేయవచ్చు అని చెప్పడం జరుగుతున్నది. పాత ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో చాలా పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నది. దానికి యిటీవల జరిగినటువంటి సంఘటన ఒక వుదాహరణ. డిబెంచర్సు స్కీము సందర్భములో రాష్ట్రం మొత్తం మీద కోట్ల రూపాయలు దుర్వినియోగం అయితే, నల్లగొండ జిల్లాలో కన్నంలో దొంగరాగా పట్టుబడటం జరిగింది. సుమారు 12 లక్షల దుర్వినియోగమునకు సంబంధించింది. అనేక రకాల రసీదులు వగైరా తీసుకువచ్చి మీ ముందు పెట్టడం జరిగింది. దురదృష్టం ఏమంటే, అంత పెద్ద మొత్తాన్ని దుర్వినియోగం చేసిన అధికారులపైన- రసీదులు చూపించినప్పటికీ కూడ- చర్య తీసుకోలేదు,-కఠినమైనటువంటి చర్య సంగతి పోనీయండి-కండ్లతుడుపు తప్ప చేసింది ఏమీలేదు, ఎ.సి.బి. ఎంక్వయిరీ అన్నారు, అదేమీ లేదు. ఈ రోజుకు ఆ కేసు అట్లాగే వుంది. ప్రజలలో ఎట్లా విశ్వాసం వస్తుంది ? మీరు 550 కోట్లు కావాలన్నారు, పరిమితి పెంచటం అవసరం, అధికారం వుండాలి, డబ్బు అవసరం. కాని కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతూ వుంటే వైతికంగా సమర్థించడానికి ఎవరికైనా మనస్సు ఎట్లా ఒప్పుకుంటుందో మంత్రిగారు ఆలోచించాలి. అట్లాగే డిబెంచర్సు యిచ్చేప్పుడు యీ డబ్బును ఎవరైతే మొదట యిస్తారో వారికి మొదట ప్రాముఖ్యం యిస్తామని చెప్పారు. డిబెంచర్సు యిచ్చినటువంటి వారికి యీరోజువరకు మీరు ఎలక్ట్రిసిటి కనెక్షను యివ్వలేదు, చాలా మందికి యివ్వలేదు. అన్ని జిల్లాల్లో అట్లాగే వుంది, ఒకటి రెండు కాదు, చాలా పెద్ద ఎత్తున వుంది.

డిబెంచర్సుకు డిబెంచర్సు యివ్వాలి, లంచాలకు లంచాలు ఇవ్వాలి, మంత్రులచుట్టూ, ఎం.ఎల్.ఎ. ల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు, అయినా రావడం లేదు. అటువంటప్పుడు మీరుచేసే పనుల్లో ప్రజలకు ఏ రకంగా విశ్వాసం వుంటుంది. వారు ఏ విధంగా ముందుకు వస్తారు అనే విషయం కూడ గమనించాలి. అసలు వూరికి ఎలక్ట్రిసిటీ కావాలన్నా, యింతవరకు ఎలక్ట్రిసిటీపై అయివున్న గ్రామాల్లో బావులకు కనక్షన్సు యివ్వాలన్నా, గ్రామాల్లో వీధి దీపాలు వెలుగాలన్నా మొత్తానికి లంచాలు యిస్తే తప్ప అక్కడ ఏమీ జరదడం లేదు. ఎం.ఎల్.ఎ. లకు యిచ్చిన కోటాకు అదేగతి పట్టింది, మీకు టబ్బు యిస్తే తప్ప అక్కడికి పోల్స్‌రావు. కండక్టర్సుపోవు, వర్కు ఆర్డరు యిస్యూకాదు. మేము పోయి లొల్లి పెడితే వర్కు-ఆర్డరు యిస్యూ అయినా పోల్స్ కండక్టర్సు వుండవు. ఈ రకమైనటువంటి స్థితిలో ప్రజలకు ఏ రకంగా విశ్వాసం వుంటుంది? దీనిని అలపర్చడానికి మనస్సు ఏ విధంగా వుంటుంది?

ఈ రాష్ట్రంలో ట్రాన్సిమిషన్ లాసెస్ చాలా ఎక్కువగా ఉంటున్నాయి. ట్రాన్సిమిషన్ లాసెస్‌అనే పేరుతో పెద్దఎత్తున ఫిల్ఫరేజి జరుగుతున్నది. ముఖ్యంగా పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్ట్సు, పలుకుబడి కలిగిన భూస్వాములు దీనిని పెద్ద ఎత్తున దొంగిలిస్తున్నారు. దానిని అరికట్టండి. బిల్లులు తయారు చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. వేరే రకంగా కంజూమర్సు దగ్గర డబ్బు తీసుకొని వారిమీద వేయకుండా ఆ నష్టాన్ని ట్రాన్సిమిషను లాసెస్‌లో చూపిస్తున్నారు. ఈ మోసాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టాలని మనవి చేస్తున్నాను. ఈ ఉదయం ఒక చిన్న ప్రశ్న వచ్చింది. అన్ రెమ్యూనరేటివ్ విలేజెస్‌లో గ్యారంటి స్కీము క్రింద మీరు ఎలక్ట్రిసిటి ఇస్తున్నప్పుడు వారిమీద మీరు సుమారు 800 రు.ల వరకు వేస్తున్నారు. ఇది భరించ రానిదిగా ఉంటున్నది. దానిని తగ్గించండి అంటే మంత్రిగారు ముఖం ఎర్ర కందగడ్డ మాదిరిగా చేసుకొని కోట్టిపారవేసారు. ఇప్పటికైనా దానిని తగ్గిస్తారా? హరిజనులకు, గిరిజనులకు, మీ లెక్క ప్రకారం సన్నకారు, చిన్నకారు రైతులకు ఆ కన్సెషను ఇవ్వండి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా మిమ్ములను కోరుతూ వచ్చారు. పరిశ్రమలమీద మీరు పెంచుకోండి కాని రైతాంగానికి వ్యవసాయానికి ఉపయోగించేప్పుడు అందులో ముఖ్యంగా సన్నకారు, చిన్నకారురైతాంగానికి యూనిట్ రేటును మీరు తగ్గించండి. కనీసం యూనిట్ 12 పైసల వరకు అయినా ఉండేట్లు చూడండని కోరుతూ వస్తున్నాము. ఇప్పుడైనా దానిని మీరు అంగీకరించండి. నేను దీనిని బలపరుస్తున్నాను, అవసరమే. శ్రీకాకుళం నిన్నటినుంచి ఉత్పత్తి ప్రారంభం అయింది అని ఈ వేళ చెప్పారు. ఈ శుభసమయంలో ఈ రిజల్యూషను పాస్ చేస్తున్నారు. ఈ సమయంలో నేను మూడు వరాలు కోరుతున్నాను. 1. సన్నకారు,

చిన్నకారు రైతులకు 12 పైసలు చేయండి. 2 స్పెషల్ గ్యారంటీ స్కీము క్రింద ఉన్నటువంటి వారికి మీరు విధించే రేటు కూడా తగ్గించండి. 3. ఈ లంచాం బెడదను దుర్వినియోగం చేయడం తగ్గించండి. కఠినమైన చర్యలు తీసుకొని దీనిని స్ట్రీంలైన్ చేయండి వారిమీద వేసే ఓడ్డీ భారంగా ఉందని అంటున్నారు. దానిని గురించి ఆలోచించండి. ఇప్పుడు నడుస్తున్న పద్ధతులో ఎలక్ట్రిసిటీ బోర్డు నడిస్తే రెండు ప్రమాదాలు ఉన్నాయి. తలకు మించిన అప్పుల భారం అవుతుంది. ఇప్పటికే భారం అయింది. ఇది చేసే పనులకు ఆటంకం కలుగుతుంది. అప్పుచేసి పప్పుకూడు తిన్నట్లుగా లేకుండా ఇది సెల్ఫ్ సఫిషియంటుగా ఉండేట్లు చేయండి. పనిలో అఫిషియన్సీ తగ్గిపోతున్నది. నేను ఇంజనీర్లను దృష్టిలో ఉంచుకొని అనడం లేదు. అన్ని రంగాలలో ఎఫిషియన్సీ పడిపోతున్నది. బిల్లులు తయారుచేసే దగ్గరనుంచి, లైన్‌మెన్ దగ్గర నుంచి పైవరకు ఎఫిషియన్సీ పడిపోతున్నది. ఈ అపకతవకలు లేకుండా చూసుకోవాలని మనవి చేస్తూ దీనిని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య :- అధ్యక్షా, లోకు 860 కోట్లనుంచి 560 కోట్ల వరకు పెంచాలని అంటున్నారు.

This is allowing institutional amount-additional expenditure of Rs. 200 crores to be given to one organisation.

నిజంగా 860 కోట్లనుంచి 560 కోట్లవరకు పెంచడానికి రెపాసిటీ డెవలప్ చేసారంటే దిస్ ఈజ్ టు బి కమెండెడ్. ఈ ఎమౌంట్సు ఎక్కడినుంచి వస్తాయి.

It is an institutional amount. It is the amount from public exchequer. When you are allowing the Board to draw Rs. 200 crores more institutional amount what is it this Government is doing to insist upon the Board to see that its socio-economic policy is followed by the Board.

ఉదయం చెప్పారు-రెమ్యూనరేటివ్, అన్ రెమ్యూనరేటివ్ అని. అగ్రికల్చర్ రేటు అంటే ఎక్కడ ఎవరు ఉన్నా ఒకే రేటుకు ఇచ్చే పద్ధతి ఈ ప్రభుత్వానికి ఉంది. బోర్డుకు ఉందని నేను చెప్పడం లేదు.

This socio-economic policy of the Government has to be insisted upon for implementation. Is the Government prepared to accept that responsibility to which it is committed and to see that it is implemented by the Electricity Board or whichever Board it is-

ఇప్పుడు ఈ నోటులోని 8వ పేజీలో ఇంటర్నల్ రిసోర్సెస్ ఆఫ్ ది బోర్డు గురించి చెప్పారు.

Internal resources of the Board including utilisation of cash balance-

అని రెండూ కలిపి ఇచ్చారు. అప్పుకు వచ్చినప్పుడు.

అవి రెండూ సెగ్రిగేట్ చేసి ఫైనాన్షియల్ స్టేట్ మెంటులో ఉంటుంది.

ఇక్కడ ఇచ్చిన ఫిగర్సుకు ఎలక్ట్రిసిటీ ఎడ్మినిస్ట్రేషను రిపోర్టులో ఇచ్చిన ఫిగర్సుకు పొంతన లేదు. ఈ రెండూ చూడాలని మనవి చేస్తున్నాను. ఈ ఎన్‌హాన్స్ మెంటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇటీవల విద్యుచ్ఛక్తి డిమాండుమీద శ్రీ ఎమ్. ఓంకార్‌గారు మాట్లాడారు, శ్రీ జి సుందరరామయ్యగారు మాట్లాడారు. శ్రీ ఓంకార్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. డిబెంచర్సు తీసుకున్నప్పుడు నల్గొండ జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు చేసిన అక్రమాల గురించి చెప్పారు. ఆయనను కరప్పనుకు తావు ఉన్నటువంటిచోట పెట్టవద్దని చెప్పడం, అక్కడినుంచి ఆయనను షిఫ్ట్ చేయడం జరిగింది. ఇంకా ఎసిబి రిపోర్టు రాలేదు. అద్దంకి తాలూకాలో రైస్ మిల్లుకు కనెక్షను ఇవ్వకపోయినా వారు స్టేట్ బ్యాంకువారిచేత ఇనాగరేషను చేయించారు. వెంటనే డెప్యూటీ సెక్రటరీని, జాయింటు కలెక్టరును వెళ్ళి ఎంక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయీస్ కండిషన్సు, శాలరీస్ అన్నింటికన్నా బాగున్నాయి. వారి సర్వీసు కండిషన్సులో వారు ఏమి కోరినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. రైతుకు ప్రత్యేకంగా చేసే దానిలో కొన్ని లోపాలు ఉన్నాయి. ఎక్కడైనా కరప్సను జరుగుతున్నదని ప్రభుత్వం దృష్టికి ఎవరైనా తీసుకొని వస్తే చర్య తీసుకొనడంలో ప్రభుత్వం వెనుకంజ వేయదని మనవిచేస్తున్నాను. కరప్సను ఉన్నప్పుడు వాటిని దయచేసి అందరు నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే చర్య తీసుకోవడంలో మాత్రం వెనుకాడను అని మనవి చేస్తున్నాను. నల్గొండది కానియ్యండి అద్దంకిది కానియ్యండి మరి ఇంకో దగ్గర కానియ్యండి లేవు అని మాత్రం నేను చెప్పడం లేదు. ఉన్నవాటిని ఏ విధంగా ఇరాడికేట్ చేస్తామో దాని కోసం మనం అందరం కూడా ఆలోచించి వాటిని నా దృష్టికి తీసుకురండి బోర్డు దృష్టికి తీసుకురండి మరొక తూరి అది రిపీట్ కాకుండా ఉండేదానికి చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను. నిర్దాక్షిణ్యంగా వారిని పనిష్ చేస్తాను. ట్రాన్స్‌మిషన్ లాసెస్ గురించి చెబుతున్నారు. 25 శాతం ఉన్నటువంటి ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఇప్పుడు 22 పర్సంటుకి దిగింది. ఇది ఇంకా దిగాలి. కాని వారు చెప్పింది యదార్థం. ట్రాన్స్‌మిషనులో టెక్నికల్‌గా వచ్చేది కాదు ఇది. పవరు తెప్పు

కూడా ఉంది. నేను ఇప్పుడు చెప్పిన ఆద్దంకి కేసు కూడా పపరు తెప్పై. ఆటువంటి పపరు తెప్పు, హేమాహేమీలు ఉన్నారు దీంట్లో. రైతులు కూడా ఉన్నారు. దీంట్లో చిన్న పెద్ద అనేది లేదు అని మాత్రం నేను ఓంకారుగారికి చెబుతున్నాను. పెద్దవారు పెద్దది తింటే చిన్న వారు కూడా చిన్నది చేస్తున్నారు. వీటిని కూడా అరికట్టడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు చర్య తీసుకుంటుంది. టారిఫ్ గురించి వారు చెబుతున్నారు. చిన్న కారు రైతులకు ఏదైనా టారిఫ్ తగ్గిస్తే బాగుంటుందని. టారిఫ్ గురించి పపరు మినిష్టరుగారి అధ్యక్షతన ఒక కమిటి ఉంది. ఒక తూరి మీటు కాపదం జరిగింది. ఇతర రాష్ట్రాలలో జరిగే తీరును గూర్చి ఆలోచిస్తున్నము. చర్య తీసుకోవడం జరుగుతుంది. టారిఫ్‌ను గురించి బోర్డు తీసుకోవాలి నిర్ణయం, నేను చెప్పడం మంచిది కాదమో అని చెప్పి మనవి చేస్తున్నాను. అప్పుల భారము పెరుగుతుందనే భయమేమో అని అంటున్నారు. మన ఎలక్ట్రిసిటీ బోర్డు అప్పుల భారములో ఏమీ లేదని మనవి చేస్తున్నాను. మనం 820 కోట్ల రూపాయల దాకా అప్పులు ఇచ్చి ఖర్చుపెడితే మన రికవరీ కూడా అంతే ఉంది కాబట్టి ఎలక్ట్రిసిటిబోర్డు వైనాన్సియలుగా బాగానే ఉంది. దీంట్లో వరల్డు బ్యాంకు నారమ్స్ ప్రకారంకూడా మనం బాగున్నాము. రుణాలు ఎక్కువ సేకరించిన దానిపల్ల సుందరరామయ్యగారు చెప్పినట్లు ఈ రుణాలను ఎట్ జార్బు చేసుకుని ప్రోజెక్టుస్ ఇంప్లిమెంటు చేసి, స్కీము ఇంప్లిమెంటు చేసి, బహుళంగా ఎక్కువ మందికి సహాయం చేసేదానికి అవకాశం ఉంటుందని చెప్పి చెప్పడం లో అనుమానం ఏమీ లేదని మనవి చేస్తున్నాను. కాని నేను ఉదయం చెప్పిన క్వశ్చనులో, వారు చెప్పినారు బీద వాళ్ళకు వయబిలిటీ చూసేప్పుడు 800 రూపాయల దగ్గరనుంచి వసూలు చేస్తున్నారు అని చెప్పి. నేను చెప్పినాను. షెడ్యూల్డు కాస్టుకి షెడ్యూల్డు ట్రటయిబులకు వేరే స్కీమ్సు క్రింద తీసుకువస్తున్నాము. ఈ రుణ భారాన్ని పెంచ వద్దని ఓంకారుగారు చెబుతున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు రుణం నెత్తిన పెట్టకూడదు అని చెబుతూ వయబిలిటీ 12 % వరకు చూడకపోతే వీలు లేదు అనడం రెండు ఎక్కడ కుదురుతుంది ? కష్టము అవుతుంది. అందువల్ల దీనిని ఎంతవరకు మినిమైజు చేయలో అంత వరకు చేసుకుని వస్తున్నాము ఆ ప్రకారము చేస్తాము. ఆంతేగాని నాముఖము ఎర్రగా కంచ గర్ర అయితే-ఏ విధంగా, ఏమి చెప్పినా ముఖం ఎర్రగా చేసినా సంతోష పడుతాను-నల్లగా ఉన్నాను కాబట్టి-నా ముఖం ఎర్రగా కంద గడ్డ కాదు. ఎప్పుడో ఈ గవర్నమెంటు కమిటీ అయి ఉంది. సుందరరామయ్యగారు చెప్పినట్లు సోషియో ఎకనామిక్ ఎస్పెక్టులో వీకర్ సెక్కన్సుకి కమిటీ అయి ఉంది. అయితే వారు చెబుతున్నారు. ఇది గవర్నమెంటు చేయాలి కదా, బోర్డు కాదు గవర్నమెంటు ఏమి చేస్తుంది అని. గవర్నమెంటు ఏ కార్యక్రమం బోర్డుని ఎప్రువ్ చేస్తుందో దానికి రీఇంబర్సు చేసుకుంటూ రావాలని అనుకుంటున్నాము. మీకు తెలుసు. ఇప్పుడు అగ్రి

కల్చరల్ హారికి ఇచ్చిసటువంటి కన్సెషన్ ఇంకో టారిఫ్ మీద ఎడ్జస్టు చేసుకుంటూ వస్తున్నాము. పోతే పౌల్ట్రీలు వగైరాలకు ఇచ్చిన కన్సెషన్స్‌కానివ్వండి, ఇటీవల నేను హవుసులో ఎనౌన్సు చేశాను. షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు క్రీయిబ్సు చిన్న కారు రైతులు అంచరికి, వీరందిరికి మినిమమ్ గ్యారంటీ లేకుండా చేస్తామని ఇలాగే బోర్డు యొక్క పరిస్థితి బాగు పడే కొలది మనర్ విద్యుచ్ఛక్తి సరఫరా చేసే కొలదీ చేసే దానికి బాగుంటుందని చెబుతున్నాను. వారు చెప్పినారు, ఈ లోనులు ఈ ప్లాను పీరియడ్‌లో ఇంటర్నల్ లోను రిసోర్సెస్ ఎంత అని అడిగినారు. 280 కోట్లు దాకా ఈ ప్లాను పీరియడ్‌లో ఉంటుంది. గవర్నమెంటు లోను 204 కోట్లు రూపాయల దాకాను, అదర్ లోన్సు 296 కోట్లు మొత్తం మనం ఈ ప్లాను పీరియాడ్ 740 కోట్లు దాకా లోన్సు తీసుకు రావాలి. ఇది ఈ సంవత్సరం మన ఉద్దేశ ప్రకారం జరిగితే అన్ని కూడా 174 కోట్లు అదనంగా ఏడ్ చేయబోతున్నాము కాబట్టి రెండు సంవత్సరాలలో ఎక్కువ చేసుకోవలసి వచ్చింది ఈ లోన్సు కెపాసిటీ. దీనిని గౌరవ సభ్యులు ఆమోదించిన దానివల్ల రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుయొక్క హాండ్సు స్ట్రెన్‌తెన్ చేయడం దానివల్ల ప్రజలు బాగుపడతారు కాబట్టి నా రిజల్యూషను ఆమోదించమని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : The question is :

"Whereas the Andhra Pradesh State Electricity Board, constituted under section 5 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948) is competent under susbection (3) read with sub-section (1) of section 65 of the said Act, to borrow any sum required for the purposes of the said Act, subject to a maximum of rupees ten crores, unless the State Government with the approva of the State Legislative Assembly, fixes a higher maximum amount

And whereas the state Government of Andhra Pradesh with the approval of the Andhra Pradesh Legislative Assembly, have fixed under sub-section (3) of section as of the said Act, on different occoions, commencing from December, 1962, different amount, as maxima up to which the State Electricity Board could borrow.

And whereas the state Government with the approval of the State Legislative Assembly have last fixed on the 28th Febraury 1980, the said maximum amount at three hundred and sixty crores of rupees.

And whereas the state Government have considered it necessary that the borrowing limit of three hundred and sixty crores of rupees aforesaid should raised further to five hundred and fifty crores of rupees.

And whereas it appears to the State Legistlative Assembly to be desirable that the State Government should fix a higher manimum amount of five hundred and fifty crores of rupees.

Now tehrefore in pursuense of sub section (3) section 65 of the Electricity (Supply) Act. 1948 (Central Act 8 of 1948) the Andhra Pradesh State Legislative Assembly, hereby approves that the State Government of Andhra Pradesh, may fix five hundred and Fifty crores of rupees as the maximum amount which the Andhra Pradesh State Elcetricity Board, may at any time borrow for the purposes of the said Act under sub-section (1) Section 65 of the said Act.

(Pause)

The motion was adopted,

ANNUAL FINANCIAL STATE (BUDGET) FOR 1982-83 DEMANDS FOR GRANTS.

Relief and Rehabilition

Community Development

Urban Development

Civil Supplies Administration

Labour and Employment

Housing.

శ్రీ కే. గోవిందరావు :- పాయింట్ ఆఫ్ ఆర్డరు. ఈ లేబరు అండ్ ఎంప్లాయిమెంటు డిమాండు మూవ్ చేయడంలో మన రూల్సు ప్రకారం రూలు 158 లో ఏమని ఉంది అంటే

"A separate demand shall ordinarily be made in respet of the grant proposed for each department of the Government;

Provided that the Government may include in one demand grants proposed for two or more departments or make one demand in respect of expenditure which cannot readily be classified under any particular demand."

Do you mean to say that according to rules we should accept that Labour demand cannot be readily classified under any particular demand? Is that so?

MR DEPUTY SPEAKFR : The Accountant General has to approve all these demands. A schedule is given ; it is already clubbed into one and being moved.

SRI K. GOVINDA RAO : We have got our own rules. Does the procedure satisfy our rules.

MR. DEPUTY SPEAKER : Of course we need not take his consent. But we have given the schedule.

SRI K. GOVINDARAO : If you say that Labour demand cannot be classified as a separate demand, I have nothing to say.

MR. DEPUTY SPEAKER : For the present let it go like this. I will see that the Minister for Labour replies.

SRI CH. RAMBHUPAL REDDY : I move :

"That the Government be granted a sum not exceeding Rs. 81,01,93,000 under Demand No. XI - Community Development."

MR. DEUPTY SPEAKER : Motion moved.

SMT. B. SAROJINI PNLLA REDDY : I move:

"That the Government be granted a sum not exceeding Rs. 40,04,71,000 under Demand No.XXIII - Urban Development."

MR. DEPUTY SPEAKER: Motion moved.

SRI G. VENKATASWAMY: I move:

That the Government be granted a sum nqt exceeding Rs. 4,71,09,600 under Demand No. XXVI - Civil Supplies Administration."

MR. DEPUTY SPEAKR: Motion moved.

SRI P. JANARDAN REDDY: I move :

"That the Government be granted a sum not exceeding Rs. 10,23,21,000 under Demand No.XXV - Labour and Employment

MR. DEPUTY SPEAKER: Rotion moved.

SRI P. JANARDAN REDDY: On behalf of the Minister for Housing, I move:

'That the Government be granted a sum not exceeding Rs. 8,45,73,000 under Demand No XXII – Housing.''

MR. DEPUTY SPEAKER: Motion moved.

Sri G. Latchanna : Sir I beg to move :

To reduce the allotment of Rs. 8,45,73,000/- for Housing by Rs. 100/–

మనరాష్ట్రంలోని వెనుకబడిన వారికి మరియు హరిజన గిరిజనుల ఇండ్ల నిర్మాణములో జాప్యము చేస్తున్నందుకు.

To reduce tee allotment of Rs. 8,45,73,000/- for Housing by Rs. 100/-

మనరాష్ట్రంలో కడు బీద వర్గానికి చెందిన వెనుకబడిన వర్గాలవారికి పూర్తిగ యిండ్ల నిర్మాణముచేపట్టనందుకు.

Sri M. Omkar : Sri beg to move :

To reduce the allotment of Rs. 8,45,73,000/– for Housing by Rs. 100/-

Housing Board has become a house of malpractices Housing facilities in towns and villages are not being provided even to the minimum extent.

To reduce the allotment of Rs. 8,45,73,000/- for Housing by Rs. 100/-

For not providing Rs. 1000/- and Rs. 2000/- assistance for huts and permanent houses respectively to the poor in Municipal Towns as in villages.

Sri Desini China Mallaiah : Sri I beg to move :

To reduce the allotment of Rs. 8,45,73,000/– for Housing by Rs. 100/-

హుస్నాబాద సమితి, బోమ్మనపల్లి, ఖందుర్తి గ్రామాలలో నిర్మించబడిన

పక్కా ఇండ్ల డబ్బులు యివ్వటంలో ఆలస్యము చేయుచున్నందుకు నవాబుపేట గ్రామంలో డబ్బులు ఇచ్చిన పిదప తీసి వేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,45,73,000/- for Housing by Rs. 100/-

హుస్సేన్‌బాద్ సమితిలో నిర్మించబడు గుడిసెల, ఇండ్ల నిర్మాణం కార్య క్రమములో ఎం ఎల్.ఎ. కు సంపర్కించనందుకు ప్రెసిడెంట్ పక్షపాతంతో వ్యవహరించుచున్నందుకు నిరసనగా.

Dr. S Chandramouli : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 8,45,73,000/- for Housing by Rs. 100/-

For discriminating Motupalli near Pandillapalli (Chirala Taluk) Prakasam district with regards to Housing programme (Low cost) by Vatapalem Samithi President.

MR. DEPUTY SPEAKER Cut motions moved

Sri G. Latchanna : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపక్షం పార్టీల పరిపాలనలో ఉండుటచే కార్పణ్యంవహించి అప్పటి అభివృద్ధి కార్యక్రమాల శీఘ్రనిర్వహణకు ఆటంకములు కల్గిస్తున్న రాష్ట్రప్రభుత్వ పక్షపాతవైఖరి వ్యతిరేక అభివృద్ధినిరోధక పద్ధతులను నిరసన తెలియజేస్తూ

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

For permitting illegal and with out proper title building com-lexes like Konhinur builders and Prakash builders.

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs.100/-

For Charging commercial rates for water by water works department for the houses attached to the shops although there is no tap in the shop in the twin cities of Hyderabad and Secunderabad.

Sri M. Omkar :Sri, I beg to move:

Sri K. Satyanarayana

Smt. Mallu Swarajyam

Sri N. Raghava Reddy

Smt. G. Dhana Suryavathi

Sri M. Yerraiah Reddy

Sri A. Laxminarayana

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

Since the Government has been using the Amaravathi Pranteeya Urban Development Authority against the Vijayawada Municipal Corporation and bringing the activities of the V.M.C. to stand still.

Sri A. Laxminarayana : Sri I beg to move :

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs 100/-

హైదరాబాదులాంటి రాజధాని నగరమునిసిపల్ కార్పొరేషన్‌కు సంవత్సరాల తరబడి ఎన్నికలు జరపకందుకు నిరసనగా.

Sri C. Janga Reddy : Sri I beg to move:

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

వరంగల్లు మున్సిపాలిటీవారు కావలయునని ఆర్. డి. పి. నెం. 16/80 రోడ్డు అభివృద్ధి పరుచుటలేదు. ఎంతోమంది దీనిలో లాభము పొందవలసియున్నది. బలహీన వర్గములకు చెందినవారున్నారు అయినా చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

వరంగల్లు మున్సిపాలిటీవారు లేక పబ్లిక్ హెల్త్‌వారు పింజర్ల, హనుమకొండ వరంగల్లులో సప్లైరాబారుకు ఎదురుగా "8 పైప్ లైన్ కె అండ్ సి ఇంటర్నల్ కనెక్షన్ యివ్వకపోవటం వలన కొత్తగా వేసిన లైను నిరుపయోగముగానున్నందుకు.

Sri E. Subba Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs.100/-

The Municipal Administration has failed to keep the capital city clean and beautiful.

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

As the Municipal Administration has failed to maintain Roads in the capital city, properly.

To reduce the allotment of Rs. 40,04,71,000/-for Urban Development by Rs. 100/-

విజయవాడ కార్పొరేషన్ వారి తీర్మానములకునుగుణముగా తక్షణ చర్యలు తీసికొనకుండా విజయవాడ నగర అభివృద్ధికి అటంకములు కల్పిస్తున్న రాష్ట్రికాంగ్రెస్ (ఐ) ప్రభుత్వ విధానమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 40 04,71,000/- for Urban Development by Rs. 100/-

విజయవాడ నగర కార్పొరేషన్ వారు ట్రాక్టర్లను కొనుగోలు చేసుకునేందుకు పారిశుధ్య పనివారిని అదనముగా నియమించుకొనుటకు అనుమతిని యివ్వకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు వరిపాలనా విధానముకు నిరసనగా.

Dr. S. Chandramouli : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 40,04,71,000/- for Urban Development by Rs. 100/-

Failure of the Government to release funds for Chirala Municipality for under taking a drainage programme.

MR. DEPUTY SPEAKER : Cut motions moved.

DEMAND NO : XXV - LABOUR AND EMPLOYMENT- Rs. 10,23,21,000/-

Sri G. Latchanna : Sri, I beg to move ;

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజెస్‌లో చదువుకున్న యువకులు

దాదాపు పదిహేడు (17) లక్షల మందికి ఉద్యోగము కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10,23,21,000/– for Labour and Employment by Rs. 100/–

రాష్ట్రంలోని దాదాపు 17 లక్షల మంది యువకులకు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజెస్‌లో రిజిస్ట్రేషన్ తదుపరికూడ ఉద్యోగాలిప్పసందుకు జీవన భృతియైన నెలకు నూరు రూపాయలు యివ్వనందుకు.

Sri M. Omkar : I beg to move :

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

N. M. R. and workcharged employees problems have not been solved. Implementation of minimum wages Act to Agricultural labourers has not been taken up. No powers have been conferred on the Labour Department to punish the private managements whenever they act against the workers.

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

For not revising the Agriculture Labour Wages according to the raising prices and not providing mechinary for impil-mentation.

Sri E. Subba Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

తూర్పు గోదావరి జిల్లాలోని కిర్లంపూడి షుగర్ మిల్స్ యాజమాన్యం కార్మికులకు యివ్వవలసియున్న లక్షలాది రూపాయల బకాయలను ఇప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10,23,21,000/– for Labour and Employment by Rs. 100/-

ప్రభుత్వ రంగ పరిశ్రమలలో పనిచేయుచున్న కార్మికులు, కార్యాలయము "లలో పనిచేయు వైట్ కలర్డ్ ఎంప్లాయీస్‌లో తాము కష్టపడి పని చేయాలని, దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో జాతీయ ఉత్పత్తికి తాము కూడ కొంత జమచేయాల్సినే దృక్పథాన్ని పెంపొందించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

Sri Desini China Mallaiah : Sir I beg to move :

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

కనీస వేతనాలు ఈనాటి ధరల కనుకూలముగా పెంచనందుకు అమలుచేయ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికులకు 60 సం. దాటిన వారికి అదే విధంగా గీత కార్మికులకు ప్రతినెల 100రూ.ల చొప్పున వృద్దాప్య పెన్షన్‌లు ఇవ్వ నిరాకరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

గండవెల్లి, రామవరం పోతారంక హుస్నాబాద తాలూకా సమితి గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.పి.వర్క్స్ చేయనందుకు కూలీలకు వేతనాలు కల్గించనందుకు నిరసనగా.

Dr. S. Chandramouli : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,23,21,000/- for Labour and Employment by Rs. 100/-

Labour unrest in Chirala Co-op. Spinning Mills (Prakasam District).

Mr. Deputy Speakar : Cut motions moved.

Sri M. Omkar : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

The Department has miserably failed to arrest rather reduce the prices of essential Commodities like oil, rice, dals etc., No plans nor concrete steps are contemplated to undertake whole sale Paddy procurement in the harvesting season at remunerative prices. No arrangments are being made to supply essential commodities at cheaper rates to the common man in towns and villages.

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

For not arresting the raising of prices of Essential Commodities and not supplying them to the poor Fair price shops.

Sri A. Laxminarayana : Sir, I beeg to move :

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

వస్తువులు సప్లయి చేయని చోట డుకాణాలేశ్వరచి రసీసం నెలకు ఒక కిలో బాధ్య తైలముకూడా గ్రామీణ పాంలలనికి సప్లలు చేయలేని విధానానికి నిరసనగా.

Sri E. Subba Rao : Sir, I beeg to move :

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

సివిల్ సప్లయిస్ శాఖలో రాష్ట్ర,జిల్లా, తాలుకా స్థాయిలలో in general గా పెరిగిపోయిన అవినీతి ముఖ్యంగా కృష్ణా జిల్లాలో, ఉయ్యూరు తాలుకా సివిల్ సప్లయిస్ అధికార యంత్రాంగంలో పెచ్చు పెరిగిన అవినీతికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civi Supplies Administration by Rs. 100/-

రాష్ట్ర ప్రజలకు సరిపడ పామోలిన్ ఆయిల్‌ను కేంద్ర ప్రభుత్వంనుండి సంపాదించడంలో ఘోరంగావిఫలమైన రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

కృష్ణా జిల్లా వుయ్యూరు తాలూక వుయ్యూరులోనిది విజయ సత్య కో-ఆపరేటివ్ సూపర్ బజారునకు డిపాజిట్ తీసికోకుండా పామోలిన్ ఆయిల్ రైస్ essential commodities కు తాలుకా whole sale dealership యివ్వనందుకు నిరసనగా.

Sri Desini China Mallaiah : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civil Supplies Administration by Rs. 100/-

సివిల్ సప్లయిలో తాలూకా లెవెల్ సమావేశాలకు ఎం.ఎల్.ఏలకు పిల్వనందుకు నిరసనగా.

Dr. S. Chandramouli : Sri, I beg to move :

To reduce the allotment of Rs. 4,71,09,600/- for Civi Supplies Administration by Rs. 100/-

Inefficiency, Corruption is rampant in Civil Supplies Department.

Mr Deputy Speaker : Cut motions moved.

Dr. S. Chandramouli : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,32,41,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not providing relief measures for draught affected area people of Prakasam District.

Ms. Deputy Speaker : Cut motions moved.

Sri G. Latchanna : Sir I beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కాలువకు యిరు పక్కల మరియు కాక తీయ కాలువకు యిరు పక్కల గ్రామాలకు ఈ కాలువలనుండి త్రాగే నీరు సరఫరా చేయ నందుకు.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

తెలంగాణలోని 80% గ్రామాల్లో మంచి నీటి కొరత దూరం చెయ్యనందున.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

రంగారెడ్డిజిల్లాలోని చేవేళ్ల తాలుకాలో చాలా గ్రామాల్లో త్రాగే నీరులేనందున - ముఖ్యముగా, కమ్మెట, ధోబిపేట, హాస్టేపూర్, తాళ్లారు, తాళ్లపల్లి, చాన్‌పల్లి ఎలవంతి, లక్ష్మరాజుగూడెం దామెరగిడ్డి, మరియు హుజూరాబాద్ తాలూకాలోని మోలం గూరు, కేశవపురం, కేశవపట్నం, చెల్లూరు, పీణవంక, వావిలాల, బూజునూరు, మ్రి పలిగూడెం వగైరా.

Sri Ch. Vittal Reddy : Sir I beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For making NREP Programme a total failure due to the unrealistic, unworkable schedule of rates for works.

Sri M. Omkar : Sir I beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

Elected bodies are not allowed to function freely. The principle of one post to one person is not being adhered to. Welfare activities are hampered due to lack of funds.

Sri B. Narayana Swamy : Sir, beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For the failure of the Government to complete the incompleted building of the PHC, Thotlavalluru, P.S. Kankipadu, Krishna District.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

కృష్ణా జిల్లా పామర్రు పంచాయితీ సమితిలోని కనుమూల గ్రామం పాశ్లి మేటిక్ విలేజెస్ సెకండ్ లిస్ట్‌లోవున్నప్పటికీ, రక్షిత నీటి సరాఫరా పథకం అమలు చేయమని తమవంతు విరాళమును యిచ్చుటకు సిద్ధముగావున్నామని ఆ గ్రామ పంచాయితీ తీర్మానించినప్పటికీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

కృష్ణా జిల్లా వుయ్యూరు పంచాయితీ సమితిలోని వేల్పూరు గ్రామం మంచి నీటి కొరతగా గుర్తించబడిన రెండవ రెండవ జాబితాలోవున్నప్పటికీ, అచ్చట ప్రజలు మంచినీరు లభ్యము కాక బాధపడుచున్నప్పటికీ రెండు బోర్ వెల్స్ వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

As the Government has failed to take necessary steps to complete the incompleted building of the primary health centre building at Veerankilock, P.S. Vuyyuru Krishna District.

Sri M. Omkar : Sir, I beg to move.

To reduce Ihe allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For not implementing the recommendations of Narasimham Committee regarding Panchayat Raj Institutions and their finances.

To reduce the allotment of Rs 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For not implementing the resolutions of the Samithi Presidents and Chairmen Zillaparishads convened by former Chief Minister last year.

Sri Vadde Sobhanadreeswara Rao : Sir I beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు అవసరమైన measurement Books ete, Stationery ని హైదరాబాదు లోని State Chamber of Panchayati Raj నుండి మాత్రమే కొనవలెనని నిర్బంధముచేత పంచాయితీలకు అదనపు ఖర్చు అవుచున్న సందర్భంలో కనీసం యీ స్టేషనరీను డి.పి.ఓ. కార్యాల యములలోనన్నా అందుబాటులో వుంచని తప్పుడు విధానమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For the utter failure of the Government which is not in a position to implement the orders issued by it, but floated deliberately by D.D.Os, B D.Os. in several parts of the State in transferring Teachers after 20-7-82.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

కృష్ణా జిల్లా వూయ్యూరు పంచాయితీ వారు తమ పంచాయితీకి తామే జీత భత్యాలు భరించే ప్రాతిపదికపై ఇంజనీరింగు సూపర్ వైజరును నియమించుటకునేదానికి

పర్మిషన్ ఆడుగగా యిప్పటివరకు అనగా అనేక నెలలైనప్పటికీ పర్మిషన్ యివ్వని ప్రభుత్వ అసమర్థ పరిపాలనకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81, 01,93,000/- for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి తాలూకాలో టెక్కలి సమితి ప్రాంతానికి సంబంధించిన - కురుదుకుండి-దంతదోడులోని బిల్డిన్నిర్మాణము యొక్క ఆవశ్యము గూర్చి అచ్చట పబ్లిక్, శాసన సభ్యులు ఎన్నిసార్లు ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చినప్పటికి ప్రభుత్వము యిందుపై చర్యతీసుకొనకనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

రాష్ట్రములోని పంచాయితీలలో పనిచేయు సిబ్బంది సర్వీసులను ప్రావిన్సియలైజ్ చేసిన తదుపరి ఆ సిబ్బందిచే పనిచేయించుటకుగాని, సెలవు మంజూరుచేయు అధికారాన్నిగాని సర్పంచీలకు లేకుండా డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్స్‌కు వెస్ట అయిన పరిస్థితిని రూల్స్ ఆర్ అమెండ్‌మెంట్ తెచ్చి సర్పంచ్‌లకు అధికారాన్ని పునరుద్ధరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ క్రింద రోడ్లు లేక వంతెనలు, లేక భవనములు నిర్మాణముల విషయములో రూ. 1 లక్ష మించిన వాటి అడ్మినిస్ట్రేటివ్ స్యాంక్షన్‌కు గవర్నమెంట్‌కు వ్యాయపరిచిన పరిస్థితిని మార్చి కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని అందుకనుగుణముగా అసిస్టెంట్ ఇంజనీర్ Executive Engineer, Superintending Engineer, Govt Sanctioning Power-limitsను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For the failure of Government in completing the incompleted building of the primary health centre at Veerankilock, P.S. Vuyyuru, Krishna District inspite of several representations to the concerned Authorities.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

కృష్ణా జుల్లా కంకిపాడు పంచాయితీ సమితిలోని తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనమును ఒరిజనల్ ప్లైపు డిజైన్ ప్రకారం పూర్తిచేయుటకు తగ చర్యలు తీసికోనందుకు నిరసనగా.

Dr. S. Chandramouli : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

For not arranging a Community Centre at Vetapalem (Chirala Taluk).

Sri C. Janga Reddy : I beg to move.

To reduce the allotement of Rs. 81,01,93,000/- for Community Development by Rs. 100/-

వరంగల్లు జిల్లా చిట్యాల్ బ్లాకులోని కమలాపురం గ్రామంలో 8 సం. బోరింగ్ కె సి.ప్లైపువేసి హ్యాండిల్ పెట్టిన ప్లాటూఫారం కట్టనందులకు నిరసనగా మరియు సమితి సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన చర్య తీసుకోనందుకు నిరసనగా.

Mr. Deputy Speakar : Cut motions moved.

శ్రీ జి. వెంకటస్వామి :- అధ్యక్షా, కౌన్సిల్లో కాలింగ్ ఎటెన్షన్ నోటీసెస్ ఆన్సర్ చేయవలసి వుంది. నేను అక్కడ ఆన్సర్‌చేసి వచ్చేవరకు, నా తరపున నా కొలీగ్ పంచాయితీరాజ్ మినిష్టరు గారు ఆన్సర్ చేస్తారు. పర్మిషన్ యివ్వాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Come soon from the Upper House. I think, half-an-hour will do for you. To-day we are sitting in the evening also.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి :- అధ్యక్షా, మొట్టమొదట పంచాయితీరాజ్ గురించి మాట్లాడవలసి వచ్చినపుడు, నేను ప్రభుత్వాన్ని ఆడిగే సూటి ప్రశ్న ఏమిటంటే, పంచాయితీరాజ్ విషయంలో మీ మౌళికమైన వైఖరి ఏమి? విధాన పూర్వకమైన వైఖరి ఏమి? మీరు పంచాయితీరాజ్ వ్యవస్థపట్ల ఏదయినా సౌభ్రాతృత్వపు స్ఫూర్తి వుందా? లేక కేవలము మాటలు పల్లెవేయడానికి మాత్రమే ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారా? భారత రిపబ్లిక్ అధ్యక్షుని నుండి మనం మరల్రి పరకు గ్రామస్వరాజ్యము గురించి, ఉపన్యాసాలు చెప్పడం, గాంధీజీ కన్న కలల గురించి పేర్కొనడం, నెహ్రూగారి ప్రకటనల గురించి చెప్పడం, లోక్‌నాయక్, జయప్రకాశ్ గురించి

వల్లించడం, ప్రాచీన భారతములో న్యాయ ప్రాభవాలు వుండేవో వాటిని గురించి చెప్పడంతప్ప, విధాన పూర్వకంగా మీ వైఖరి ఏమిటో చెప్పడం లేదు. ఎన్నికలు పెట్టడానికి మీకు 11 సంవత్సరాలు పట్టింది. ఆంజయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, ఎన్నికలు పెట్టడమే ఒక ఘనతగా వారు భావించారు. వారు ఎవరిపై దయ దలచారు? 11 సంవత్సరాల నుండి ఎందుకు ఎన్నికలు పెట్టలేదా? స్థానిక సంస్థల యొక్క వ్యవస్థ ఏదయితే వుందో అది వివరణాత్మకంగా మన భారత సం-విధానములో ఒక అంతర్భాగంగా వుండేతప్ప, మన స్థానిక సంస్థలకు ఎటువంటి భవిష్యత్తు లేదు. ఎందుకంటే అయా రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల, కరుణాకటాక్ష పీక్షణాలపై ఆధారపడవలసిన అవసరము ఏర్పడుతున్నది. అలా పుండకుండా మన రాజ్యాంగములోనే ఏదోఒక స్థూలమైన పథకాన్ని ఏర్పాటు చేయవలసిన అవసర ముంది. అపుడు, 5 ఏండ్లలోపల ఎన్నికలు జరపాలా? లేక 5 ఏండ్ల లోపలనే ఈ పంచాయితీ బాడీస్‌ను సూపర్‌సీడ్ చేయాలా ఇటువంటి సమస్యలన్ని ఉత్పన్నము కాకుండా పోతున్నవి. ఎన్నికలు జరిపారు. ఎన్నికలలో ఏమి జరిగింది? పార్టీరహిత పద్ధతిని ప్రవేశపెట్టారు. మీ పంచాయితీ ఎన్నిక ప్రక్రియ పరోక్షంగా వున్నపుడు అది వాంఛనీయమా? పార్టీ ప్రమేయం లేనందువల్ల పంచాయితీ ఎన్నికలలో డబ్బు ప్రమేయం, కులం ప్రభావాన్ని మనము చూచాము. అయితే ఎన్నికల ఫలితాలలో మనమేమి చూచాము? 180 మంది ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యులు నిలబెట్టిన అభ్యర్థులు చిత్తుగా ఓడారు.

SRI M. SRINIVASA RAO : Point of order, Sir. Is this not a wild allegation against Legislators who are equally colleagues with him ? Where is the proof that so many Legislators have put so much amount and defeated ? Without doing that is it proper on his part to cast aspersions ? He said all Congress Legislators. Equally we are the Members of the House.

MR. DEPUTY SPEAKER : There is no point of order in this.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :- ఇందులో యాన్‌పర్సన్స్ ఏమీ లేవే ? ఇది రాజకీయములోవున్న భాష.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఈ ప్రక్క-వారు కూడా అదేవిధంగా, ఇతరులను మాట్లాడితే, మీరు కూడా మరోవిధంగా అనుకుంటారు కదా. కాబట్టి అలజడి చెందవలసిన అవసరము లేదు.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :- ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యులచేత జిల్లావారిగా

ఖడిన అభ్యర్థులు ఎంత చిత్తుగా, ఏరకంగా ఓడిపోయారో చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను.

శ్రీ డి. సురేంద్రరావు :- శాసన సభ్యులను అవమాన పరచడం సబబు కాదు. ఎవరి అంతస్తుకు తగ్గట్లుగా వారు గెలిచారు. ఎవరి శక్తిసామర్థ్యాలప్రకారం వారు గెలిచి వచ్చారు. అపోజిషన్ వారు ఎక్కడ ఓడిపోయినా మేము అనలేదే? దమ్మున్నవారు గెలిచారు.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి :- గెలిచిన వారంతా ఇందిరా కాంగ్రెసు వారేనని వారంటున్నారు.

శ్రీ డి. సురేంద్రరావు :- చేతనైతే వచ్చే ఎన్నికలలో గెలవమనండి.

MR. DEPUTY SPEAKER :- By such insinuations you cannot do anything here. You give some concrete suggestions to the Government.

SRI S. JAIPAL REDDY :- I will have to put congrete suggestion in the political perspective that obtains in the State. Nobody can make any concrete suggestion in the political and social vaccum. We cannot talk in the abstract.

ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత, ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యుల యొక్క వత్తిడి మీద, ఈ ప్రభుత్వము, పంచాయితీ సంస్థలను నీరు గార్చేలా చేయాలనిచెప్పి, కుట్ర చేస్తూ వచ్చింది. ఈ పంచాయితీ రాజ్ చట్టము పెట్టినపుడు, సమితి స్థాయిలో సమితి సభలో సంఘము కావాలనే ఆలోచన ఎవరికీ తట్టలేదు. ఎన్నికల ఫలితాలు రాగానే ఇందిరా కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశము కాగానే, బ్రెయిన్ వేవ్ వచ్చింది. సమితి కన్‌సల్టేటివ్ కమిటి వచ్చింది. ఎం. ఎల్. ఎ. శాసన సభలో నిర్వహించేందుకు ఎంతయినా పాత్ర వుంది. వారి పి. కి కూడా అంతే.

Why do the M. L. As want to trek on the toes of the Samithi Presidents, I want to ask.

జిల్లా స్థాయిలో జిల్లా ప్లానింగ్ బోర్డుకు హైదరాబాదు నుండి మంత్రి వచ్చి అధ్యక్షులుగా వుంటారు. కేంద్రము మీరే ఒక మంత్రి వచ్చి, ఈ మూడో మంత్రిపైన అయన ఒక ప్రణాళికా సంఘములో అధ్యక్షులుగా వుంటే మీరు ఎలా భావిస్తారు? మీరు ఏలా అధికారం రియోక్డ్ అవుతారు? అదేవిధంగా సమితి స్థాయిలో కూడా అధికారులు రియోక్ అవుతారు అని మనవి చేస్తున్నాను.

ఈనాడు మన పంచాయతీ సంస్థలలో అధ్యక్ష తరహా పద్ధతి ఉంది. దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ ఉన్నది. మనము ఏ చట్టాన్ని ఏర్పరచుకొన్నప్పటికి సమితి అధ్యక్షులతోపాటు సమితిలో అధ్యక్షుల పాత్రకూడా ముఖ్యంగా ఏ విధంగా నిర్వహించాలి అనేది చూడాలి. ప్రత్యేకంగా వారి విధి నిర్వహణ గురించి యీ చట్టం మార్చడం జరిగింది. నేను యీ విషయంలో చెప్పేది ఏమిటంటే సమితి అధ్యక్షులు కూడా దేవతలు కారాదు. నేను హేతువాదిని, మానవతా వాదిని. ఏ ఎం.ఎల్.ఏ గాని, ఏ మంత్రి గాని, ఏ సమితి అధ్యక్షుడు గాని ఎవరూ కూడా దేవతలు కారదు. వారందరూ వ్యవస్థపరంగానే ఉండాలి. అటువంటి పరిస్థితులలో గవర్నమెంటు సమితి ప్రెసిడెంటు పైన ఏమైనా చెక్ పెట్టవలసి వచ్చినపుడు

You must evolve and develop a system of built-in institutional checks ? Are you doing that ? You are all the time perceiving the problem in the perspective contradiction or conflict of polarity between Samithi President and M.L.A. Whe don't you develop a system of internal checks and counter-checks? Why don't you involve the Standing Committee Chairman as a part of the Cabinet system at the Panchayati Samithi level ? Why don't you introduce an element of Pariliamantary system into our Panchayati-raj bodies ?

అలా చేసినట్లయితే యీ యిబ్బంది ఉండదు. కాని మన శాసన సభ్యులకు సర్‌పంచ్‌ల పైన ఏ అధికారము లేదు. ఇపుడు కొన్ని అధికారాలు కలుగజేసి మొత్తం పంచాయతీరాజ్ పైన ఏ అధికారము లేదు. ఇపుడు కొన్ని అధికారాలు కలుగజేసి మొత్తం పంచాయతీరాజ్ పైన ఏవగింపు పెంచుతున్నారు. ఈ సభలోనే యతిరాజా రావు గారు పంచాయతీ సమితుల ఛాంబర్‌కు చైర్‌మెన్‌గా ఉన్నపుడు ఒక సిద్ధాంతం చెప్పారు. కాని తన సమితిలో తన ప్రసిడెంటు ఓడిపోగానే ఆయన యీ ప్రసిడెంట్లు పాత్ర పంచాయతీ సమితులలో ఓడిపోయారు కాబట్టి వారికి విధులు ఏమీ లేకుండా చేస్తున్నారు. You are trying to sabotage these institutions by starving them of funds. This starving is a part of the process of sabotage of the institutions.

ఇపుడు యీ పంచాయతీరాజ్ వ్యవస్థమీద నరశింహం నివేదికలు ఉన్నాయి. బల్వంత్‌రాయ్ మెహతా, ఆస్వంతరాయ్ మెహతా కమిటి రిపోర్టులు కూడా చాలా ఉన్నాయి. అందులో యీ పంచాయతీరాజ్ వ్యవస్థను ఏ విధంగా చేయాలి, అనేది కొన్ని మౌళికమైన విప్లవాత్మకమైన సలహాలు ఉన్నాయి, ఉదాహరణకు యీ ల్యాండు రెవెన్యూ అనేది గవర్నమెంటుకు వచ్చేది పెద్ద మొత్తము కాదు. ఆ రెవెన్యూను పంచాయతీ

సమితులకు, గ్రామ పంచాయతీలకు అప్పచెప్పవచ్చును. ఇపుడు సర్‌పంచులు బాండెడ్ లేబర్‌గా తయారు అయినారు. ఇపుడు గ్రామాలలో మంచినీరు లేకపోయినా, కరెంటు, బల్బు లేకపోయినా వారినే అడుగుతున్నారు. ఈ సమితి ప్రెసిడెంట్లకు చారా విధులు ఉన్నాయి కాని నిధులు లేవు. దానిగురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ నీటి సరఫరా కొరకు కొంత బడ్జటు పెంచాలి. మన రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు తీవ్రంగానే కాకుండా అతి భయంకరంగా తయారు అయినాయి. ఈ సమస్య యింకా సంక్లిష్టము. సంక్షోభముగా ఉన్న పరిస్థితులలో యీ మంచినీటి సరఫరాకు ప్రభుత్వం యిచ్చిన డబ్బు ఎంతవరకూ సరిపోతుంది. గ్రామాలలో వాటర్ సప్లయి స్కీములు తయారు చేసిన లిస్టు ప్రభుత్వం దగ్గర ఉన్నవి. 1,2,3 తరగతులుగా విభజించి అదేశాలు వెళ్లిన తరువాత అని శాస్త్రీయంగా జరగాలి. అవి ఎంత శాస్త్రీయంగా జరుగుతున్నాయో 18 సంవత్సరాల ఎం.ఎల్.ఏ అనుభవంలో నాకు తెలుసు. ఏవో ఎం.ఎల్.ఏ చెప్పిన గ్రామాలు ఆ లిస్టులో వేయడం జరుగుతుంది. కాబట్టి యిపుడు గవర్నమెంటువద్ద లిస్టును పరిక్కకు పెట్టి సైంటిఫిక్‌గా ఆలోచన చేసి ప్రోబ్లమ్ విలేజెస్ లిస్టు తయారు చేయాలి. Why did't you get a list of problem villages ptepared on the basis of set scientific objective criteria ? That is the question, I am posing to you.

ఇక మైనర్ ఇరిగేషన్ విషయం తీసుకుంటే యీ సభలోనే యీ ప్రభుత్వం ఒక ఎస్యూరెన్సు యిచ్చింది. తెలంగాణాలో మాత్రం 100 ఏకరాలు అతాకట్టు ఉన్న మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌ను తీసుకొని ఒక యార్డ్ స్టిక్‌గా పెట్టారు. ఆంధ్రలో అయితే అది 200 ఎకరాలు ఉంది. కాని ఆంధ్ర యార్డ్‌స్టిక్‌ను తెలంగాణాకు వర్తింపచేయడానికి చట్టం తీసుకొని వచ్చినపుడు తెలంగాణా యార్డ్‌స్టిక్ ఆఫ్ మైనర్ రిసోర్‌సెస్ 100 ఎకరాలు తీసుకొని ఆంధ్రలో కూడా దానిని వర్తింపచేయాలని చెప్పినపుడు ఆ ప్రకారంగా చేయడానికి అంగీకరించి మంత్రిగారు యిక్కడ ఎస్యూరెన్సు యిచ్చారు. కాని ఆర్డర్సు మాత్రం యివ్వలేదు. మైనర్ ఇరిగేషన్‌లో కొన్ని సోర్సెస్ ఈ మైనర్ యిరిగేషన్స్ నిర్మించడానికి గాను పంచాయతీలకు డబ్బు కావాలి. కాని 18 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే 185 లక్షల రూపాయలు యిస్తే వాటిని ఎట్లాగు నిర్వహించగలరో చెప్పలేదు. వాటర్ రిసోర్సు చేయడానికి గాను రాష్ట్రం మొత్తంమీద 20 లక్షల రూపాయలు కేటాయింపు పెట్టారు.

Why I am indicating these figures is, am trying to show that by such paltry allotments, you are trying to starve these institu-

tions. You are deliberately doing in to sabotage these institutions,

రోడ్సు విషయంలో తీసుకుంటే గ్రామాలలో మొత్తం పక్కా రోడ్లు 15 వందల జనాభా గలవి వేయాలంటే 6వ ప్రణాళిక పరిహారంగా కనీసం 808 కోట్లు రూపాయలు కావాలి కొత్త రోడ్లు వేయడానికి ఎక్కువ పెట్టారా అంటే అదీ లేదు. ప్లానులో 15 కోట్ల రూపాయలు ఉంటే యీ సంవత్సరం కేవలం 2 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. 808 కోట్ల రూపాయలు కావాలని అంచనా వేస్తే యీ పంచాయితే సంస్థలు రోడ్ల కొరకు అంచనా వేస్తే కేవలం 15 కోట్లు మాత్రమే 6వ పంచవర్ష పరిణాళికలో పెట్టారు. ఇపుడు ఎన్.ఆర్ ఇ.పి. పోగ్రాము క్రింద యీ రోడ్లు వేస్తామంటారు. ఈ ఎన్.ఆర్ ఇ.పి. సంస్థ విషయంలో ఒక ఆవాస్తవమైన విషయం ఉంది. ఆసలు ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాము ఐదులుగా పచ్చినది కాదు. ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాము జనతా పరిభుత్వం పెట్టింది. ఆ పోగ్రాము పరికారం గా 100 కోట్ల రూపాయలు మన రాష్ట్రంలో ఖర్చుపెట్టబడింది. ఈ ఎన్. ఆర్. ఇ.పి., మరియు ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రామ్స్ రెండింటిలోనూ కూడా ప్రత్యేకమైన, మౌళిక మైన తారతమ్యం ఉంది, ఈ ఫుడ్ ఫర్ వర్క్ పోగ్రాము క్రింద 100 పెర్సంటు కంటిబ్యూషన్ used to be made by the Central Government. It was over and above the plan outlay.

జనతా పరిభుత్వం యీ పధకాన్ని పరివేశపెట్టింది. దానిని కొనసాగించే సుహృద్భావం యీ పరిభుత్వానికి లేదు. దానిని పూర్తిగా మార్చడానికి గాను నైతిక శక్తి యీ పరిభుత్వానికి లేదు.

I am warning this Government against repeating untruthful and obnoxious things to say that N R. E. P. is the substitute for Food for Work Programme. I think the Finance and Planning Minister will certainly appreciate that it is not a substitute, though he will not agree with me.

అధ్యక్ష, ఎన్. ఆర్. ఇ.పి క్రింద కేంద్రప్రభుత్వం కేవలం 50 పర్సెంట్ మాత్రమే యిస్తున్నది. ఈ 50 పర్సెంట్ కూడా మన ప్లాన్ ఫండ్సులో అంతర్భాగం. కాబట్టి, ఆనలు దీనిక్రింద అధనంగా మనకు నిధులు వస్తాయని చెప్పే దుస్సాహం మన ప్రణాళికా మంత్రిగారికి వున్నదని నేను వూహించలేకపోతున్నాను కాబట్టి, మీరు యీ అవాస్తవిక విషయాన్ని ప్రచారంలోకి తీసుకురావద్దని చెబుతున్నాను, ఇంక, పథకాయతీరాజ్ విషయంలో

To put in the words of Alexander Pope, you are adopting a strange approach. You are suffering from strict personality. you are willing to wound I am quoting Alexander Pope.

సమితి లఫికారాలను కఱిళించాలని మీ మనసు నిండా విషం వుంది. కాని ధైర్యం చాలదు. కాబట్టి యీ పంచాయత్‌రాజ్ వ్యవస్థను త్రిశంకుస్వర్గంగా వుంచారు. అలాగ్రాపం చలన, దాని ఫలితం ఎలా వుంటుందో రేపు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తేలుచుంపని నేను మనవిజేస్తున్నాను.

ఇంక, గృహ నిర్మాణం విషయం. ఈ సమస్య ఎంత పెద్దదో ఇంతవరకూ ఎవరూ గమనిచడం లేదు.

There are no plan projections. No survey has been made. The problem has never been quantified. There is need to conduct survey to quantify this problem. The problem is too gigantic.

అధ్యక్షా, మొదట ఇంచికి 4(౮ రు'లు యిచ్చేవారు, మా పర్తిపక్షాల పోరాట ఫలితంగా, మేము 2 వేల రు.లు అడిగితే, కాదని బేరంచేసి, వెయ్యి రూపాయలకు ఒప్పుకున్నారు. '81-82 లో మీ టార్గెట్ 2 లక్షల 2 వేల ఇళ్ల నిర్మించడం.'

This is August 1982. Till now the target is only Rs. 1.66 lakhs.

'82 ఆగస్టు మీరు సాధించిన రు 1.66 లక్షలు, మీకిచ్చిన కొద్ది డబ్బు మీరు ఎందుకని వాడుకోలేదు ? మీ పాధకబ్బాకాలు ఏమిటి ? మంత్రిగారు వివరించాలి. మనకు ఒక గ్రహాలప్పుంది - అది కుంభకోణాల కల్ప, మొదట ఒక కుంభకోణం గురించి చెబుతాను. అదేమంటే-ఇటీవల మన ఎ.పి.హూసింగ్ బోర్డు పారు ఘటకేసర్ అవతల-పోచారం అనే గ్రామంలో-1400 ఎకరాల సేకరించాలనినిర్ణయించారు, కాని, హైదరాబాద్ అర్బన్ ఎగ్లామొరేషన్‌కు చాలా దూరంగా

I don't think demand can be generated in that area.

సేకరించే ముందు సర్వే చెయ్యలేదు. ఇప్పుడు సర్వేచేస్తే ఏమి తెలింది ? అందులో టురర్స్ ఏరియా-హిల్లీ ఏరియా-

అధ్యక్ష, రెవిన్యూ డిపార్టుమెంటుతో సంబంధం లేకుండా, పర్తిపక్షంతో సంప్రదించకుండా, నార్మల్ ఎక్విజిషన్ ప్రొసీజరును ఏ మాత్రం పాటించకుండా ఎకరానికి 25 వేల రు. లుగా నిర్ణయం తీసుకోవడమేగాక, 80 లక్షల రు. లు పేమెంట్

చెయ్యడం కూడా జరిగింది. ఈ 25 వేల రు, లు ఎవరానికి - ఇవి రైతులకు చెందుతుందా? అంటే అదికాదు, అట్లా జరగలేదు, మన రాష్ట్రంలో యీ మధ్య దళారీలు లేకుండా, బ్రోకర్సులేకుండా ఏమీ జరగదు.

Attorney holders were there in the picture. A. Pratapa Reddy, Sarpanch of Chankacharla village, Vijayakumar, Krishnamachari are among the Power of Attorney Holders.

చెక్కుద్వారా 80 లక్షల పేమెంట్ జరిగింది. నేను సభాముఖంగా ఛాలెంజ్ చేసి యీ విషయం చెబుతున్నాను ఎవరానికి 18 వేల రు. లు మాత్రమే ఒప్పందం చేసుకున్నారు. అంటే యీ 1400 ఎకరాలు ఎక్వయిర్ చేస్తే 8 కోట్ల 10 లక్షల రు.ల పేమెంట్ జరుగుతుంది, దీనిలో ఒక కోటి 50 లక్షలు యీ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరుకు, హౌసింగ్ బోర్డు అధినేతలు - ప్రభుత్వ స్థాయిలో ఏ పెద్దలు వున్నారో నాకు తెలియదు - వారి మధ్య పంచబడుతుంది అని నేను ఘంటాపథంగా మనవి చేస్తున్నాను. ఎవరిచ్చారీ పెత్తనం హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌కు? ఎవరిచ్చారీ పెత్తనం హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీరుకి? 80 లక్షల రు లు పేమెంట్ ప్రభుత్వ అమోదం లేకుండా ఎలా జరిగింది? అని నేను ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా. ఇది పెద్ద కుంభకోణం, నేను మళ్ళీ చెప్పక్కర్లేదు-ఇందులో టుధర్స్ ఆఫీది ఏరియా హిల్లీ ఏరియా, ఐప్పుడు అక్కడ ఇళ్ళు ఎలా కడతారు? అని అడిగితే, బంజారాహిల్స్‌లో కట్టడం లేదా? అని అనవచ్చు. అక్కడ ఎట్టిక వారు కోటీశ్వరులు, అహిల్లీ ఏరియాను వారు ఎక్స్‌లెంట్ బాక్‌డ్రాప్‌గా చేసుకున్నారు. ఆ కోటీశ్వరులు, ఉన్నాధికారులు, దానికి. హౌసింగ్ బోర్డు హౌసెస్ కార్యసమానికి తేడా లేదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. హైదరాబాద్ నగరానికి పడ మైళ్ళు ఆంతల ఎవరు రఈ భూమి తీసుకోడానికి అధికారం ఇచ్చారు? హౌసింగు బోర్డు వివిధ జిల్లాలలో 25 కోట్ల రూపాయల పనులకై చెండర్లు కాల్ ఫర్ చేయబడ్డాయి 25 కోట్ల రూపాయల పనులకు చెండర్లు పిలుపుకి ముందు వాటి నిధుల గురించి పరిశీలన జరిగిందా అని ఆడుగుతున్నాను. హౌసింగ్ కార్పొరేషను ఢిల్లీ నుంచి మనకు సాలీన సగటున రు 10 కోట్ల కంటె ఎక్కువ ఏచ్చే అవకాశం లేదు. అటు పంటప్పుడు 25 కోట్ల రూపాయిల గృహ నిర్మాణం పనులకు ఎటా చెండర్లు పిలువ బడ్డాయి? నోట్లో మన హౌసింగ్ బోర్డుకు 100 కోట్ల పథకాలు ఉన్నాయి. అటువంటప్పుడు హౌసింగ్ బోర్డుకు పుల్‌టైమ్ చీఫ్ ఇంజనీరు లేడే? ఎంత అన్యాయం?

You need a control system for incurring the expenditure.

ఇ. వి. రామిరెడ్డి గారి రిపోర్టు ద్వారా వారి గృహ నిర్మాణ పద్ధతి,

నాణ్యత ఎట్లా ఉందో మనం చూచాము. కూకట్‌పల్లిలో వారు ఎట్లా ఎలాట్‌మెంటు చేస్తున్నారో మనం చూచాము. గోల అయిన తరువాత ప్రభుత్వం ఆపివేయ వలసి వచ్చింది. ఇటీవల డిస్క్రిషనరీ కోటా క్రింద ఇండ్లు ఎవరికి ఇచ్చారు? మంత్రుల చుట్టాలకు శాసన సభ్యుల చుట్టాలకు పెద్ద అధికారులకు ఇచ్చారు. ఈ సభలో సవాలైన తరువాత ఎలాట్‌మెంటు రద్దు చేసారు. కాని 40 మంది మంత్రుల కూర్చుని విస్తృత మంత్రి పర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసారు డిస్క్రిషనరీ కోటా ఉండాలి అని.

I can understand if it is for M. L. As., Ministers, Officials, Reporters, Industrial workers or Rickshaw pullers. But I cannot understand the sweeping powers at the disposing of

మీరు ఇంతవరకు డిస్క్రిషనరీ కోటా ఎట్లా ఉపయోగించబడిందో చూచారు. ఎందుకు విధాన పూర్వకంగా డిస్క్రిషనరీ కోటా పెట్టదలచుకున్నారు? దానిని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాను. రద్దు చేయకపోతే దీని వెనుక పాలిటిక్సు ఉన్నాయని చెప్పవలసిన అవసరం ఉంది. లేబరు గురించి—మనం ఘనమైన నినాదాలు ఇచ్చాం.

Workers participation in the management. I am asking the Government what is the iustrumentality by which you want to ensure the participation of works in the management of industries I Do you have legislative part? Why don't you come*

మన సభ సంవత్సరానికి కనీసం 10 రోజులు కూర్చోవాలి. 60 రోజులు మాత్రం కూర్చుంటున్నది. శాసన సభలో సమయం లేదుకనుక మేము ఈ శాసనం తీసుకురాలేదు అంటున్నారు. ఏక్కువ రోజులు కూర్చోవచ్చు. ఎందుకు కూర్చోడం లేదు?

with a legislation?

I demand legislation to enable and ensure participation of industrial workers in the factory management.

నేను కార్మిక నాయకుణ్ణి కాదు. ఆర్గనైజర్ సెక్రరు కనుక నా సహాయాన్ని అర్థిస్తారని నేను అనుకోడం లేదు. నేను అందులోనికి పోదలచుకోలేదు. అయితే ఈసందర్భంలో మాట్లాడేటప్పుడు

There is no provision in the present labour law by which you can compel the management to come to negotiations

లేబరు కమీషనరు ఒక మేనేజిమెంటు వారిని పిలిస్తే వారు రాకపోతే లేబరు కమీషనరు ఏమీ చేయడానికి లేదు.

Why don't you strengthen your own labour lagislation?

నిరుద్యోగం గురించి-1979లో ఇందిరా కాంగ్రెసు మన రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చింది. అప్పుడు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో 9 లక్ష మంది ఉండే వారు రిజిష్టర్లలో. 1982లో నాలుగు సంవత్సరాలైన తరువాత 16 లక్షలైనది.

It is a very grand achievement.

శ్రీ పి. శ్రీరామమూర్తి :- దేశంలో చదువుకున్న వారి సంఖ్య ఎక్కువ అవుతున్నది. అందువల్ల పెచ్చు అయినది.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి :- ఎక్కడ ఫాక్టరీలున్నాయో అక్కడ కొంత న్యాయం జరుగుతుంది.

Beedi workers in unorganised sector.

మహబూబ్‌నగర్ జిల్లాలో, మంత్రిగారు చెప్పారు, మేనేజిమెంటు వారు-వారి మిత్రులే అనుకోండి—

They are great friends. That shows the harmony between the labour and the management in our State.

25 సంవత్సరాలనుంచి బీడీ కార్మికుడుగా ఉన్న వానిపేరు ఆ బీడీ ఫాక్టరీలో ఒక్కరి పేరుకూడా నమోదు కాలేదు. బెనిఫిట్సు విషయం తరువాత విషయం.

But let there be steps to ensure registration of those who are working in the industry.

ఇనస్పెక్టర్లను పెట్టాం అంటారు.

Inspector after inspector inspects.

వీరందరికి వారు మామూళ్ళు ఇస్తారు, పంపిస్తారు.

Another Inspector should be there to inspect the inspectors. Law is weak. The department's inefficiency is enhanced by corruptibility. How do we do justice ?

విశాఖపట్టణం స్టీలు ప్లాంటు గురించి చెప్పదలచుకోలేదు. 25 వేల ఎకరాలు సేకరిస్తున్నారు. 25 వేల ఎకరాలు స్టీలు ప్లాంటుకు అవసరమా? అవసరమైతే దానికై

ఎన్నో త్యాగాలు చేసాము కనుక 50 వేల ఎకరాలైనా సేకరించండి. కాని యూరపు వంటి దేశాల్లో 400 ఎకరాలలో కూడా స్టీలు ప్లాంట్సు ఉన్నాయని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణంలో 12 వేల ఎకరాలు సేకరిస్తే సరిపోతుంది. 25 వేల ఎకరాలు అవసర మని ఏ లెక్కల ద్వారా తేల్చారో నాకు తెలియదు. దీనిని సమీక్షించాలని కోరు తున్నాను. సివిల్‌సప్లయిస్‌కు వెంకటస్వామి గారు ఇక్కడ లేరు, లేబరు మంత్రి వెంకటస్వామి గారు ఇక్కడ లేరు. హౌసింగు మంత్రి శేషశయనారెడ్డి గారు ఇక్కడ లేరు.

Since I know the responsibility I do perform the duty.

SMT. B. SAROJINI PULLA REDDY : I am taking notes.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- సివిల్ సప్లయిస్ గురించి 80106 ఫెయిర్ ప్రైస్ షాపులు పెట్టాం అన్నారు. మొత్తం రాష్ట్రంలో. అంటే డీలర్లను నియమించారు. అక్కడ పంచేది ఏమిటని అడుగుతున్నాను. మీ లెక్కల ప్రకారమే గత సంవత్సరం 4 లక్షల టన్నుల బియ్యం మాత్రమే పంచారు. అంటే నగటున ఒక ఫెయిర్ ప్రైస్ షాపుకు సాలీనా 18 టన్నులు మాత్రమే పంచుతున్నారు.

Can it be called the pubiic distribution system ? Whom are you trying to deceive ?

ఎదో కార్పరేషను పెట్టారట. దాని ద్వారా బియ్యం, ఇతర అవసర వస్తు వులు గుమ్మం వద్దకు తెచ్చి సప్లయి చేస్తాం అన్నారు. ఇంతవరకు చూడలేదు. ఇక ముందు వస్తే, సంతోషం, చూద్దాం. ఇప్పుడు వెంకటస్వామి గారు లేరు, ఆ నాటి ముఖ్యమంత్రి అంజయ్య గారు లేరు, ఇప్పుడు ముఖ్య మంత్రి భవనం గారు లేరు. హోటలు రేట్సు కంట్రోలు ఆర్డరు పైన ఎన్నో వివాదాలు చెలరేగాయనే విషయం ఈ ప్రభుత్వం ఎట్లా విస్మరించింది ?

దాన్ని గురించి మాట్లాడటమే లేదు.

12.30 p.m

I would like to pose only one question. Whether this is in force and if so, what are the steps you have taken to ensure stringent implementation of this order ?

మేనేజిమెంటుతో కుమ్మక్కయి ఈ ఆర్డరును రద్దు చేయకుండా, అమలు చేయకుండా, త్రిశంకుస్వర్గములో వేయడంజరిగింది. రెమ్యునరేటివ్‌ప్రైసెస్. అదనంగా రు. 10/లు యిచ్చాను అన్నారు వెంకటస్వామిగారు. ఈ 10 రూపాయలు గత సంవత్సరం కాదు, అంతకుముందు సంవత్సరం యిచ్చారు. తరువాత ఏమి చేస్తే

న్నారు ? కేంద్రప్రభుత్వం యివ్వవద్దు అంటున్నదంటూన్నారు. ఎన్నికలు వచ్చే టప్పటికి కేంద్రములో ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం వుంది, రాష్ట్రములో కూడ కాంగ్రెస్ ప్రభుత్వం వుంటే లాభము ఆని చెబుతారు. కేంద్రప్రభుత్వం ఏది చెబితే ఆది చేయడం కాదు. రైతులకు అన్యాయంచేస్తున్నారు.

This is an anti-farmer Government.

శ్రీ ఎల్. ఆంజనేయులు :- జనతా ప్రభుత్వం వున్నపుడు రైతులకు ఏమి చేశారు ?

శ్రీ ఎస్. జెపాల్ రెడ్డి :- యూరియా బస్తా రేటు 105. నుంచి 75 రూపాయలకు తగ్గించాం. కాంగ్రెసుపార్టీ ప్రభుత్వం రాగానే 125 రూపాయలైనది. స్టేటు లెవెల్ ఫుడ్ అడ్వైజరీ కమిటీలో కేవలం అధికారులే వున్నారు. కొందరు నాన్ అఫీషియల్స్ అవసరం. వెంకటస్వామిగారు, అధికారులు కూర్చొని మాట్లాడుకొంటే సరిపోతుందా? మమ్ములను కూడ మాట్లాడనివ్వండి. జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో, తాలూకా స్థాయిలో ఫుడ్ అడ్వైజరీ కమిటీలను అన్ని పార్టీలతో కూడినవి వేశామంటున్నారు. ఇది సత్యదూరము కొన్ని తాలూకాల్లోవేశారు. కొన్ని తాలూకా లలో వేయలేదు. మేము హైద్రాబాదులో కూర్చొని మా పార్టీ యూనిట్స్‌లో ఎవరు వున్నారో వారిని నామనేట్ చేయడం సాధ్యంకాదు. మా పార్టీటిల్లా అధ్యక్షులను సంప్రదించమని వారి పేర్లు యిచ్చాం. ఎ వి.సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఏర్పించింది. ఆది పిల్లలను పుట్టిస్తున్నది.

Parkinson's law will coma into operation.

ఎ.పి. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఒక పిల్ల కార్పొరేషన్ కాదు. ఎ పి. స్టేటు ఎసెన్షియల్ కమొడిటీస్ కార్పొరేషన్ ఆని యిటీవల మరొకటి వచ్చింది. రైస్ మిల్లర్స్ ఇండస్ట్రియల్ మోడరనైజేషన్ రీనెర్చి డెవలప్‌మెంటు సెంటర్ ఆని కొత్తది వచ్చింది ఆది సరిపోధని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ కన్‌స్యూమర్ స్టడీస్ ఆని ఇంకొకటి వచ్చింది. ఇది ఎందుకు అధ్యక్షా కార్పొరేషన్ అవసరమనుకొంటున్నాం. అంతా ఎఫ్.సి.ఐ కి అప్పగించినతరువాత

You must wind up this. They have no role to play. There is mushroom growth of these corporations.

Then, Sir, in regard to Urban Development.

అర్బన్ డెవలప్‌మెంటు. మన హైదరాబాదు సిటీకి భాగ్యనగరమని పేరు. పెరుగుతూ పోతున్నది. బ్రహ్మరాక్షసిగా తయారైనది.

One finds that there is method-less development. Hyderabad City is an ugly giant.

దానికి రూపము, డైరెక్షన్, ప్లానింగ్ ఏమైనా వున్నదా ?

There are no ring-roads.

సిటీలో ఎక్కడపడితే అక్కడ మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్, థియేటర్స్ ముఖ్యమైన సెంటర్స్‌లో. డజన్ థియేటర్స్.

May I tell you, Sir, that behind any Theatre or Multi-storyed-building, there is hush of money.

బాధ్యతాయుతముగా ఆరోపిస్తున్నాను. గత 4 సంవత్సరాలలో ఈ బిల్డింగ్స్ పెర్మిషన్ పేరిట రు. 2 కోట్లు వసూలు చేయబడింది.

I am not charging against any individual. I do not want to provoke anybody.

SMT. B. SAROJINI PULLA REDDY : It is unfair, Sir...

SRI S. JAIPAL REDDY : I am fair to the fair lady. If an enquiry is held, every thing would be known. Let there be a House Committee to inquire into these things. I can prove. I know the parties of Theatres and buildings.

అర్ధంపర్ధం లేకుండా, ప్లానుకు సంబంధం లేకుండా పెర్మిషన్ యిస్తే ఎట్లా? రోడ్స్ వైడెన్ చేశారు. అర్జునరావుగారు వచ్చారు. చాల మంచి ఆఫీసర్.

Any good officer need to be complemented. He did wonderful job. This wonderful job can be undone by few more unauthorised permissions for construction of Multi-storyed buildings and theatres.

ట్రాఫిక్ పెరిగినదృష్ట్యా చేశారు. కాని బిల్డింగ్స్‌కి పెర్మిషన్ యిస్తున్నారు.

Urban Development Authority is a good thing provided it have good planning.

విజయవాడలో ఏమి చేశారు? ఎవరైతే మేయరు కావాలని కోరుకొని మోర వైఫల్యం చెందారో వారు అమరావతి సీమ డెవలప్‌మెంటు అథారిటీకి చైర్మన్.

A Corporator has become the Chairman of the Amaravathi Development Authority.

విజయవాడలోను, విశాఖపట్నంలోను ప్రతిపక్షాలు పాలిస్తున్నాయని చెప్పి అన్నిరకాల అవరోధాలు, ప్రతిబంధకాలను సృష్టిస్తున్నారు. ఇటీవల ఒకకుట్ర జరిగింది. విశాఖ పట్టణములో మేయరు ఎన్. ఎస్. ఎన్. రెడ్డిగారిని తొలగించాలి అంటే ఏమి చేయాలి ?ఎం. ఎల్. ఏలు, రాజ్యసభ, లోక్‌సభ మంబర్స్ అందరికి ఓటుహక్కు కల్పించాలని కుట్ర జరుగుతున్నది. ఆలాంటి ఆలోచన లేదని మంత్రిగారు చెబితే చాల సంతోషిస్తాను. జవాబులో చెప్పాలని కోరుతున్నాను.

Mayor is a Tituler figure head.

ఇప్పుడది నామమాత్రంగా వుంచడం అనేది అన్యాయం.

Time is changed.

మునిసిపల్ చైర్‌మన్‌కు వుండే అధికారాలు మేయర్‌కు ఇవ్వడం లేదు. విజయవాడ, వైజాగ్‌లలో మీరు అధికారంలోకి వస్తే ఇచ్చేవారేమో. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు ఎందుకు జరపడం లేదు ? కమ్యూనల్ హార్మోనియం ఎప్పుడూవుంటుంది. మీరు ఎన్నికలు జరిపితే మీరు చిత్తుగా ఓడిపోతారు.

Let the elections be conducted in Hyderabad Municipal Corporation. You are going to be defeated.

శ్రీమతి బి సరోజని పుల్లారెడ్డి :—మీరు ఎవరినైనా గవిస్తే అది మీకే తగులుతుంది.

SRI S. JAIPAL REDDY : You are just advancing the dates. You are not holding the elections.

అధ్యక్షా, మూడు ఏళ్ళ వ్యవసాయక రాష్ట్రం. వది సంవత్సరాలలో పారిశ్రామికంగా కొంత అభివృద్ధి చేశాము. 1971 నుండి 81 వరకూ అర్బన్ పాపులేషన్ 48 పర్సంటు పెరిగింది. అర్బన్ డెవలప్‌మెన్ ఏమిటి, టౌన్ ప్లానింగ్ ఏమిటి అనేది పరిశీలించాలి. 87 మునిసిపాలిటీలో 20 మునిసిపాలిటీలకు మాత్రం మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. మిగిలిన వాటికి తయారు చేయవలసివుంది.

You are legging behind.

హైదరాబాదు సిటికి గత సంవత్సరం డ్రైనేజికి కోటి రూపాయలు పెట్టారు.

The whole amount is lapsed. Why it was lapsed ? when you need more money, why you allowed it to be lapsed ?

హైదరాబాదు సిటీలో ఏ డిపార్టుమెంటులో లేనిది మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్

లో పిర్ క్వాలిఫైడ్ టెండర్స్ సిస్టమ్ పెట్టారు. పది పనులు పెట్టి తొమ్మిదిమంది కంట్రాక్టర్లకు టెండర్స్ వేసే అవకాశమూ, హక్కు, అధికారామూ మీరు కల్పించారు,

In the in terests of the Government, you must extend the area of competition instead of narrowing down to 9 contractors.

పది పనులలో మూడు పనులు ఇచ్చారు.

All the 3 works are behind the Schedule.

ఈ పిర్ క్వాలిఫైడ్ టెండర్ సిస్టమ్ కొందరిని ఫ్లావర్ చేయటానికి పెట్టారు. దాని గురించి మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

ఆర్.సి.సి. పైప్సు రి జి.వో.ఎమ్.ఎన్.నెం 1020 క్రింద స్మాల్ స్కేల్ ఇండస్ట్రిస్‌కు ఇవ్వవలసిన దానిని ఇండియన్ హ్యూమ్ కంపెని వారు అలా ఇవ్వడం న్యాయం కాదని హైకోర్టుకు వెళితే పి.ఎ.చౌదరి జడ్జిగా వుండి అలాఆర్డర్ ఇచ్చే అధికారం వుందని తీర్పు ఇచ్చారు. దాని జి.వో.1020 కి భిన్నంగా

Rs. 8½ crores RCC Pipes work is sought to be entrusted to the Indian Hume Pipe Company belonging to Walchnd group. There are 80 small scale industries in the State of Andhra Pradesh and why do not distribute these Rs. 8½ crores work to them ? What is the vested interest you are having ? I do not allege any thing I will only pose a question.

I am giving a land grabbing incident. According to the report submitted to the Chief Minister and the Prime Minister, 11,000 acres of land in Hyderabad City has been grabbed by 8,000 persons. I would like to ask the Minister incharge as to whether the Minister could supply the list of 8,000 land grabbers ?

SMT. B. SAROJINI PULLA REDDY : How can I ? Where are they ?

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి :— 11000 ఎకరాలను తిరిగి తీసుకోటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయాలి. ఆ జాబితాను తయారు చేసి స్పెషల్ కోర్టుకు ఇవ్వాలి.

It is for you to find out the names. If you do not have any interest, we can have our own conclusions.

With these words, I take leave of you, Sir.

శ్రీ ఎమ్. శ్రీనివాసరావు (నాగర కర్నూలు) :— అధ్యక్షా, మన భారత దేశంలో పంచాయితి రాజ్ సంస్థలు చారిత్రాత్మకమైన సంస్థలుగా పరిగణించపడుతున్నాయి. ఈ సంస్థలుగా తీర్చిదిద్దవలసిన అవసరం వుంది. పంచాయితి సంస్థలు శాసనసభలకు, పార్లమెంటుకు సిరొధ సంస్థలుగా కాకుండా వాటికి వీటికి ఆవినాభావ సంబంధంవున్న సంస్థలుగా చూస్తూ ముందుకుపోతేనే మన కర్తవ్యం నెరవేర్చినట్లు అవుతుంది. జైపాల్‌రెడ్డిగారు అపోజిషన్ పార్టి లీడర్‌గా వున్నారు కనుక వారు ఏ విధంగా వైనా కాంగ్రెస్‌ను పార్టిలో చిచ్చు పెట్టి, విబేధాలు సృష్టించి శాసనసభ్యులకు, సమితి అధ్యక్షులకు మధ్య, సమితి అధ్యక్షులు, సర్‌పంచ్‌ల మధ్య కలతలు పెంచే పర్యటనం చేశారు. వాటిపల్ల ఉపయోగం వుండదని మనవిచేస్తున్నాను. ఇక యీ పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ పంచాయతీ సమితి అధ్యక్షుల, సర్పంచుల యొక్క ప్రతినిధుల సమావేశం చేసిన తరువాత కొన్ని ఏకగ్రీవమైనటు వంటి నిర్ణయాలు చేయబడినవి. ఈ సంస్థలను పటిష్టపరుచం చేయడానికి కొన్ని చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఒకటి, యీ సంవత్సరపు ఆర్థిక వనరులు ఎలా పెంచి ఏ శాఖలో నుండి ఏ నిధులు అందించాలి, ఏ సెస్సులు నిర్మించి వారి ఆర్థిక పరిస్థితిని బలపరచవలసిన అవసరం వుందో చూడాలి. కాబట్టి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు తగు చర్య తీసుకొని ఇప్పుడు వున్నటువంటి నిధులకంటే ఎక్కువ చేయాలి. రెండవది, ప్రతి పంచాయతి సమితిలో ఏడుగురిని హరిజన సర్పంచులను, ముగ్గురు గిరిజన సర్పంచులను పెట్టడం జరిగింది. వీరు విద్యావంతులుకారు. వీరు యీ సంస్థలను ఎలా నడపగలరో ఆలోచించండి. దయచేసి ప్రభుత్వం వైపునుండి పది మందికి ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించి మూడు పంచాయతీలకు ఒకరిని పెట్టి ఆ మీటింగులు నడిపించకపోతే ఆసంస్థలో కారోబార్ చెడిపోతుంది. మూడు పంచాయతీలకు ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఏపాయింటు చేస్తే వారికి న్యాయం చేసినవారము అవుతాం. ఆ సంస్థలు సక్రమంగా నడపడానికి వుపయోగపడుతవి. కాబట్టి ఆది చేయాలి. రూరల్ సానిటేషనుకు బడ్జెటులో 50 లక్షలు పెట్టారు. ఏ గ్రామానికి వెళ్లి చూచినా స్త్రీలు ప్రత్యేకంగా బయటకు పోతుంటే ఎంత ఆసహ్యంగా వుంటుందో ఆలోచించండి. దానికి పది కోట్లు పెట్టినా నష్టం లేదు. కాబట్టి పంచాయతి రాజ్ శాఖ మంత్రిగారు రూరల్ సానిటేషను గురించి ఎన్ ఆర్ ఇ పి ఫండ్సునుండి అయినా మొబిలైజు చేసి తగుచర్య తీసుకోవలసిన అవసరం వుంటుంది. ప్రతి సర్పంచుకు వంద రూపాయలు ఇస్తామని ఏకగ్రీవంగా చేయబడిన తీర్మానం. ప్రభుత్వ నిధుల కొరత వల్ల చేయలేదేమో. ఆది అందరు సభ్యులకు అందిస్తే బాగుంటుంది. కన్సల్టేటివ్ కమిటీస్ విషయంలో, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు బోర్డు అనేదానిమీద చర్చ చేసే సమయములో యివి సమితి అధ్యక్షులకు వ్యతిరేకమైనటువంటివి పోటీ సంస్థలు అనే విధంగా

చిత్రీకరించడం జరిగింది, కాని అవి పేరుకే కన్సల్టేటివ్ కమిటీస్ సలహాలు యివ్వ డానికి మాత్రమే వున్నాయి. నిర్ణయాలు చేసే అధికారం వాటికి వుండదు, అది గట్టిగా క్లారిపై చేయడం జరిగింది. ఒక విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పంచాయతి సమితి పరిధిలో వున్నటువంటి ఏ ఒక్క అధికారాన్ని గాని యీ కన్సల్టేటివ్ కమిటి జోక్యం కల్పించుకోవలసిన అవసరం వుండదు. పంచాయతి సమితి ఆధీనములో లేనటువంటి వివిధ ప్రభుత్వ శాఖల కార్యకర్రమాలు వున్నవి. ఈ కన్సల్టేటివ్ కమిటిస్ కాకపోతే ఏ రకంగా వాటిని సమన్వయపరుస్తారో చెప్పండి. పర్రితి పంచాయతి సమితిక్ష ప్లాను, జిల్లా ప్లాను నిర్ణయించి సమగర్రమైనటువంటి అభివృద్ధిని సాధించాలనే ఆశయ ముతో కన్సల్టేటివ్ ఆలోచన చేయబడింది గాని యివి పోటి సంస్థలుగా తయారై వాటిని అదపులో పెట్టాలని కాదు. జయపాల్ రెడ్డిగారు చెక్స్ అండ్ బేలెన్సెస్ పెట్టాలన్నారు. కాంక్రీటుగా సలహాలు యిస్తే గార్రిమాలు సమగ్ర అభివృద్ధి చేయడానికి వీలుంటుంది.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి : చెక్స్ అండ్ బేలెన్సెస్ అనేది ... not from outside. They must be inovlved within.

శ్రీ యం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూల్) : ఈ వికాస గోష్టులు ఆచరణరూపంలో చూస్తున్నాము, వుపయోగంగా లేవు. కాబట్టి పంచాయతి సమితి సమగ్ర అభివృద్ధికి ఏ రకంగా పని చేస్తే బాగుంటుందో దానికి తగిన చర్య పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక ఎస్.ఆర్.ఇ.పి. ఇది వుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం పైన అభివృద్ధిపరచినటువంటి పథకము. అందులో క్యాష్ కాంపొనెంటు లేకుండినది. సిమెంటు గాని యినుము గాని దానిలో తీసుకొని చేయనందున దానిని అభివృద్ధి పరచిన పథకం యిది, యిది మంచి కార్యకర్రమం. దానిలో వున్న యిబ్బందులను పరిష్కరించాలని క్యాష్‌కాంపొనెంట్ పెట్టి చేస్తున్నటు వంటిది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను పంచాయతిరాజ్ శాఖ అమలులో పెట్టడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయతీ సమితి అధ్యక్షులు, సర్పంచులు అందరు కలసి చేసిన రికమండేషన్సును ఒకటితరువాత ఒకటి అమలుచేయడానికి చర్య తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇక సివిల్ సప్లయిస్ శాఖ. ఉన్నవ్యవస్థను పటిష్టం చేయడానికి మరి కార్పొరేషను గాని ఆ శాఖ గాని ఏ విధులు నెరవేర్చాలో అది చూస్తూ డూప్లికేషను ఆఫ్ వర్క్ లేకుండా చేయవలసిన అవసరం వుంది. సివిల్ సప్లయిస్ శాఖ, ప్రభుత్వములోని యితర అన్ని శాఖల వ్యవహారాలను—వ్యవసాయదారులను డీల్ చేస్తానని, పారిశ్రామికాభివృద్ధిని,ఎసెన్సియల్ కమొడిటీస్‌ను డీల్ చేయడమేగాకుండా యింకా యితర కార్యక్రమాలను చేపట్టాలనే డెర్రింజ్ ఎంతవరకు వుపయోగపడుతుంది? అది సమర్థవంతంగా నడిపేట్లు అవుతుందా పరిశీలించాలి. కేంద్ర ప్రభుత్వము గాని

ప్లానింగు కమీషను గాని మరి రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధానం ఏమిటి ? సివిల్ సప్లయిస్ ప్రజాపంపిణి విధానం యింకా ప్రైవేటు వ్యాపారులు చేసే పంపిణి పైన ఆధార పడి వున్నది. ఈ పద్ధతికి స్వస్తి చెప్పి ఫేజ్ బై ఫేజ్ పద్ధతిలో పైన సహకార సంఘాలకు యిస్తామని అంటున్నాము గాని యివ్వడం లేదు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎసెన్షియల్ కమొడిటీస్ కార్పొరేషను వారు ఏమి చేస్తున్నారంటే తాలూకా లెవలులో పెద్ద హోల్‌సోల్ డ్రేడర్సును ఎపాయింటు చేస్తున్నారు డిస్ట్రిబ్యూట్ చేయడానికి. మార్కెటింగు సొసైటీస్ వున్నవి. వాటిని వున్నదానికంటే డబుల్ డిపాజిట్లు కట్టమంటే ఎలా కడుతారు. అటువంటి పద్ధతి లేకుండా మార్కెటింగు సొసైటీలద్వారా డిస్ట్రిబ్యూషను పెట్టి గ్రామీణ ప్రాంతాలలో సహకార సంఘాల ద్వారా పంపిణి విధానం ఏర్పాటు చేస్తే జరుగుతున్న లోటుపాట్లు సవరించడానికి వీలుంటుంది. డ్రేడర్సుకు 4 రూపాయల కమీషను వస్తున్నది. క్వింటాల్‌కు 11 రూపాయలు కావాలని కోరుతున్నారు. కో-ఆపరేటివ్ సొసైటీలు నడపలేరు. ఖర్చులు భరించలేరని మూడు పైసలు చేయమని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారు. 4 పైసలు చేసి మార్జిన్ పెంచితే వుపయోగపడుతుంది. సివిల్ సప్లయిస్ శాఖవారు సహకారరైస్ మిల్స్‌ద్వారా మిల్లింగ్ చేయాలనే ఆదేశం వుంటే అట్లా చేయకుండా ప్రైవేటు మిల్లులద్వారా మిల్లింగ్ చేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల 120 రైస్ మిల్లులు మూలపడినవి అవి ఎలా పని చేస్తాయో ఆలోచించాలని కోరుతున్నాను. కార్మిక శాఖకు సంబంధించి క్లుప్తంగా చెప్పదలచుకున్నాను. గ్రామీణ ప్రజానీకానికి చట్టపరంగా యిస్తున్న మినిమం వేజెస్ అమలు లోపభూయిష్టంగా వుంది. వ్యవసాయ కార్మికులకు సంబంధించి రెండు సంవత్సరాల క్రితం రివిజన్ చేస్తామన్నారు, కాని రివిజన్ జరుగలేదు. రివిజన్ జరుగాలి. రెండవది, అమలు చేయడానికి వున్న మిషనరీ చాలా తక్కువగా వుంది. అమలులో పెట్టలేని పరిస్థితిలో వుంది. ఆగ్రికల్చరల్ లేబరుకు ఫార్మ్ సర్వెంట్సుకు నిర్ణయించిన ప్రకారం ఖచ్చితంగా అమలు జరిగేట్లు చూడాలి. వ్యవసాయ కార్మికులను యిండస్ట్రియల్ లేబరుగా ట్రీట్ చేసి యిండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టును వర్తింపజేసేదానికి సత్వర చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది.

1.00 p.m. మేనేజిమెంట్సులో లేబరు పార్టిసిపేషనుకు ఒక చట్టం తీసుకొనివస్తే ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంది. కాంట్రాక్టు లేబరు విషయంలో ఏవైతే చర్యలు తీసుకొంటున్నారో అవి చట్టంలో తీసుకొని రావాలి. మధ్యలో పని చేయించే మేస్త్రీలుఉంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లానుంచి 2 లక్షలమంది లేబరు వేరే ప్రాంతాలకు వెళ్ళి పనిచేస్తున్నారు. వారికి రోజుకు 5,6 రు.లు ఇచ్చి అన్నంపెట్టి పని చేయించుకొంటున్నారు. వారికి మినిమం వేజెస్ ఇవ్వడం లేదు. పని చేసిన వారికి మస్టరు రోల్సు పెట్టడం లేదు. అది పెట్టి నిర్ణయించిన కూలి చెక్ ద్వారా ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అవన్ని

చట్టంలో పెట్టాలని మనపి చేస్తున్నాను. ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇనిస్టిట్యూట్ ప్రతి తాలూకాలో స్థాపించాలని మనవి చేస్తున్నాను.

హౌసింగుబోర్డు విషయం ఒకటి మనవి చేస్తాను. మీరు చట్టం తీసుకొని వచ్చిన సందర్భంలో నేను కొన్ని విషయాలు చెప్పాను. సంవత్సరం అయింది. మీరు ఆ హౌసింగు బోర్డుకు ఎలాంటి అధికారాలు లేకుండా నామమాత్రంగా చేసారు. ఆ అధ్యక్షుడు నామమాత్రంగా ఉన్నాడు. అది కుంభకోణాలకు మూలం అవుతుంది. అధక్షునికి పర్యవేక్షణాధికారాలు ఇవ్వాలి. మొన్న శ్రీ జైపాల్‌రెడ్డిగారు 74 లక్షల రు.ల కుంభకోణం బైట పెట్టారు. దానిని పరిశీలించండి. అధికారులపైన ఆధార పడటం మంచిది కాదు. చట్టాన్ని మార్చండి. ఇల్లు కట్టుకొనుటకు వెయ్యి రు.లు ఇచ్చే స్కీమును ఇంకొక 10 కోట్లు పెంచి దానిని అమలు చేసేట్లు చేయండి. పీకర్ సెక్షన్ను హౌసింగు ప్రోగ్రాంకు బ్యాంకు రుణాలకు ముడి పెట్టవద్దు. మీరువెయ్యి రు.లు ఇచ్చినా ఇల్లు కట్టుకుంటారు. మీరు 4 వేల రు.ల స్కీము పెట్టారు. నేను కాదనడం లేదు. చాలాపరకు రిలీజు కాలేదు. దానిని వెంటనే రిలీజు చేయండి. గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు హౌసింగు కార్పొరేషనును స్థాపిస్తామని వాగ్దానం చేసారు. దానిని ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

ఫారెస్టు మినిస్టరుగారు ప్రతి సమితిలో ప్రతి గ్రామానికి ఫ్రీగా ప్లాంట్సు సప్లయి చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

STATEMENT-BY THE MINISTER FOR EDUCATION

re : Solution of educational problems.

శ్రీ ఎన్. ఆర్. దాస్ : అధ్యక్ష, ఒక మనిషి ఇంకొక మనిషికి ఇవ్వగలిగిన దానిలో విద్యాదానం కన్నా గొప్పది లేదు. ఎంత సంపన్న దేశం అయినా ఉపాధ్యాయుల ఋణం తీర్చుకోలేదు. అందుచేత వారికి ఎంత డబ్బు ఇచ్చినా, ఎన్ని సౌకర్యాలు కలుగజేసినా వారి ఋణం పూర్తిగా తీర్చుకోలేమని మనవిచేస్తున్నాను. అందుచేత వారికి కావలసినవి అన్నీ మేము ఇస్తున్నామని చెప్పడం లేదు. ఇవ్వగలిగిన శక్తి కూడా లేదు. ఇప్పుడు ఉపాధ్యాయుల పరిస్థితి చాలా మెరుగు అయింది. ఒకప్పుడు బ్రతకలేక బడిపంతులు అనేవారు. ఇప్పుడు బిఇడి సీట్ల కోసం ఎగబడే రష్ ఉంది. ఉపాధ్యాయుల పరిస్థితి ఎంతో బాగు పడింది కనుక రష్ లేదు. ప్రభుత్వం తన చేతిలో ఉన్నదంతా చేస్తుంది. వారి ఫెడరేషనువారు లేవదీసిన సమస్యలన్నీ చాలావరకు పరిష్కరించాము. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడ

రేషనువారు కొన్ని సమస్యలు లేవదీసారు. అవి కూడా 27, 28, 29 తేదిలలో డిస్కస్ చేయడం జరిగింది. అయినా వారు పికెటింగుచేయడం జరిగింది. ఆ సందర్భంలో కొంతమందిని కస్టడీలోకి తీసుకున్నారు. వెంటనే విడిచి పెట్టారు. 14, 15 ఆర్గనైజేషన్సువారితో సంవత్సరమంతా నెగోషియేట్ చేయడం కష్టం. వారి ఫెడరేషనువారు ఫాక్టో పెట్టుకున్నారు. వారిద్వారా సమస్యలు లేవనెత్తితే బాగుంటుంది. స్కూల్సు అయిన తరువాత వేసవికాలం సెలవులలో మనం ఈ విషయాలు చర్చించుకుంటే బాగుంటుంది. ఈ దేశం బాగు పడాలంటే విద్యార్థులు మంచి పౌరులు కావాలి. మంచి పౌరులుగా తయారు చేయవలసిన ఉపాధ్యాయులే స్ట్రయిక్సు, పికెటింగులు చేస్తే ఈ దేశం ఎట్లాగ బాగు పడుతుందని ఆడుగుతున్నాను. రోజూ అసెంబ్లీలో కాని కౌన్సిలులో కాని సరైన స్కూలు బిల్డింగ్సు లేవని, వాటిని ఏర్పాటు చేయాలని కావలసినంతమంది ఉపాధ్యాయులను నియమించాలని చెబుతున్నారు. హాఫ్ ఎ మిలియన్ జాబ్‌లాగ 200, 800 రు.లు ఇచ్చి అడ్‌హాక్ బేసిస్‌మీద ఇచ్చి వేద్దామని అనుకున్నప్పుడు అంతకన్నా మంచి పరిస్థితులు ఉన్నటుపంటి ఉపాధ్యాయులు ఇట్లాగ సమస్యలు లేవనెత్తడం మంచిది కాదు. ఉపాధ్యాయుల యొక్క సమస్యలమీద ప్రభుత్వానికి సానుభూతి ఉంది: పరిశీలిస్తుంది. సాధ్యమైనవన్నీ చేస్తుంది. ఆ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుందాము, ఆట్లాగ ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు సానుభూతి అపారంగా ప్రదర్శించారు. కాని దానివల్ల సమస్య పరిష్కారం కాదు. ఉపాధ్యాయులకు ఇష్టమై బజారులో పడడం లేదు. తప్పని పరిస్థితులలో వారు బైటకు రావలసి వస్తున్నది. బాపిరాజు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులకు 28 నెలలనుంచి జీతాలు లేవు. దానితో 6 వేల మంది విద్యార్థులు సానుభూతిగా ఇండెఫినిట్ స్ట్రయికులో ఉన్నారు. అయినా ప్రభుత్వానికి సానుభూతి ఉందని అంటున్నారు. వారు హంగర్ స్ట్రయికు 28 నుంచి ప్రారంభించరు. ఆ ఫాక్టోతో కుదుర్చుకున్న ఒడంబడికను అమలు చేయకుండా ఉండటంవల్ల, దానిని ప్రభుత్వం ఉల్లంఘిస్తూ ఉండటంవల్ల మార్గంతరం లేక జిల్లాలలో ధర్నాలు జరుపుతున్నారు. ఇప్పుడు మంత్రిగారు అనేక సంఘాలు ఉన్నాయని చెబుతున్నారు. యటిఎఫ్ ఆర్గనైజేషనువారంతా కలసి వస్తే మాట్లాడతాను అని చెప్పడం మంచిది కాదు. వారితో మాట్లాడండి, ఇతరులను కూడా పిలిచి మాట్లాడండి. ఎవరూ అభ్యంతరం పెట్టరు. వారిని పిలిచి సంప్రదించి ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఆళ్వార్ దాస్ :- వారితో గూడా సంప్రదిస్తున్నాము. ఇది ఒక సజెషను మాత్రమే. అంతేగాని చేయము అని కాదు.

ANNUAL FINANCIAL STATEMENT (BUDJET) FGR 1982-83
DEMANDS FOR GRANTS RELIEF AND REHABILITION ETC.

شری سلطان صلاح الدین اویسی ۔ جناب اسپیکر صاحب ۔ چونکہ وقت بہت کم ہے میں اسلئے مختصر طور پر اپنے چند تجاویز میونسپل کارپوریشن کے منسٹر صاحبہ کے سامنے رکھونگا ۔ بڑے افسوس کی بات ہے کہ ہم جمہوریت کی بات تو کرتے ہیں لیکن بلدیہ کے انتخابات نہیں کروا تے کبھی کہا جاتا ہیکہ تلنگانہ تحریک کیوجہ سے الکشن نہیں کروائے جا سکے ۔ کبھی کہتے ہیں کہ کمیونل ڈسٹربنس کیوجہ سے انتخابات نہیں کروایا جا سکتے ۔ کیا اسمبلی کے الکشن کے وقت حیدرآباد شہر میں گڑبڑ نہیں ہوگی ۔ اگر اسمبلی الکشن کے وقت گڑبڑ نہیں ہوگی ۔ تو پھر میونسپل کارپوریشن کے الکشن کے وقت کیسے گڑبڑ ہوگی ۔ یہ میری سمجھ میں نہیں آتا ۔ ایک اسپیشل آفیسر کو رکھا گیا ہے ان ہی کے ذریعہ تو تمام کاروبار کروائے جاتے ہیں ۔ مجھے امید ہیکہ موجودہ منسٹر صاحبہ انتخابات جلد سے جلد کروانے کی کوشش کرینگے ۔

شہر کی سڑکیں چوڑی کرنے کے لئے اسپیشل آفیسر صاحب نے ایک مہینہ پہلے کام شروع کیا ۔ یہ بڑی اچھی بات ہے ۔ اسکی ضرورت بھی ہے لیکن سوال یہ پیدا ہوتا ہیکہ کیا ان لوگوں کو پیسہ بھی ادا کر رہے ہیں جن کے مکانات توڑے جا رہے ہیں ۔ آپ کے پاس تو پیسہ نہیں ہے کیا آپ یہ سارا کام تخمینی طور پر کر رہے ہیں کیا آپ نے ان لوگوں کو نوٹس جاری ہے ۔ کیا گزٹ میں اسکا اعلان کیا گیا ہے ۔ آپ تو کہتے ہیں کہ بلدیہ کے پاس پیسہ نہیں ہے ۔ اور بلدیہ کا حال

تو ایسا ہے۔

بلدیہ۔ کھایا پیا چلدیا۔ کچھ دیا تو کر دیا ورنہ چلدیا اسپیشل آفیسر پرانے شہر کی سڑکیں چوڑا کرنا چاہتے ہیں میں بھی اسکی تائید کرتا ہوں لیکن اسکے ساتھ ساتھ یہ بھی کہونگا کہ جن لوگوں کا علاقہ آپ نے کام کے لئے حاصل کیا ہے ان کے پیسے بھی دیجئے۔ آپ کہتے ہیں کہ پیسے بعد میں دینگے لیکن پہلے مکان توڑینگے۔ یہ عجب قصہ ہے۔ اگر آپ ایسا کرینگے تو آپ کا قانونی موقف باقی نہیں رہیگا۔

انجیا صاحب کے زمانے میں ایک قلی قطب شاہ ڈولپمنٹ اتھارٹی قائم کیگئی۔ یہ ایک کارنامہ ہے۔ اسکے سوا میں کیا کہہ سکتا ہوں کہ تاریخ میں کئی محمد تغلق گزر چکے ہیں۔ بہرحال اسکا نام بدل دیا جائے تو اچھا ہے۔ اس اتھاریٹی کو بھی کس چیز کا اختیار حاصل نہیں ہے۔ یہ پہلی اتھارٹی ہے جسکی کوئی اتھاریٹی نہیں ہے اس کے ابتک صرف دو اجلاس ہوئے ایک انجیا صاحب کے زمانے میں اور ایک موجودہ چیف منسٹر صاحب کے زمانے میں۔ انجیا صاحب کے زمانے میں ۲۰ لاکھ روپیہ کا بجٹ بتایا گیا تھا جسکے منجملہ ۱۶ لاکھ خرچ ہو چکے ہیں صرف ۶ لاکھ بچے ہیں۔ ان ۶ لاکھ روپیوں سے تو ڈرینیج کی ایک موری بھی نہیں بن سکتی۔ نئے چیف منسٹر صاحب نے ۵۰ لاکھ روپیہ دینے کا وعدہ کیا۔ لیکن واقعہ یہ ہے اتھاریٹی کو کوئی اختیارات نہیں ہے اسکی حیثیت صرف ایک کلب کی سی ہے۔ چند لوگ جمع ہو جاتے ہیں کچھ بحث ہوتی ہے اور پھر یہ کمیٹی برخواست ہو جاتی ہے۔ میں یہ چاہتا ہوں کہ اس اتھاریٹی کو کچھ ٹھوس اختیارات ہونا چاہیے کہ اور کے شہر حیدرآباد کی آبادی ۵۰ فیصد حصہ اولڈ سٹی میں رہتا

ہے۔لیکن آپ کو یہ سنکر حیرت ہوگی ۷۰ کروڑ روپیہ بستی کے ڈولپمنٹ کیلئے رکھے گئے تھے لیکن اسکے منجملہ صرف ۲ کروڑ روپیہ ہی اولڈ بستی پر خرچ کئے گئے جہاں کل شہر کی آبادی کا ۵۰ فیصد حصہ رہتا ہے۔باقی ۶۸ کروڑ روپیہ دوسری طرف خرچ کئے گئے۔اسکے علاوہ ہر ضلع کی ترقی کیلئے گنجائش تو رکھی جاتی ہے لیکن پرانے شہر کی ترقی کیلئے بہت کم رقم خرچ کیجاتی ہے۔یہ آپکا عجیب و غریب سوشلزم ہے۔ہماری منسٹر صاحبہ پرانے شہر سے ہمدردی رکھتی ہیں لیکن کیا کیا جائے وہ نمک کا ایک ٹکڑا وہ کچھ نہیں کرسکتی وہ مزہ نہیں مدل سکتیں۔کیونکہ دوسرے لوگ نہیں چاہتے۔آج پرانے شہر میں پانی کی سخت قلت ہے۔ہر جگہ نلوں پر کیو لگا لگا رہتا ہے۔اس اسمبلی کے اطراف جو باغ ہے اسکو پانی برابر دیا جاتا ہے منسٹروں کے گھروں میں جو جھاڑ ہیں ان کو پانی برابر دیا جاتا ہے۔لیکن پرانے شہر کے انسانوں کو پینے کیلئے پانی مہیا نہیں کیا جاتا۔وہ لوگ کبھی کبھی یہ سوچتے ہیں کہ ہم بھی کیسی منسٹر کے گھر کے جھاڑو ہوتے تو اچھا تھا مجھے اس بات پر بہت افسوس ہوتا ہے۔

پرانے شہر میں گندگی کا یہ عالم ہیکہ چھ چھ دن تک کچرے کی کنڈیاں بھری رہتی ہیں صفائی کرنے والے نظر نہیں آتے۔دیگل راؤ صاحب اپنے زمانے میں میرے ساتھ پرانے شہر کے بعض محلوں کا دورہ کیا تھا تو ایک مقام پر ان کی موٹر نہ پھنس گئی تھی پھر جیپ لاکر اس کے ذریعہ انکی موٹر کو نکالنا پڑا۔آج بھی منسٹر صاحبہ میرے ساتھ چلیں تو معلوم ہوگا کہ بہت سے مقامات ایسے ہیں جہاں موٹر نہیں جاسکتی۔ایسے حالات میں باوجود بھی آپ پرانے شہر کے لئے کچھ نہیں کرنا چاہتے۔

اسی لیے پرانے شہر میں لائٹ کا بھی برا حال ہے۔ گھنٹوں لائٹ بند رہتی۔ اخبارات میں آئے دن اس کی خبریں آتی ہیں۔ خود ہماری اسمبلی میں بھی کئی دفعہ لائٹ بند ہوگئی۔ اور ممبروں کو غصہ آگیا کہ انکی تقریروں میں خلل پڑگیا۔ لیکن پرانے شہر میں چار چار گھنٹے لائٹ بند ہوجاتی لیکن کوئی پرسانِ حال نہیں ہوتا۔ جو لوگ کاروبار کرتے ہیں گیس ویلڈنگ کے کام کرتے ہیں انکا کاروبار سخت متاثر ہوجاتا ہے۔ ان کے کاروبار چوپٹ ہوجاتے ہیں۔ برقی کے لوگوں کا یہ حال ہے کہ وہ تو نمائش میں رہنے کے قابل ہیں۔ اگر کمپیٹیشن میں بھیجا جائے تو فرسٹ پرائز ملے گا جس دن یہ گولے لگاتے اس دن جلتے ہیں دوسرے دن خراب ہوجاتے ہیں۔ اس کے علاوہ کبھی لوڈ کم ہوجاتا کبھی زیادہ ہوجاتا ہے۔

ڈرینج کا یہ حال ہے کہ ہمیشہ موریاں بھری رہتی ہیں۔ کبھی ان کی صفائی نہیں کی جاتی۔ اگر صفائی بھی کی جاتی ہے تو ان موریوں کی مٹی نکال کر بازو ہی رکھ دی جاتی ہے۔ جس کی وجہ سے غلاظت اور بڑھ جاتی ہے۔ ہر طرف کھلی موریاں نظر آتی ہیں۔ اور ان میں بارش کی وجہ سے باہر کی غلاظت بھر جاتی ہے۔ ایک تعجب کی بات یہ ہے کہ بلڈنگ کورٹ کے سامنے ڈرینج کی موری پر ہی مکان بنایا گیا ہے۔ اس کے بارے میں معلوم ہوا ہے کہ بلدیہ کے انجینیر صاحب کی اجازت سے یہ مکان بنایا گیا ہے۔ کب [illegible] کی اجازت دی گئی معلوم نہیں ہے۔ اس لیے میں

چاہونگا کہ بلدیہ میں اچھے لوگوں کو لایا جائے۔ منسٹر صاحبہ اس بات سے واقف ہیں کہ کس کس طرح عجیب وغریب طریقوں سے چند لوگوں کو رکھا جاتا ہے۔ ہم بچپن میں میوزیکل چیر کے متعلق پڑھتے تھے کہ جو بیٹھ گیا بیٹھ گیا جو نہیں بیٹھ سکا وہ محروم رہ گیا۔ بلدیہ کی عمارتوں کا بھی یہی حال ہے۔ کئی کئی برس تک تبادلہ نہیں کیا جاتا۔ ایک ہی سرکل میں عمر گزر جاتی ہے۔ آخر یہ ملازمت ہے یا گنڈہ داری یا ٹھیکہ داری ہے۔ مجھے موجودہ منسٹر صاحبہ سے جن کی میں عزت اور احترام کرتا ہوں توقع ہے کہ وہ ایسے آفیسروں کو ہٹادینگی۔ تاکہ یہ بلدیہ میں جو برائیاں ہیں وہ ختم ہوسکیں۔ سکریٹریٹ کے سامنے کی روڈ چوڑی کیگئی لیکن بغیر ٹنڈر طلب کئے یہ کام کروایا گیا۔ نظام کالج کے سامنے بھی بغیر ٹنڈر کال کئے روڈ چوڑی کی گئی۔ اب ایوان میں جی وینکٹ سوامی بھی تشریف لا چکے ہیں۔ میری نظر میں ان ہی کو ڈھونڈ رہی تھیں۔ پرانے شہر میں رکشاران اور ٹھیلوں کو راشن حاصل کرنے میں سخت مشکلات پیش آرہی ہیں۔ اگر آپ وہاں تشریف لے چلیں تو معلوم ہوگا کہ وہ لوگ کتنی مصیبت اٹھا رہے ہیں۔ ہر مقام پر کمزور آدمی ہی مصیبت اٹھاتا ہے۔ ادھر کانگریس کا یہ حال ہے کہ جس کسی کو چاہیے کسی نہ کسی کارپوریشن کا چیرمن بنادیا جاتا۔ ایک صاحب شکر جی تھے پہلے کہیں تھے پھر کانگریس میں شریک ہو گئے ان کو بھی کوئی پوسٹ دیدیا گیا۔ یہاں شہر کا [illegible] پریشان ہیں بھوکوں مر رہے ہیں لیکن حکومت کوئی توجہ نہیں کرتی۔ کسی کو آر ٹی سی کا چیرمن بنادیا جاتا ہے کسی کو سی پی ایس کا چیرمن بنادیا جاتا ہے۔ ہر جگہ یا تو سفارش

کام نکلتا ہے یا رشوت سے کام نکلتا ہے لیکن رکشہ والے نہ تو سفارش لاسکتے ہیں نہ رشوت
سکتے ہیں۔ میں چاہتا ہوں کہ منسٹر صاحب ان غریب رکشہ والوں اور ٹھیلے والوں پر مہربانی
ن میں یہ تو جانتا ہوں کہ بیروزگاروں کیلئے ایمپلائمنٹ ایکسچینج موجود ہے لیکن معلوم ہوتا ہے
ی بیروزگاری کیلئے بھی ایک ایمپلائمنٹ ایکسچینج ہے جو ان لوگوں کو مختلف کارپوریشنس
کے عہدے دلاتا ہے۔

آخر میں حکومت سے مطالبہ کرتا ہوں کہ وہ اردو سنی کی ترقی کے لئے زیادہ
سے زیادہ توجہ دے اور مائناریٹیز کی فلاح و بہبود کے لئے اسکیمیں بنائے۔

The House re-assembled at 4. 00 p. m. Mr. (Deputy Speaker in the Chair).

MR. DEPUTY SPEAKER : Now, Mr. Ibrahim Khan.

SRI MOHD IBRAHIM KHAN (Kurnool) : Sir, I wholeheartedly support all the Demands that are introduced before the House. At the same time, I would like to express some of my views. Some thirty five years have passed after we got independence and our urban areas have recorded expansion. They have expanded very much. The population of the towns and urban areas have increased very much. At the same time, I am sorry to note that proportionate amenities have not been increased. The population of every town has increased three times or four times from the time we got independence. But even now we hear reports about shortage of drinking water. We are passing through International Decades for the supply of drinking water and sanitation. I am not sure whether we have taken sufficient steps to discharge our commitments and duties in this regard. Some times we hear about shortage of drinking water in Cuddapah town, some times in Nellore and some times in Anantapur and Warangal and from my own town in Kurnool. That is the basic amenity and most important amenity. If this amenity is not provided to the people living in towns, I am sorry our Municipal Administration department has not been able to do much for the people of the towns. So far as my town is concerned, water supply schemes are there prepared some hundred years back and very little improvement has been effected to the previous schemes. At present a scheme is there for which I am informed that it is estimated to cost Rs. 61 lakhs. The scheme was prepared last year for the construction of three elevated over-head tanks and a filter pump. The cost of the over-head tanks is estimated to be Rs. 22 lakhs and filter pump-Rs. 39 lakhs So far as the construction of over-head tanks is concerned, the Municipality is in a position to bear and is bearing and the tanks are in the process of construction and they are in process. But for filter pump, my municipality is not in a position to bear the cost and it has made a request to the Government for a loan. The proposal has been recommended by the Chief Engineer and sent to the Government but action has been pending on this application for the past two years. At present each individual is able to get ten gallons of water every day and the minimum that is required is

30 gallons per individual per day. Though the over-head tank is just one furlong from my place, I am not able to get water since the tank is always empty. It is never filled with water because therre is no water. The application is pending with the Government for a loan to my municipality. I would request the Government to see that this ppplication is processed and the required loan is sanctioned to the municipality If filter pump is constructed, I am sure it will solve the problem and the water supply problem would ease to some extent in the town. What is strange is in and around we have got two rivers and one canal which are always full of water and yet people have to complain about shortage of drinking water. This is a problem which has to be solved.

About sanitation, it is common knowledge that once again mosquitoes are coming in good numbers in almost all towns. Sanitation is not proper. I would just that in a phased manner, underground drainage works should be taken up in important towns.

About Pollution, I may point out that industries are coming in good number and very fast. Major industries are coming up very fast. But, what is not desirable is, they are being located near towns and outskirts with the result effluents are being discharged from these industries polluting air, and water. In my town there are three major industries. They are not only polluting air but also the river water. Those who are near the river are not able to drink that water from the river Therefore, what I suggest is that in future if any major industry is coming up, it should not be located in the towns and they should be kept at a distance of fifteen to twenty miles from the municipal limits. I understand that there is such a rule, a Government order but it is not being implemented. I would request that this direction should be implemented.

As regards the Civil Supplies Administration, it is desirable to have fair-price shops in villages. There are some villages which do not have this facility. There seems to be a principle that there shall be a fair-price shop for villages having a population of 2, 000. There may be some villages which may not have so much of population. But that should not be the reason to deny they this facility. Every village, irrespective of population should have fair-price shops.

As regards Housing, I might submit the problem is very acute particularly in towns. About 350 houses were constructed

by the Housing Board in Kurnool which are not sufficient. The rents are sky-rocketing. In these circumstances, the Housing Board should come up with big plans to build few more houses. I would suggest that there should be an Urban Development Authority for my town. It is a necessity in these circumstances. With these few words and a word of thanks to the Hon. Speaker, I take leave.

శ్రీ డి. సురేందర్ రావు :- అధ్యక్షా, వివిధ శాఖలకు సంబంధించి సభ ముందు ప్రతిపాదించబడిన బడ్జెటు ప్రతిపాదనలను బలపరుస్తూ తమ ద్వారా కొన్ని సూచనలు చేస్తున్నాను. హౌసింగ్‌కు సంబంధించి దాదాపు 8 కోట్ల చిల్లర ఎలాట్ మెంటు ఇందులో కనిపిస్తున్నది. ఆర్థిక మంత్రి గారు తమ బడ్జెటు ఉపన్యాసంలో 50 కోట్లు వరకు హౌసింగ్ మీద ఖర్చు చేస్తామని అన్నారు. 50 కోట్లు అనేది సాంఘిక సంక్షేమం మిగతా అన్ని డిమాండ్లు కలుపుకుని చెప్పినదేమో అనే అనుమానం కలుగుతున్నది అట్లా చూసినప్పుడు, ఇందులో కట్ మోషన్లు 864, 865, 867 869 చూస్తే గుడిసెల నిర్మాణం చేయడానికి సంబంధించి ఇవ్వడం జరిగింది. నాకు ఇదేమిటో అర్థం కాకుండా ఉంది. గృహ నిర్మాణానికి సంబంధించి కాంప్రెహెన్సివ్‌గా ఒకే ఏజెన్సీ ద్వారా ఈ కార్యక్రమాలు జరగాలి. వెయి రూపాయిల ఇండ్లు అయినా నాలుగు వేల రూపాయిల ఇల్లు అయినా సాంఘిక సంక్షేమం క్రింద చేస్తున్న వాటిని గృహాల క్రింద గుర్తించ లేదేమో అనిపిస్తుంది. నాలుగు కట్టెలు, దానిపై కప్పు ఉంటే గృహం అనిపించుకోదు. అది నివాసానికి వీలుగా ఉండదు. దానివల్ల కొన్ని వేల ఇండ్ల నిర్మాణం చేపట్టేటప్పుడు కొన్ని లక్షల మంది వాటిలో నివసించాలంటే వాటికి ఏ విధమైన సౌకర్యాలున్నాయో, ఎస్సెన్షియల్ ఫెసిలిటీస్ ఏమి ఉన్నాయి అనేవి చూస్తే గృహ నిర్మాణానికి ఇవ్వవలసినంత ప్రాధాన్యత మిగతా సౌకర్యాలకు ఇవ్వడం లేదేమో అనిపిస్తుంది. బలహీన వర్గాలకై గృహ నిర్మాణ పథకాలు తీసుకునేటప్పుడు వారికి అందుబాటులో రుణాలు అందచేయవలసిన నైతిక బాధ్యత, ప్రభుత్వం పై ఉందని గుర్తించాలి. దురదృష్టం ఏమిటంటే—ఈ నాటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి కాని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని హౌసింగ్ గురించి స్పష్టమైన పాలసీ లేదు హౌసింగ్ పాలసీ ఏమీ ప్రభుత్వం నిర్దేశించ లేదు. ప్రభుత్వ సంస్థల తరపున ఏ రకమైన గృహ నిర్మాణ కార్యక్రమాలు తలపెట్టాలి, సహకార రంగంలో ఏ రకంగా తలపెట్టాలి, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఏ రకమైన కార్యక్రమాలు అప్పగించాలి అనే దానిపై ఏ విధమైన నిర్ణయం జరుగ లేదు. చేసిన చోటనే చేయడం, కొన్ని చోట్ల అసలే చేయకపోవడం మనకు కనిపిస్తుంది. ఈ రోజున ప్రభుత్వం తీసుకున్న లక్షల గృహ నిర్మాణ కార్యక్రమం విజయవంతమైన

కార్యక్రమంగా నేను భావించడం లేదు. ఇండ్ల నిర్మాణం గురించి ప్రత్యేక ప్రద్దా సక్తులు ఏర్పడిన మరుక్షణంలో ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. అనవరం ఉన్నా లేకపోయినా, ఒక కార్యక్రమంగా దీనిని చేపట్టినప్పుడు, ముసం కట్టిన చాలా ఇండ్లలో ఎవరూ నివసించడం లేదంటే అతిశయోక్తి లేదు. ఓన్లీగా వాను ఇంటి నిర్మాణం చేసుకోవాలని ప్రద్దాసక్తులు కలిగినప్పుడే ఆర్థిక వనరులున్నప్పుడే, మిగతా అవకాశాలున్నప్పుడే, ఈ సమస్య ఒక దారికి వస్తుంది. ఈ రంగంగా చేసుకోవాలను కున్నప్పుడు వెంటనే తీసుకునే సంస్థలు లేవు. ఈ రాష్ట్రంలో మారుమూల ప్రాంతా లలో కాని నగరాలలో కాని వెనుకబడిన తరగతుల వారైనా ఎస్సీ లైనా ఎస్టీ లైనా ఎవరైనా పక్కా ఇల్లు కట్టుకోవాలంటే ఆర్థిక సహాయం 8-16 వేల మధ్య చేసే సంస్థ ఏదైనా ఉంటే తెలపాలని వేడుకుంటున్నాను. ప్రభుత్వ భూములు ఇచ్చిన చోట వెయ్యి రూపాయిలు ఇండ్లు కాని నాలుగు వేల రూపాయిల ఇండ్లు కాని చేపడుతున్నాం. మిగతా చోట్ల పూర్వ కాలం నివసించే పూరి గుడిసెలున్న చోట ముగ్గురు నలుగురు అన్నదమ్ములున్న చోట వేరే కట్టుకోవాలంటే ఏ ఆర్థిక సంస్థ అయినా సహాయం చేస్తుందా అనేది చెప్పాలి అని కోరుతున్నాను. స్వంత ఆస్థిఉన్న చోట భూమిత ఉన్న చోట ఆదుకునే సంస్థ లేదు. అక్కడ నిస్పృహ, నిరాశ చోట చేసుకుంటుంది.

గృహనిర్మాణ సంస్థలకు రాపలసిన ముడిసరుకులు సిమెంటుకాని యితర సరుకులు గాని ప్రభుత్వం సరఫరాచేసే పరిస్థితిలో లేదు. హడ్కో నుంచి గాని, ఎల్.ఐ.సి. నుంచి వనరులు సేకరించి గృహ నిర్మాణ సంస్థలకు అందచేసి వారే ముడిసరుకులను ఉత్పత్తి చేసుకొనేదానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ప్రతిరోజు ఏదో ఒక రూపేణ సహకార గృహనిర్మాణ సంఘాలగురించి యిక్కడ చర్చిస్తునే వున్నాము. చాల బోగసు సొసైటీలగురించి చర్చిస్తున్నాము. కొన్ని వేల సహకార గృహనిర్మాణ సంస్థలలో 1,2 బోగసు సొసైటీలు వుంటే వాటిని మనము చేసుకొంటు న్నాము తప్ప దాగా పనిచేసే సొసైటీలుకూడ వున్నాయనేది గుర్తించాలని మనవి చేస్తున్నాను. మిగులు భూమి సేకరణద్వారా సహకార గృహ నిర్మాణ సంఘాలు స్థల సేకరణ చేసినతరువాత బోగస్ సొసైటీలు వున్నాయనే అనుమానముతో ఈ సొసైటీలలో వున్న 60, 70 వేలమందికి యిళ్ళు కట్టుకొనే అవకాశము కలుగచేయడం లేదు. ప్రాధమిక గృహ నిర్మాణసంఘాలు తమ సభ్యులకోసము భూసేకరణ కార్య క్రమం ప్రారంభిస్తే తుణ్ణముగా విచారణ చేయించండి. బోగస్ సొసైటీలా మంచి సొసైటీలా అనేది ఎంక్వయిరీ చేయించండి. పరిశీలన చేసిన తరువాత బోగస్ సొసై టీలకు ఏ శిక్ష విధిస్తారో ఆలోచించండి. బాగా పనిచేసే సొసైటీలకు సహాయం చేయండి. ప్రాధమిక గృహ నిర్మాణ సహకార సంఘాలకు 188 టి.ఓ. ద్వారా

సహాయం కలుగచేయాలని కోరుతున్నాను. ప్రతిపక్షనాయకులు శ్రీ జైపాల్‌రెడ్డిగారు చాల విషయాలను చెప్పారు. సమితి అధ్యక్షులు ఎన్నిక విషయం తీసుకు వచ్చారు. జూన్ 10న ఎన్నికలు జరగాలి అన్నపుడు ఆర్థికవనరులు లేని వ్యక్తులు ఎట్లా కలిసి వస్తారనేది ఆలోచించాలి. పలుకుబడిగలవారు నూటికి 80 మంది దూరముగా పోయారు. ఒకరి స్తోమతగురించి విమర్శించే ప్రసక్తి లేదు. డెపలప్‌మెంటు బోర్డులగురించి అనుకోని అనుమానాలకు దారితీసే విధంగా చెబుతున్నారు, డెపలప్‌మెంటు బోర్డులు వేయాలని అందరూ అడగవచ్చు. ఆవి వచ్చినంతమాత్రాన సమితి అధ్యక్షుల అధికారాలను లాగివేసే విధానము వుండదు. సమితి అధ్యక్షుల పరిధిలో వుండే డిపార్టుమెంట్సు వారి పరిధిలో వుంటాయి. వారి అధికారాలను తగ్గించే విషయం లేదు. ఈ విషయంలో ఎలాంటి అనుమానమును వుంచుకోనక్కరలేదు.

—శ్రీ సి.ఎన్. రెడ్డి ఇన్ ది చైర్—

డెపలప్‌మెంటు బోర్డులు అవసరమని ప్రతిపక్షాలవారు అనుకొంటే వారి స్వాధీనములో వున్నచోట వారు వదిలిపెడితే వదిలిపెట్టవచ్చు. ప్రజాహిత కార్యక్రమాలపట్ల ఇష్టము లేకపోతే వారు వదిలివేయవచ్చు. అందువల్ల డెపలప్‌మెంటు బోర్డులను తీసుకురావలసిన అవసరం వుంది. గ్రామాలలో లక్షల ప్రాథమిక పాఠశాలలు ఏ విధమైన వసతి లేకుండా వున్నాయి. ఎండకు చెట్లక్రింద, వాన వస్తే యిళ్ళలోనే పిల్లలు వుండిపోతున్నారు. పిల్లలు చదువుకోవాలన్నపుడు బిల్డింగులు రిపేరుకు అయినా ఏ విధంగా వనరులు సమకూరుస్తున్నారనేది పంచాయతీరాజ్ డిపార్టుమెంటు తీవ్రముగా ఆలోచించాలి. ఎసెన్సియల్ కమొడిటీస్ సరఫరా గురించి కొందరు మిత్రులు చెప్పారు. సహకార సంఘాలద్వారా సరఫరా చేయాలని చెప్పారు. నాది స్టార్ క్వశ్చన్ అన్ స్టార్ చేశారన్నారు. ఈ సమావేశమయ్యేలోపల అది వస్తుందో రాదో తెలియదు. పామొలిన్ ఆయిల్ గురించి అడిగినప్పుడు సహకార సంఘాలద్వారా యిస్తున్నాము అన్నారు. సహకార సంఘాలు మంచిగా లేని చోట సహకార సంఘాలకు యిచ్చారు. సహకార సంస్థలు బాగా పనిచేస్తున్నచోట ఈ సరఫరాను ప్రైవేటు డీలర్సుకు అప్పగించారు మంచి ప్రాథమిక సహకార సంఘంనుంచి ఈ ఆయిల్ సరఫరాను తీసివేసి ప్రైవేటు డీలరుకు యిచ్చారు.

శ్రీ జి. వెంకటస్వామి :- ఆ సహకార సంఘము పేరు చెబితే నా జవాబులో సమాధానము చెప్పగలుగుతాను.

శ్రీ డి. సురేంద్రరావు :- ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకొని ఉంటుంది ఆ నిర్ణయాన్ని మార్చుకొని డి.సి.ఎమ్.ఎస్ ద్వారా ఎమ్మెల్యేలు ఆయిల్‌ని సప్లయి చేస్తామని చెప్పడం జరిగింది. ఏరియాగార్ జిల్లా ఇలా ఎలాంటి ఎలాంటి ఫ్లాస్టిక్ లేదు. పైప్‌లైటు డీలరుకు యిచ్చారు. మెట్‌పల్లి లో ఆపరేటరు మార్కెటింగ్ ఫ్లాస్టిక్ ఏజన్సీ వుండే దానిని ఛేద్దు చేసి పైప్‌లైటు ఎందుకు తెచ్చారు. డి.సి.ఎమ్ ఎస్ ద్వారా పని చేయమని చోట గంసి ఎమ్.ఎస్ ఎస్ ద్వారా అంటే చేశారు. దాగా పనిచేస్తున్నచోట ప్రయివేటు డీలర్షిప్ యిచ్చారు. మంత్రిగారు ఈ విషయం ఆలోచించి ప్రత్యేక తీసుకొంటారనే నమ్మకము వుంది. ముఖ్యముగా పరిశీలించి చర్య తీసుకోవాలని నమ్మకము వుంది

4-30 pm

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, పదకొండు సంవత్సరాల తరువాత మనం పంచాయితీరాజ్ ఎన్నికలు, సమితి, పరిషత్ ఎన్నికలను జరుపుకున్నాము. గాంధీగారు ఆశించిన గ్రామస్వరాజ్యాన్ని స్థాపించాలనే ఉద్దేశ్యంతో అందులో ఒక భాగంగా గ్రామాల ఆర్థికాభివృద్ధిని బాగు చేసుకోవాలనే డైరక్షన్‌లో వున్నాము కాని ఆ డైరెక్షన్‌లో మొదటి దశలోనే సఫలం ఎబ్బులిన్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఒకేఒక జిల్లా పరిషత్తు ప్రతిపక్షం చేతుల్లోకి వచ్చే పరిస్థితులలో అని రాని కూడా దొంగ ఓటర్లు నమోదు చేయించి ఆ ప్రతి పక్షాలకు దక్కకుండా చేసి మొత్తం మన ప్రభుత్వానికి దక్కింది. గ్రామస్వరాజ్యాన్ని అభివృద్ధి చేయటానికి, ముందుకు తీసుకు పోవడానికి ఆశోకమోహతా, బల్వంతరాయ్, నరసింహం, మరి పూర్వ ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు. వాటిని పరిపుష్టంచేయాలంటే వాటికి కావలసిన ఆర్థిక వనరులను కేంద్రీకరింపచేయాలి. గతంలోనంటే ఈనాడు మనకు ఆదాయానికి సంబంధించి ఎక్కువ ఆదాయం వస్తున్నది. అలాగే సేల్స్‌టాక్స్‌కు సంబంధించి కూడా ఎక్కువ ఆదాయం వస్తున్నది. అలా ఎక్కువ వచ్చిన ఆదాయాన్ని పంచాయితీరాజ్‌కు మరల్చి వాటిని పరిపుష్టం చేయలేకపోతున్నాము దాని ఫలితంగానే గ్రామాలలో రోడ్లు కాని, స్కూలు భవనాలుకాని ఏర్పాటు చేయలేక పోతున్నాము. టీచర్స్‌ను కూడా ఇవ్వలేకపోతున్నాము. ఆందుపల్ల విద్యకూడా దెబ్బతింటున్నది, సబ్జెక్టు విద్యాసంస్థదే అయినప్పటికీ మేనేజిమెంట్‌కు పంచాయితీరాజ్ నుండే నిధులు ఇవ్వవలసివుంది. నిధులు లేక పోవడం చల్ల మనం టీచర్స్‌ను ఏర్పాటు చేయలేకపోతున్నాము. వాటికి నిధులు చేకూర్చాలంటే నీటి తీరు ప్రభుత్వం వుంచుకొని కనీసం భూమిశిస్తు అయినా ఏ గ్రామానిది ఆ గ్రామానికి వదిలిపెట్టి వాటి ఆర్థి పరిస్థితిని పటిష్టంచేయాలని మనవి చేస్తున్నాను. గ్రామాలలో మంచినీటి సమస్య ఎక్కువగా వుంది. మెట్ట ప్రాంతాలలో పర్యాటకం

ఎల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వాటిగురించి అనేకమంది సభ్యులు చెప్పారు కనుక ఆ విషయాలలోనికి నేనిప్పుడు పోదలచుకోలేదు. నల్గొండ జిల్లాలో దాదాపు పదగ్రామాలలో ఫ్లోరైడు వుందని అంటున్నారు. అందుచల్ల ప్రజలు కుంటివారుగా, కళ్ళులేనివారుగా, అవయవాలు వంకరటింకరగా అయి చాలా జబ్బులతో బాధలు పడుతున్నారు. చాలామంచికిమైండ్ పోతోందని అంటున్నారు. దయ్యాలు, భూతాలు పట్టాయని ఎసంబ్లిలో ప్రస్తావించడం కూడా జరిగింది. యూనివర్సిటీ మేధావులు వచ్చి పరిశీలిస్తే ఆ జబ్బులు ఫ్లోరైడ్ నీళ్ళ వల్ల వచ్చింది కాని దయ్యాలు, భూతాల వల్ల కావని వారు తెలియపర్చడం జరిగింది ఇప్పుడు సర్వే జరుగుతున్నదని చెబుతున్నారు. ఈ స్కీముకు నెదర్లాండ్ డబ్బు వచ్చింది ఆ డబ్బుతో ఆ గ్రామాలను బాగుచేయటానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఇక, గృహ నిర్మాణ సమస్యవుంది. ఇదివరలో 400 రూపాయల స్కీము క్రింద గృహాలు నిర్మించారు విజయవాడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ వెళుతూవుంటే మధ్యలో ఆ ఇండ్లు కనిపిస్తూ వుంటాయి. వాటిలోకి ఎవరూ ప్రవేశించలేదు. కప్పులు కూలిపోయి వున్నాయి. వాటి విషయం ఏమిటని డిపార్టుమెంటు వారిని అడిగితే ఒక్కసారి ఇచ్చిన తరువాత మాకు సంబంధం లేదని అంటున్నారు. ఆ ఇండ్లలో ఎవరూ లేరు. ఇప్పుడు వేయి రూపాయల ఇండ్లు అంటున్నారు. అప్పుడు 400 రూపాయలనే ఇప్పుడు వేయి రూపాయలు విలువ చేస్తాయి. వేయి రూపాయలు చాలవు కనుక కనీసం రెండు వేల రూపాయలతోనైనా ఇండ్లునిర్మించాలని కోరుతున్నాను. మునిసిపల్ ఏరియాలలోకూడా ఇటువంటి స్కీమును అమలు జరపాలని కోరుతున్నాను.

ఇక, పౌర సరఫరాల విషయం గురించి చుసవిచేస్తాను. గతంలో రైతు ఉద్యమం నడిపిన సంగతి తెలుసు. ఎరువుల ధరలు పెరిగాయి, అన్ని వస్తువుల ధరలు పెరిగిన కారణంగా రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కాకుండా పోయింది. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. రవాణా సౌకర్యాల కోసం క్వింటాల్‌కు పది రూపాయలు పెంచారు. అది ధాన్యం పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్ళిన తరువాత పెంచడం వల్ల రైతులు అది పొందలేకపోయారు. అదే సంవత్సరం రెండవ కారు వచ్చేటప్పటికి కేంద్రప్రభుత్వం దానిని వ్యతిరేకించడం వల్ల అది కూడా రద్దు చేశారు. రైతుల విషయంలో యింత పోరాటం చేసిన తరువాత మీరు ఏ మోతాదులో ధరలు పెంచుతున్నారనేది చెప్పకుండా ఏదో ప్రయాణసౌకర్యాల కొరకు కిరాయ మాత్రం ఏదో పది రూపాయలు పెంచారు. కాని పెట్టుబడిదారులు ఆ నాటి

నుండి యీనాటికి ఆరుసార్లు ఎరువుల ధరలను పెంచారు. ప్రభుత్వం వారిని ఓంట్రోలు చేస్తున్నదా, వారిని మార్కెట్లో పెడుతున్నదా? ఎవళ్ళ రైతాంగం పెట్టుబడిదారులు చెప్పిన ధరలకు ఎరువులకు కొనుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. ఓ సౌకర్యం గిట్టుబాటు కాని పరిస్థితి వచ్చింది, వర్షాలు లేక ముఖ్యంది పడుతున్నారు. రెండువైపు ఎరువుల ధరలు విపరీతంగా వున్నవి మాస్తూన్ని కేంద్రం చర్చించి తెచ్చి ఆయినా యీ సమస్యను పరిష్కరించవచ్చుగదా. ప్రతాంగానికి గిట్టుబాటు ధర ఇచ్చేట్టు కృషి చేయాలి లేదూతే ఆంధ్ర దేశము రైతాంగం చేతులు ముడుచుకొని కూర్చోలేదు. గిట్టుబాటు ధరను సాధించుకునే సత్తా వారికి వుంది. సాధించుకుంటారని హెచ్చరిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్ యతిరాజారావు (చెన్నూరు) :- ఆధ్యక్షా, ఈ దమాండుమీద మాట్లాడేముందు మంత్రిగారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. అసెంబిలీ సమావేశాలు జరుగుతున్నప్పుడు సమితి, జిల్లా పరిషత్తు సమావేశాలు పెట్టరూడదనే ఆదేశం వుంది. 1971లో, 74లో కూడ ఆదేశాలు యిచ్చారం జరిగింది. తిరిగి అదే విధంగా సమావేశాలు జరుగుతున్నాయి ఓరంగల్ జిల్లాకు సంబంధించినంతవరకు 4 నుండి 8వ తేదీవరకు సమావేశాలు వున్నవి దాని గురించి వెంటనే చర్య తీసుకోవాలని లోగడ యిచ్చాను, దానిగురించి స్పీకరుగారు మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పటికీ ఏమి చర్య తీసుకోలేదు. తిరిగి మరొకసారి యీ డిమాండు సందర్భంగా దృష్టికి తెస్తూ ఒకటి రెండు విషయాలు మనవిచేస్తాను. ముఖ్యంగా యీ పంచాయతీరాజ్ యాక్టులో తయారు చేసినప్పటికి 62లో దానికి సెలక్ట్ కమిటీ వేసి అప్పుడు పంచాయతీ రాజ్ మంత్రిగా వున్నటువంటి చెన్నారెడ్డిగారు, తరువాత ముఖ్యమంత్రిగా వచ్చిన వెంగళరావుగారు తరువాత ముఖ్యమంత్రిగా వచ్చిన చెన్నారెడ్డిగారు పంచాయతీరాజ్ యాక్టును ఎప్పటికప్పుడు పరిస్థితులకనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తూ వచ్చారు. కాని యీ యాక్టు మారిన తరువాత అమెండుమెంటు వచ్చిన తరువాత యీ మధ్యన అంటే వెంకట్రాంగారి ప్రభుత్వం కంటే ముందున్న ప్రభుత్వం ఎన్నికలు చేస్తామనే వుద్దేశముతో అంజయ్యగారి ప్రభుత్వంలో యీ అమెండుమెంటు చేసేప్పుడు-నేను అనుకుంటాను-ఏ రిపోర్టును కన్సిడరు చేయకుండా, పరిశీలించకుండా-ఎన్నికలు పెట్టారంటే తప్పు లేదు అనుకుంటున్నాను. ఎందుకంటే నేను వెంగళరావుగారి రిపోర్టును చదివాను. నరసింహంగారివి ఒకటి కాదు, రెండు రిపోర్టు చదివాను. పంచాయతీరాజ్ ఫౌండర్ బల్వంతరాయ్ మెహతాగారి రిపోర్టును చదవడ జరిగింది. కాని మన యాక్టు ఏ రిపోర్టుకు పొంతన లేకుండా వుందని చెప్పగలను. మన అవసరాలనుబట్టి మన రాజకీయ వుద్దేశాలనుబట్టి యీ యాక్టు తయారు చేసుకోబడినది. కాని ప్రజల అవ

సరాలను, ప్రజా ప్రతినిధుల అవసరాలను ఏ విధంగా తీర్చాలనేది-నాకు తెలిసినంత వరకు-ఎక్కడా ఆగుపడదు. 82లో చాలా ప్రయత్నం చేశాము ఎంతవరకు వీలు అయితే అంతవరకు ప్రజాస్వామికంగా చేద్దామని, అప్పుడు కొన్ని అడ్డంకులు వచ్చి నవి, మొత్తం మీద 82లో సెలక్ట్ కమిటీ వేయడం జరిగింది. నేను సభ్యుడిగా వున్నాను. 82 లో వేసిన జాయింటు సెలక్ట్ కమిటీలో జరిగిన విషయాలు జ్ఞాపకం తెచ్చుకున్నప్పుడు, పంచాయతీరాజ్ వ్యవస్థను యీ విధంగా చేస్తామని అను కోలేదు. ఈ విధంగా డైరక్టు ఎలక్షన్సు, యిండైరక్టు ఎలక్షన్సును పెట్టుకున్నప్పుడు పవర్సు ఎట్లా వుండాలనుకున్నప్పుడు అప్పటి విధానానికి అప్పటి పరిస్థితులకు యిప్పటి పరిస్థితులకు పోల్చి చూస్తే ఎమీ పొంతన లేకుండా వుంది. ఆ రిపోర్టును చదివి యీ యాక్టునుతయారు చేశారనుకోవడం లేదు. అయినప్పటికి యీ యాక్టులో చాలా మార్పులు-27 ఆర్డినెన్సులు రెండునెలల్లో-తెచ్చారు. 27 ఆర్డినెన్సులు తెచ్చి యీ యాక్టును పాసు చేయడం జరిగింది. దీనిని తిరిగి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వుందని సభాముఖంగా మనవి చేస్తున్నాను. బేసిక్‌గా నేను ఫీల్ అవుతున్న పాయింటు ఎందుకంటే శాసనసభ్యులు అని ఒక ప్రక్క సమితి అధ్యక్షులు అని ఒక ప్రక్క-విభేదాలు సృష్టించడం మంచిదికాదు. ఇవాళ నా రెఫరెన్సు వచ్చిందిగాబట్టి యీ సభలో నేను చెప్పడం జరుగుతున్నది. నేను పెట్టిన అభ్యర్థి ఓడిపోవడం వల్ల సమితి అధ్యక్షుడికి అధికారాలు యివ్వవద్దు అని యతిరాజరావుగారు అంటున్నారని ఒక సభ్యుడు లేవదీశారు. ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చున్న పెద్దలు రాజేశ్వరరావు, ఓంకార్, జనార్దనరెడ్డి, జయపాల్‌రెడ్డిగార్లు పెట్టిన అభ్యర్థులుకూడ ఓడిపోయారని మనవి చేస్తున్నాను. నర్సంపేటలో గెలిచింది ఎవరు? వ్యక్తిగతంగా దూషించడం లేదు. 8వ తేదీ నామినేషన్సు పెట్టి 12వ తేదీ ఎలక్షన్సు పెడితే ఏ విధంగా పూర్తి చేస్తామో ఆలోచించండి. ఎవరికైతే హంగులు వున్నవో, ఎవరికైతే కులం బలం వుందో, ఎవరికైతే డబ్బు వుందో వారే యివాళ గెలవడం జరిగింది. బి.జె.పి. సభ్యులు జంగారెడ్డిగారు పెట్టిన అభ్యర్థి పోయిన ఎన్నికలలో ఓడిపోయారు-సంవత్సరం క్రింద జరిగిన ఎన్నికల్లో-అతను బి.సి. అభ్యర్థి. కాని జంగారెడ్డిగారు రెండవసారి పెట్టిన అభ్యర్థి అవడం వల్ల గెలవడం జరిగింది. అదే నియోజకవర్గంలో, అదే పరిస్థితులలో- సమ్మయ్యగారు మంత్రిగా లేనప్పుడు వారి అభ్యర్థి గెలవడం జరిగింది. మంత్రి అయిన తరువాత వారి అభ్యర్థి ఓడిపోయి జంగారెడ్డిగారి అభ్యర్థి గెలవడం జరిగింది. దీనిని కొంత బద్ధ అంటారా? ఇది ఎక్కడి కొంతబద్ధ? ఆ విధంగా చూస్తే నా నియోజకవర్గానికి సంబంధించి నేను మూడుసార్లు గెలిచాను, నేను కాదు, నా భార్య కూడ గెలిచింది. గర్వంగా చెప్పగలను. ఆ నియోజక వర్గానికి సేవ చేశాము. వా రెఫరెన్సు

వచ్చింది గాబట్టి చెబుతున్నాను. యీ రెండు పదవుల గురించి నేను చెప్పదలచు కున్నది. వెంగళరావు గారి రిపోర్టు చూడండి, నరసింహంగారి రిపోర్టు చూడండి. ఏ రిపోర్టులోకూడ రెండు పదవులు ఒకే వ్యక్తికి వుండాలని ఎక్కడా లేదు. ఖచ్చి తంగా 15 రోజుల్లో రాజీనామా పెట్టాలన్నప్పుడు సంవత్సరముగా మార్చాం, 18 మాసాలుగా మార్చడం జరిగింది. లిరిగి మళ్ళీ ఎన్నికలు చేస్తాము. అటే సభ్యులను ఎన్నిక చేయిస్తాము. అది సరైనది కాదు. ఏ రిపోర్టు బసిస్ లేకుండా యీ యాక్టు తయారు చేయబడింది. దీనిని తిరిగి అమెండు చేయడానికి సరైన ప్రయత్నం చేయాలి. ఎవరు కూడ రెండు పదవుల్లో వుండాలని ఏ రిపోర్టులో చెప్పలేదు.

టీచర్సు ట్రాన్స్‌ఫర్సు గురించి ప్రత్యేకంగా డిబేటు వుంది, ప్రత్యేకించి యిప్పుడు మాట్లాడవలసిన అవసరం లేదు. ఎక్కడైతే పంచాయతీ రాజ్ సంస్థలు- మహారాష్ట్రంలో, పంజాబ్‌లో బాగా పనిచేస్తున్నాయని అనుకుంటున్నామో అక్కడ కూడ సక్రమంగా నడవడం లేదనో లేకపోతే యిచ్చిన అధికారాలు దుర్వినియోగం అవుతున్నాయని శోన్‌గిర్‌వార్ కమిటీ రిపోర్టు చేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు చూస్తే ఏ విధంగా అధికారాలు యివ్వడం, అధికారాలు తీసుకోవడం చూచినట్లయితే దాని గురించి టీచర్సు ట్రాన్స్‌ఫర్సు విషయం వచ్చినప్పుడు మనవి చేస్తాను. ఏ రిపోర్టు నుబట్టి ఈ యాక్టు తయారు చేయలేదు గాబట్టి దీనిని ఆసరాగా నిసుకొని మనం యివ్వాళ ఈ విధంగా ఏర్పాటు చేసుకోవడం ఈ విధంగా అభిప్రాయానికి రావడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

మనం యాక్టు చేసాము. సెక్షను 56-ఎ అమెండుమెంటు చేసాము. దాని ప్రకారంగా కన్‌సల్టేటివ్ కమిటీలు ఏర్పాటు చేద్దామని అనుకున్నాము కాని వాటిని ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. డిస్ట్రిక్టు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటు బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. 16-8-81వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం చేసారు. డిస్ట్రిక్టు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటు బోర్డుకు 15 మంది సభ్యులను నామినేట్ చేయడానికి ఏర్పాటు చేసారు. ఎవరిని నామినేట్ చేయాలనే విషయంలో క్లియర్‌గా క్యాబినెట్ డెసిషను ఉంది. సబ్జక్టు ఎక్స్‌పర్టును నామినేట్ చేస్తామని అన్నారు. ఈనాడు మంత్రిగారు తమ నోటులో ఒక విషయం చెప్పారు. సమితి అధ్యక్షులను నామినేట్ చేయడానికి ఆలోచిస్తామని అన్నారు. ఈ రెండింటిలో ఏది నమ్మాలి? ఒక్కొక్క జిల్లాలో 14 మంది, 15 మంది, 20 మంది సమితి అధ్యక్షులు ఉన్నారు. మన యాక్టులో 15 మంది మాత్రమే ఉన్నారు. అందులో ఎంతమందిని వేసుకుంటారు? సబ్జక్టు ఎక్స్‌పర్టును ఎక్కడినుంచి తీసుకుంటారు? ఈ నోటులోని వివరణకు యాక్టుకు సంబంధం లేకుండా పోతున్నది. క్యాబినెట్

నిర్ణయానికి సంబంధం లేకుండా పోతున్నది. డిస్ట్రిక్టు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటు కమిటీలో సమితి అధ్యక్షులను పెడితే జిల్లా పరిషత్ జనరల్ బాడి అవుతుంది. ఇంకొక ఆరుమంది కో-ఆప్టెడ్ సభ్యులు ఉంటారు. వారికి కూడా అవకాశం ఇస్తే మొత్తం జిల్లా పరిషత్ జనరల్ బాడి మీటింగు ఒక రోజు జరుగుతుంది. మరునాడు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటు బోర్డు మీటింగు జరుగుతుంది. ఈ డిస్ట్రిక్టు ప్లానింగు అండ్ డెవలప్‌మెంటు బోర్డులో సమితి అధ్యక్షులులకు స్థానం ఇచ్చే విషయంలో నేను వ్యతిరేకిని కాను. గవర్నమెంటు ఇచ్చిన వివరణకు యాక్టుకు సంబంధం లేకుండా ఉంది. దానిని సవరించుకోవాలి. 86-ఎ ప్రకారం కన్‌సల్టేటివ్ కమిటీలు వేయాలని అన్నారు. వాటిని ఏర్పాటు చేయాలని పోయిన సమావేశంలో మేము కోరడం జరిగింది. సమితి అధ్యక్షుల అధికారాలు వేరు. ఈ కన్‌సల్టేటివ్ కమిటీల అధికారాలు వేరు. అది చాలా క్లియర్‌గా ఉంది. గవర్నమెంటువారు ఇచ్చిన అధికారాలకు లోబడి కన్‌సల్టేటివ్ కమిటీలు పని చేయాలని ఉంది. సమితి అధ్యక్షుల అధికారాలు తీసుకొని పని చేయాలని ఎక్కడా లేదు. అందుచేత ఆ కన్‌సల్టేటివ్ కమిటీలను తప్పకుండా ఏర్పాటు చేస్తామని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. సంవత్సరం నుంచి శాసనసభ్యులయొక్క ఓపికను పరిశీలిస్తున్నారు, పరీక్షిస్తున్నారు. ఇంకా ఎక్కువ పరిశీలన చేయకుండా ఈ కన్సల్టేటివ్ కమిటీలను 15-9-1982వ తేదీనాటికి అయినా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

నేను హౌసింగు స్కీము గురించి ఒక విషయం మనవిచేస్తాను. ఇంటికి 400 రూ.లు ఇస్తామని అంటున్నారు. దానితో కట్టిన ఇళ్ళలో మనుషులు లేరని శ్రీ లక్ష్మినారాయణగారు చెప్పారు. మనుషులు ఉన్న ఇళ్ళలో కప్పులు లేవు. ఆ కప్పులు ఎగిరిపోయాయి. చాలా రోజుల క్రిందట 100 రు.లు ఇచ్చిన మాట వాస్తవం. ఇప్పుడు 400 రు.లు ఇల్లు కట్టడానికి ఇస్తామని అంటున్నారు. మరికొన్ని గ్రామాలకు 4 వేల రు.లు చొప్పున ఇస్తున్నారు. ఈ విధంగా ఇస్తే వారికి కడుపు మంట ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించండి. ఒక నియోజక వర్గలో ఒక గ్రామంనుంచి ఇంకొక గ్రామానికి మేము వెళితే ఆ గ్రామంలో వెయ్యి రు.లు ఇచ్చారు. మాకు 400 రు.లు ఇవ్వడం ఏమిటని అంటున్నారు. నేను హౌసింగు మినిస్టరుగారికి ఇదివరకు చెప్పాను. మీరు 400 రు.లు ఇచ్చారు. మిగిలిన 600 రు.లు కూడా వారికి ఇవ్వండి. అక్కడ ఇళ్ళలో మనుషులు ఉంచే ఆ 600 రు.లు ఇవ్వండి. ఆ విధంగా వారికి కూడా వెయి రు.లు ఇచ్చేట్లు చేయండి. అవసరమైతే ఈ బడ్జెటులో కొంత ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

5-00 p.m.

SRI G. V. ANJANEYA SHARMA : While supporting the Demands, I would like to make certain suggestions relating to Labour and Employment. Allotment made to the Department of Labour is totally inadequate. Sufficient budget should be provi ded to meet the requirments. There are about 20,000 registered factories in the State and 1½ crores of workers are streched through out the State. There should be one Inspector and one Labour Officer for every Samithi. If you see the pattern obtained at West Bengal, Maharashtra and TamilNadu, our State is behind them. The strength of Labour Officers should be increased. Then, the necessary means of transport is not made available. Because, there is no mobility, there is no result-oriented activity in the Department. For better discharge of their duties, to the satisfaction of the people, vehilces should be provided. The licence fee has to be treated as income of the general revenue and that has to be utilised for the strenghthening of the department. That is the view taken by the Government of India under the Chairmanship of Shri Guljarilal Nanda. That is the subject matter of Punjab High Court. If you take into consideration, crores of rupees cauld be amalgamated in general revenue. So, I request the Labour minister to consult the Finance minister and see that the licence fee should ba utilised for strengthening the department.

Regarding implementation of minimum wages, it is far from satisfactory. As per the note, the minimum wages are covering 130 lakhs people. I am told that there is no machinery in regard to monitoring of these 130 lakhs people. Some monitoring agency should be established at district level and the District Collector should be the Chairman of the agency. The District Labour Officer should be Secretary of that committee and it should meet atleast once in a month and should discuss about the problems of these people.

This Minimum Wages Monitoring Committee should effectively work under the Minimum Wages Act. In regard to the payments made by the workers, there is lot of mischief and that should be seen carefully and should be eliminated. The minimum duty of the Govrnment is to protect the existing employment potential in all aspects.

Several industries are closed down and several people have

become unemployed for various reasons. In view of the recent amendment to the Industrial Disputes Act, the Government has power to refuse permission to any employer if there are valid reasons The Government can take appropriate action as per the latest amendment. For giving employment to the persons in the establishments, if there is any such requirment, the Government should make suitable amendment to the provisions of the Act to give employment, in certain specific circumstances. Employment is social responsibility and that is why the Government should see that the Industries Department should take over the closed Units and provide employment to the unemployed. In regard to administration of the Act, the Labour Department should also be consulted.

In regard to adjudication of industrial disputes, the labour officers should be competent people and proper training should be there along with legal requirements. I suggest that the Government should look into these industrial adjudication matter with special interest and see that they are settled amicably and with competent people.

Regarding agricultural labour wages, the present fixation of agricultural labour wages are very un-realistic. The Taluk - wise Committees presided by Tahsildars and at District level, the Collector should sit along with Labour Officers and solve the prob - iems of agricultural labourers and fix the realistic wages.

Regarding Employment Exchanges, unfortunately, the rules are very rigid. There are many priorities given in sending the candidates. If any person works as casual labour, after dis-continuance of his job, he again need to be sent through Employment Exchange. Certain changes have to be brought in the Employment Exchanges and the Government should bestow some thought over this.

One Job for one Family is the best one and by this atleast one earning member would be there in the Family. Let it not be restricted to Government job; let it be, the employment, in the industry too. So, I suggest that this One Job for One Family should be better implemented.

Thank you Sir.

శ్రీ సి.హెచ్. కాశయ్య :- అధ్యక్షా, ముఖ్యంగా రక్షణమంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తూ కార్మిక శాఖ డిస్‌పూట్ విషయంలో, కన్సిలియేషన్ విషయంలో చూపిస్తున్న శ్రద్ధ కార్మికుల సంక్షేమం కోసం అంతగా చూపడంలేదు. కార్మికుల సంక్షేమం కోసం ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది, అని నేను అభిప్రాయ పడుతున్నాను. వారు. నివసించే లోకాలిటీస్ వారి అవసరాలు తీర్చేందుకు కార్మిక శాఖ చొరవ తీసుకోవాలి. మన దక్షిణ భారతదేశంలోనే సింగరేణి కోల్‌మైన్స్ చాల పెద్దది. ఇక్కడ దాదాపు 67000 మంది కార్మికులు ఉంటూ ఉన్నారు. చైతన్యవంతమైన కార్మికులు ఉన్నారు. మంచి ఎత్తనాలు కూడా ఉన్నాయి. కాని ఇటువంటి వారికి వారు రెండు సంవత్సరాలకో మూడు సంవత్సరాలకో ఎన్నిక పూర్తిగా ఎన్నుకునేటటువంటి యూనియన్ లేనటువంటి ఒక పరిస్థితి ఏర్పడింది. ఇది చాల చిత్రమైన పరిస్థితి. ఎవరి చేతిలో మినిట్స్ బుక్ ఉంటేనో సొసైటీస్ రెజిస్ట్రేషన్ అనే పేరుతో ఒక నాయకత్వం, వారు ఎన్ని అకృత్యాలు చేసినప్పటికి కూడా ఈ రిరగ్నిషన్ అనే ముసుగు పేరుతో మేనేజిమెంటుతో లాలోచి పడగలిగేటటువంటి మనుషులే పెత్తనాలు చేస్తూ ఉండడం అనేది ఈ నాడు చైతన్య వంతమైన కార్మిక లోకము దీనిని హర్షించే టటువంటి పరిస్థితిలో లేదు. అందువల్ల, ఈ సందర్భంలో, ఆ నాటి ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య, ఆ నాడు ఈ నాటికి కార్మిక మంత్రిగా ఉన్న వెంకటస్వామి గారు చాల పెద్ద పరిశ్రమ అయినటువంటి ఎపి.ఎస్.ఆర్.టి.సి లో యూనియన్‌కు విస్తృతమైన పద్ధతులలో ఎన్నికలు జరిపి వారికి తమ ఇష్టమైనటువంటి నాయకత్వాన్ని ఎన్నుకునే ఒక అవకాశాన్ని కల్పించారు. దీనిని గురించి వారిని నేను అభినందిస్తున్నాను. మరి ఈ సింగరేణి కోలరీస్‌లో 67000 మంది కార్మికులకు మీరు ఎందుకు నిర్ణయం తీసుకోలేకపోతున్నారు ఎందుకు ఈ కార్మికులయొక్క అభిలాష పూర్తి చేయరు? అందువల్ల వీలైనంత తొందరలో ఈ కోల్‌మైన్స్‌లో ఉన్నటువంటి వర్కర్స్ వర్కర్సు వారు తమ యూనియన్ ఎన్నుకునేటటువంటి ఒక అవకాశాన్ని కలుగజేయాలని మీ ద్వారా కోరుతున్నాను. రెండవది ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి విషయంలోనికి వచ్చినపుడు అవి దరదృష్టవశాత్తు చాల చెడ్డపేరు తెచ్చుకున్నాయి. ఈ ఎంప్లాయి ఎక్స్‌చేంజితో ఎన్ని రూల్స్ ప్రవేశపెట్టినప్పటికీ అది కూడా దొంక తిరుగుడు మార్గాలను కనిపెడుతూ మేనేజిమెంట్లు కూడా అందులో కొన్ని అక్రమాలు చేస్తూ ఉన్నాయి ప్రయివేటు మేనేజిమెంట్లుగాని ఇతర మేనేజిమెంట్లుగాని, వారికి అవసరమైనవి వేకెన్సీలు నాలుగు ఉంటే వారు అనుకున్నటువంటి అభ్యర్థులు రావడంకోసం గాను నాలుగు ఉన్న చోట 40 వేకెన్సీలు ఉన్నాయని చెప్పి ఒకరికి ఏడ్గురు చొప్పున 280 మంది పేర్లు తెప్పించి అందులో నలుగురిని మాత్రం తమ ఇష్టము వచ్చినవారిని

చేర్చుకోపడం అనే ఒక పద్ధతి జరుగుతూ ఉంది. దీని విషయంలో మంత్రిగారు పరిశీలించి ఈ ఆరిష్టాన్ని అరికట్టాలని నేను కోరుతూ ఉన్నాను. రెండవది, అధ్యక్షా, ఈ ఎంప్లాయిమెంటు రూల్సులో ప్రయివేటు ఇండస్ట్రీస్, 280, 300, 500 మంది పని చేస్తున్నటువంటి ప్రయివేటు ఇండస్ట్రీస్ కూడా మేము ఎంప్లాయిమెంటులోనుంచి కేండిడేట్సును తీసుకోవలసిన అవసరం లేదు అనేటటువంటిది వారు అనేక సంవత్సరాలుగా చెబుతూ ఉన్నారు. ఒక రకంగా చూస్తే ఈ ఎంప్లాయిమెంటు డిపార్టుమెంటుని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా సవాలు చేస్తూ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహితం జిల్లాలో కలెక్టరుగా ఉన్నటువంటి వారు కూడా నిస్సహాయ స్థితిలో పడిపోయి ఉన్నారు. శాసన సభ్యులు గాని నాయకులుగాని రాజకీయపార్టీలుగాని కలెక్టర్లుగాని డిపార్టుమెంటుగాని మంత్రిగారి నిస్సహాయ స్థితిలో పడి ఉన్నారు. ఎందుకు నిస్సహాయ పరిస్థితి? ఇది అనేక సంవత్సరాలుగా వస్తున్నటువంటి సమస్యకదా దీనిలో ఎందుకు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు? మీకు తెలియనిదికాదు. ఏ కులము వారు అయితే ఒక ఫ్యాక్టరీ పెడతారో ఆ కులము వారు వారి బంధువులు వారిని ఆశ్రయించిన వారికే ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కాని ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో రిజిష్టరు చేసుకున్నవారికి ఉద్యోగాలు లభించడం లేదు. ఇవి చాల ఒకచెడ్డ ధోరణిలో మన రాష్ట్రంలో జరుగుతూ ఉంది. అందువల్లనే ఇండస్ట్రీస్ పెరుగుతూ ఉన్నాయి, నేషనల్ వెల్తు పెరుగుతూ ఉన్నదిగాని ప్రజలలో యువకులలో అసంత్రప్తి పెరుగుతూ ఉంది. ఏ ప్రాంతంలో అయితే ఒక ఇండస్ట్రీ ఒక ఫ్యాక్టరీ వచ్చిందో ఆ ఫ్యాక్టరీలో ప్రజలలో సంతృప్తి ఉత్సాహము కలగవలసింది బదులు ఆ ప్రాంతంలోనే ప్రభుత్వము పట్ల అక్కడ ఉన్న మేనేజిమెంటు పట్ల ఈ వ్యవస్థపట్లనే ఈ సొసైటీ పట్లనే ఒక రకమైన విరక్త భావము ఆ స్థానిక ప్రజలలో యువకులలో వస్తూ ఉంది. అందువల్ల ప్రయివేటు ఇండస్ట్రీసును కూడా మనము కవరు చేయవలసిన అవసరం ఉంది. ఏదో నమ్మకమైన పోస్టు సెక్రటరీ పోస్టో ఎక్కువుంటు ఆఫీసరు పోస్టో ఏదో కీలకమైన కొన్ని స్థానాలు ఏవైనా ఉంటే వారికి ప్రయివేటుగా పెట్టుకునే అవకాశం ఇవ్వండి. ఎందుకంటే కొంత డబ్బు పెట్టుబడి పెట్టారు కాబట్టి. ఈ పరిశ్రమలలో పెట్టుబడి కూడా మీకు తెలియనటువంటిది కాదు. ఇది ఒక రకంగా మేధమేటికల్ మెస్మరిజం చేస్తూ ఉన్నారు.

ఒక లక్ష రూపాయలు స్వంతంపెట్టి, ఆ బ్యాంకు నుండి, ఈ బ్యాంకునుండి ప్రజల నుండి యింకో కోటి రూపాయలు వసూలుచేసి, లక్ష పెట్టుబడి పెట్టిన మనుషులు, కోటి రూపాయల మీద పెత్తనాలు చేస్తున్నట్లు, ఈవాళ జరుగుచున్నటువంటి పోకడ్డా ఇండస్ట్రీయల్ డెవలెప్‌మెంట్ కనబడుతున్నది. అందువల్ల ఎంప్లాయిమెంట్ శాఖ

మంత్రి గారిని పరిశీలన చేయమని చేయమని కోరుతున్నాను. మన గోదావరిఖని, ఖమ్మం, ఆదిలాబాద్, కొత్తగూడెం ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలలో వేలాది మంది బోగస్ కార్డ్సుతో, ఫోటోలను మార్చడం, ఎంప్లాయిమెంట్ ఆఫీసులో వున్నవారితో లాలోచిపడి, ఒక్కొక్క ఉద్యోగానికి మూడువేలనుండి ఆరువేల వరకు డబ్బు ఇచ్చేలా చేసి, సింగరేణి కాలరీస్‌లో వేల సంఖ్యలో రిక్రూట్‌మెంట్ జరిగింది. అమాంతంగా ఒక సంవత్సరములో కొంచెం లక్షాధికారులు కావడం, దీనిమీద విమర్శలు రాకుండా, ఒక గ్యాంగ్‌ని మెయిన్‌టెయిన్ చేయడం, ఇదొక యాంటీ సోషల్ ఎలిమెంట్‌గా రౌడీలను ఇండస్ట్రియల్ బెల్టులో చూస్తున్నాము. మనము అసహ్యపడ పూర్వకంగా కూడా. కాబట్టి, ఈ విషయంలో జనార్ధనరెడ్డి గారు చాలా పట్టుదలతో వ్యవహరించి చాలని కోరుతున్నాను.

మునిసిపల్ శాఖకు సంబంధించినంతవరకు అన్ని పట్టణాలకు 30 వేల జనాభా వున్నట్లయితే మునిసిపాలిటీ ఏర్పాటు చేశారు. 50-70 వేలు జనాభా చైతన్యవంతమైన జనాభా వున్నపుడు, వారు స్వయం కృషితో, శ్రమతో ఖర్చు చేస్తున్నప్పుడు, ఈనాడు అక్కడ మునిసిపాలిటీ లేదు. గోదావరి ఖనిలో మునిసిపాలిటీలేదు. అక్కడ 50 వేల జనాభా వుంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ స్పీడుగా జరుగుచున్నది. కొత్తగూడెంలో, బెల్లంపల్లిలో ఎలెక్టెడ్ మునిసిపాలిటీ లేదు. అటువంటి నోడివయిడు ఏరియాలలో ఎందుకు ప్రజలలో పలిగే అగ్రహానికి మమ్మలను బలిచేస్తున్నారు? మంత్రి గారు దీనిని పరిశీలనచేసి, వీలైనంత త్వరలో ఎలెక్టెడ్ మునిసిపాలిటీ ఆ ప్రాంతాలలో వచ్చేట్లు చేయవలెనని కోరుతున్నాను.

పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా సమితి అధ్యక్షులు జిల్లా పరిషత్తు చైర్మన్‌లయొక్క పవర్స్ మరియు ఫంక్షన్స్ చూచినట్లయితే, పూర్వమున్న చట్టములోనే పవర్స్ మరియు ఫంక్షన్స్ ఇంతకంటే చాలా హెచ్చుగా వున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన చట్టములో వీరియొక్క కార్యక్రమాలను చాలా లిమిటెడ్‌గా చేశారు. డిపార్టుమెంటుకు సంబంధించిన అనేక డెవలెప్‌మెంట్ ప్రోగ్రాములు పంచాయితీరాజ్ అధ్వర్యములో లేవు. ఎందుకు ఈ శాఖలో ఈ మార్పు వచ్చింది? మనము ఒక వైపు ప్రోగ్రెసివ్ స్టెప్స్ వేస్తూ, మరొకవైపు తిరోగమనం చెందుతూ వున్నామంటే, దురదృష్టవశాత్తు, మనతోపాటే ఎలెక్ట్ అయిన వారే, తరువాత నామినేట్ చేయబడి, మంత్రివర్గములో చేరిన మన నాన్‌ఆఫిషియల్ ఫండ్సుకే అధికారాలు కావాలి కాని, వారిలాగా ఎన్నికైన జిల్లా పరిషత్తు చైర్మన్‌కో, సమితి ప్రెసిడెంటుకో, సర్పంచికో, ప్రజలచేత ఎన్నికైన ఎం.ఎల్.ఎ.కో అధికారంలో వుండడంగాని, ఇష్టపడే దోరణి లేకపోవడం, ఇది ప్రజా

స్థాయిలో చాలా ప్రమాదకరమని వ్యక్తిగతంగా నేను అభిప్రాయ పడుతున్నాను. మౌఖికంగా మన ఆలోచనా విధానములో లోపముంది. హైదరాబాదు పట్టణములో నిర్ణయంచేసి, వున్నతాధికార వ్యవస్థకు సంబంధించిన మనలోనే ఈ లోపముంది. నేనొకసారి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నదేమంటే, పంచాయితీరాజ్ వ్యవస్థ 1959లో వచ్చింది. తరువాత, పంచాయితీరాజ్ సంస్థలకు ఇదివరకు ఈ యాక్ట్‌లో ఏ ఫంక్షన్స్ పవర్స్ అయితే యిచ్చామో, ఈవాళ ఈ యాక్ట్‌లో ఏ పవర్స్ యిచ్చామో మీరే పరిశీలన చేయండి. అదనంగా యివ్వకపోతే పోనీయండి. ఇదివరకు చేసిన కార్యక్రమాలనైనా చేయండి. ఎం.ఎల్.ఎ.ను, సమితి ప్రెసిడెంటును ఇద్దరిని వర్గంగా తయారుచేసి, దాన్ని రెచ్చగొట్టుకుంటూ పోతే అది ఏ పరిస్థితికి పోతుందో తెలియనిది కాదు. అందువల్ల ప్రజలు ఎన్నుకొన్న శాసన సభ్యుడిని, సమితి ప్రెసిడెంటును సమన్వయపరచి, ఇద్దరు కలిసి పనిచేసినపుడే అభివృద్ధి జరుగుతుంది. ఏదయినా ఒక విధానాన్ని రూపొందించి, దీన్ని ముందుకు తీసుకొని పోవలసిన అవసరముంది.

పి.ఎల్ డబ్ల్యూ. రూపాంతరముచెంది, వి.డి.ఓ.లగా పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌లో పుట్టినారు. 25 సంవత్సరాలయింది; ఇప్పటికి, కాని ఇప్పటికీ ఈ వి.డి.ఓ.లకు పెరుగుదల ఏమీ లేదు. వి.ఎల్ డబ్ల్యూగా వున్నవారు అట్లాగే వున్నారు. వారితోబాటు 59లో క్లార్క్ అయిన మనిషి, ఈవాళ ఇన్స్‌పెక్టరయి తరువాత ఇ.ఓ.గా పంచాయితీరాజ్‌లో పని చేస్తున్నారు. పెరుగుతున్న ఈ డిపార్టుమెంటులో, వీరిని గురించి ఆలోచించవలసిన అవసరము చాలా వుంది. ప్రజలమధ్య బాధ్యత నెరవేర్చవలసిన వారియొక్క ఉనికిని గురించి తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోలేక పోతున్నాము. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. హౌసింగ్, నైట్స్, సర్వీసెస్ విషయంలో కూడా దృష్టిని కేంద్రీకరించాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. మచీంద్రరావు (సికింద్రాబాద్-కంటోన్మెంట్) :- అధ్యక్షా, పంచాయతీ రాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్, సివిల్ సప్లయిస్ పద్దులను నేను ఆమోదిస్తూ, కొన్ని సూచనలను మీ ద్వారా తెలుపుతున్నాను. ఈ నాడు పంచాయితీరాజ్ ఎలెక్షన్స్, గ్రామపంచాయితీలకు, సమితులకు, అదేవిధంగా జిల్లా పరిషత్తులో ఎస్.సి, ఎస్ టి.లకు రిజర్వేషన్స్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎన్నికలలో కూడా ఏ ధుర్వుటున కూడా జరగకుండా జరిపినందుకు నా అభినందనలు తెలుపుతున్నాను. గ్రామ స్థాయిలో, సమితి స్థాయిలో ఎన్నో అవకత

తవకలు వున్నకూడా, పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ఎమీషనర్‌ను ఏర్పాటుచేసి, ఆయనను సెక్రటేరియట్‌లో పెట్టి, సిబ్బందిని మాత్రం ఐయటనుండి రానుండా తర లించాలని ప్రయత్నము చేసినపుడు స్ట్రైయిక్ చేయడం జరిగింది. సెక్రటేరియట్ వాండ్లకు ప్రమోషన్స్ దొరకపని, ఐయట నుండి రాకూడదని ప్రతిఘటించారు అనాడు. అది సక్రమమైన పద్ధతి కాదు. ఆ విధంగా చేస్తే, వలితాలుండవు, నష్టాలే వుంటాయి. ఈనాడు పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో పంచాయిలీ సమితి వారికి, అధ్యక్షులను ప్రిసైడ్ చేయటానికి అధికారము ఏ విధంగా వుందో, ఎం.ఎల్ ఎ లను కూడా ప్లానింగ్ అండ్ డెవలెప్‌మెంట్‌లో వారిని అధ్యక్షులుచేసి, వారిద్వారా కొన్ని అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహింపబడాలని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాకు ఒక మంత్రిని ఏర్పాటుచేసి, ప్లానింగ్ అండ్ డెవలెప్‌మెంట్ పనులను చేయపలెరని చెప్పినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము, బోర్‌వెల్స్ స్కీము సక్రమమైన పద్ధతిలో జరగాలని చాలా రోజులనుండి చెబుతూ వస్తున్నాను. ఎక్కడయితే మంజీరా వాటర్ లైను పోతున్నదో, ఆ లైనుకు దగ్గరగా వున్న గ్రామాలకు అసగా మల్కాజిగిరి, మత్స్యబొల్లారం, యస్సజాత్ ఆమ్మగూడ గ్రామాలకు దగ్గరగా లైను పోతున్నది. ఆల్వాల్ గ్రామానికి ఏవిధంగా వాటర్ లైను కనెక్షన్ యిచ్చారో. అదేవిధంగా ఈ గ్రామాలకు సిటీ కనెక్షన్ యివ్వాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ నరసింహారెడ్డి గారు అధ్యక్షస్థానములో వున్నారు)

పీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీము విషయంలో, హౌసింగ్ మంత్రిగారు కష్టపడి దానిని సక్రమమైన పద్ధతిలో చేయాలని చేస్తున్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు గారు చాలా ముందంజ వేసినారు. కాని, వల్లభనగర్ కాన్‌స్టిట్యూయెన్సీలో కొన్ని పట్టణాలున్నాయి. ఆ పట్టణాలకు ఈ స్కీము వర్తించలేదని అంటున్నారు. ఎక్కడెక్కడయితే టవున్స్ వుంటాయో, అక్కడక్కడ ఈ స్కీములను వర్తింప జేయాలని కోరుతున్నాను. అక్కడ పీకర్ సెక్షన్ పీపుల్ వున్నారు. ఈ పీకర్ సెక్షన్స్‌కు హౌసింగ్ స్కీము పెట్టాలని కోరుతున్నాను. ఈ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో ప్రతి గ్రామానికి నిత్యావసర వస్తువులు ప్రజలకు సప్లయి చేయాలని ఒక ప్రపోజలు ఉంది. అది ఆక్టోబరు రెండవతేదీన మంత్రిగారు ప్రారంభించారు. దానివల్ల చాలా లాభం ప్రజలకు కలుగుతున్నది. పామాలిన్ ఆయిల్, కిరసనాయిలు, చక్కెర, గోధుమలు, బియ్యం మొదలైనవి సక్రమ పద్ధతిలో గ్రామాలలో సరఫరా

అవుతాయి. దానికి తాలూకా లెవెల్‌లో గోదాములు కూడా కడుతున్నారు. అదే విధంగా యూనాడు చౌక దుకాణాలు షెడ్యూలు ట్రయిబ్స్, షెడ్యూల్డ్ కాస్టువారికి ప్రత్యేకంగా కేటాయించినట్లయితే వారికి నిరుద్యోగ సమస్య నిర్మూలన అవుతుంది. తరువాత హైదరాబాదు మునిసిపల్ ఎలక్షన్సును తొందరగా పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మల్‌కాజిగిరి కొత్తగా వచ్చిన మునిసిపాలిటీ దానికి కూడా ఎలక్షన్సు పెట్టాలి. అంతేకాకుండా ఆ మునిసిపాలిటీ కొత్తగా ఏర్పాటు అయింది కాబట్టి స్పెషల్ గ్రాంటులు దానికి యివ్వాలి. ఎందుకంటే రాష్ట్రంలో మెజారిటీ పంచాయతీలు సక్రమ పద్ధతిలో పన్నులు వసూలు చేయలేదు. అందువల్ల ప్రభుత్వం పొందుతున్న టాక్సులలో యీ మునిసిపాలిటీలకు కొంత కాంపెన్‌సేషన్ క్రింద గ్రాంటు మంజూరు చేయాలి. ఇపుడు మునిసపాలిటిలలో రోడ్లు వైడినింగు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేయడానికి వారికి డబ్బుకావాలి. రైల్వేస్‌కు ల్యాండు కాంపెన్‌సేషన్ క్రింద 80 కోట్ల రూపాయలు యివ్వాలి. ఆ డబ్బు కేటాయింపు జరగలేదు. కాబట్టి దానిని యీ బడ్జటులోనే కేటాయించాలని కోరుతున్నాను. తరువాత కొత్తగా వేయబడిన రోడ్లు సక్రమ పద్ధతిలో నిర్మాణం కావడంలేదు. తరువాత డ్రయినేజ్ స్కీములు పూర్తి కొరకు 60 లక్షల రూపాయలు హైదరాబాదు కార్పొరేషన్ ఖర్చుపెట్టిన తరువాత మిగతా వర్కుకు కెండర్లు పిలిచిన తరువాత మెట్రోపొలిటిన్ వాటర్ స్కీమ్సు వచ్చాయి. సికింద్రాబాదు కంటోన్‌మెంటు ఏరియాలో డ్రయినేజ్ స్కీమ్సుకూడా పూర్తికాకుండా ఉన్నాయి. ఆ స్కీములను వెంటనే పూర్తిచేయాలి. రాష్ట్రంలో యీ ఎయిర్ పొల్యూషన్ కాకుండా ఉండడానికి ఎక్కువ పబ్లిక్ గార్డెన్సు ఏర్పాటు చేయాలి. అట్లాగే వాటర్ పొల్యూషన్ కాకుండా డ్రయినేజ్ స్కీములను కూడా కంప్లీట్ చేయాలి. ఇపుడు ప్రతి టౌనుకు జోనల్ సిస్టమ్ ప్రకారం మాస్టర్ ప్లాన్ ఏదో యిచ్చారు. ఈ మాస్టర్ ప్లాను యూజర్స్ ఆవసరాలు దృష్టిలో పెట్టుకొని కన్‌సాలిడేట్ చేయాలని కోరుతున్నాను. ఈనాడు ఎక్కడ అయితే ట్రాఫిక్ ఎక్కువగా ఉందో అక్కడ క్రాస్‌రోడ్స్ వేసి ట్రాఫిక్ డెర్మినల్స్ ఎక్కువ చేయాలి. అబిడ్స్, కోటి, కాచిగూడా చౌరస్తా మొదలైన చోట్ల సిటీలో చాలాఎక్కువ ట్రాఫిక్ ఉంటున్నది. ఇపుడు కార్పొరేషన్స్‌లో, అర్బన్ డెవలప్‌మెంటు మొదలైన సంస్థలలో ఉద్యోగస్తులకు జీతాలు యిస్తున్నారు. టీచర్సు కాని చిన్న ఉద్యోగస్థులు కాని స్ట్రయిక్‌లు చేస్తేనే గాని వారికి గవర్నమెంటు వారికి యిచ్చిన స్కేల్సు యివ్వడంలేదు. ఏ స్ట్రయిక్‌లు లేకుండానే వారికి గవర్నమెంటు ఉద్యోగస్తులతో సమానంగా స్కేల్సు యిస్తే బాగుంటుంది. ఇపుడు సలావుద్దీన్ ఒవైసీగారు ఓల్డ్ సిటీ పరిస్థితి చాలా భయానకంగా

ఉందని అన్నారు. కాని దానికి 78 కోట్ల రూపాయలు అభివృద్ధికారపు ప్రభుత్వం వారు కేటాయించారు. అక్కడ 40 పెర్సంట్ మొత్తం సిటీలో ఉన్న పాపులేషన్ ప్రకారం ఆ డబ్బు కేటాయింపు చేసి ఖర్చు చేసారు. ఇంతేకాకుండా ఓల్డ్ సిటీ అభివృద్ధి కొరకు 2 కోట్ల రూపాయలు అదనంగా చూడా ప్రభుత్వం యిచ్చింది. ఆ ఓల్డ్ సిటీ డెవలప్ మెంటు కోసము మాజీ ముఖ్యమంత్రులు యిప్పటి ముఖ్యమంత్రి కూడా డబ్బు కేటాయించి అభివృద్ధికి దోహదంచేస్తున్నారు. అంతేకాకుండా అపోజిషన్‌లో ఇండిపెండెంట్‌గా ఉంటూ నేను కాంగ్రెసు ఐ లోకి డబ్బులు కోసం చేరినట్లు అపోజిషన్‌లో ఉన్న మెంబరు గారు అనడం మంచిదికాదు. నేను అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలో ఉన్నపుడు నేను బాగా పనిచేసినందుకు గాను అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు నన్ను కాంగ్రెసు ఐ లోకి తీసుకున్నారు. ఆ విధంగా నేను డబ్బులు కోసం పార్టీ మారలేదని యిక్కడ అందరికి తెలుసు. అందువల్ల యిక్కడ సభ్యులు భాధ్యతతో అటువంటి ఆరోపణలు చేయకుండా ఉండాలని కోరుతున్నాను. ఇపుడు మంత్రిగారి యింటికి ఓల్డ్‌సిటీలో వాటర్ ఉంది కాని ప్రజలకు లేదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. కాని మా ఏరియాలో ఉన్న పురపాలక శాఖా మంత్రి గారికే మంచినీటి వసతి లేదు. వారు బోర్ వాటర్‌ను వాడుకుంటున్నారు. సికింద్రాబాదులో చాలా మందికి మంచినీటి వసతి లేదు. అక్కడ కంటోన్‌మెంటు ఏరియాలో మెర్క్యూరీ లైట్స్ కూడా లేవు. మాజీ ముఖ్యమంత్రి అంజయ్యగారు బలహీనవర్గాల ప్రజలకు ఎక్కువ డబ్బు కేటాయించి వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఆ ప్రకారంగా మా ప్రాంతంలోని కంటోన్‌మెంటు ఏరియాకు ఎక్కువ డబ్బు కేటాయించి అభివృద్ధి చేయాలని మంత్రిగారిని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతిపురం) : అధ్యక్షా యీ కమ్యూనిటి డెవలప్‌మెంటు అనేది బాగుచేయాలనేది యిక్కడ యాభయ్ మంది చెప్పడం జరిగింది. ఒకప్పుడు అధికార వికేంద్రీకరణ ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణమని యీ కమ్యూనిటి డెవలప్‌మెంటు కోసము యీ పంచాయతీరాజ్ ఏర్పాటు చేయాలని రాజ్యాంగరలోనే పొందుపరుచుకొనడం జరిగింది. అటువంటి పంచాయతీ రాజ్ సంస్థల పోషణ జేయాలన్నపుడు యీ నాడు తిరిగి పునరాలోచన జేయకలసిన సమయం అసన్నమైనది. ఎందుకంటే పంచాయతీరాజ్ ఎన్నికల ద్వారా గ్రామాలలో కులం, మతం పేరిట కుటుంబాలలో తగవులు, పంతాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ ప్రకారంగా రాజ్యాంగ మూల సూత్రాలనే వమ్ముచేసే పద్ధతిలో యీ నాడు యీ పంచాయతీరాజ్‌లో పరిస్థితులు ఏర్పడ్డాయి. అటువంటి పరిస్థితులలో అసలు యీ పంచయతీరాజ్ వ్యవస్థ అక్కరలేదేమో అనే విధంగా పరిస్థితులు కల్పించబడుతున్నాయి.

శ్రీ జయరాములు (వనపర్తి) : పంచయతీరాజ్ ఎబాలిష్ చేయాలని గౌర సభ్యులు కోరుతున్నారు కాని యీ మధ్యనే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడడానికి చట్టాలు పాస్ చేసి మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు కూడా నిర్వహించడం జరిగింది.

5-30 p m.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు : నేను ఎబాలిషన్ అవసరమని చెప్పడం లేదు. ఇకపోతే కర్నూలు జిల్లా, కడప జిల్లాతో యీ పంచాయతీరాజ్ స్పిరిట్ అనేది ఏ విధంగా కళ్ళుమూసుకున్నదో యీ పోలీసువారే చెప్పాలి. తరువాత యీ పంచాయితీ సమితి అధ్యక్షులు ఎన్నికల ద్వారా వచ్చారు. పంచాయతీరాజ్‌లో ఎన్నికలు పెట్టామని అంజయ్యగారు గొప్పగా చెప్పారు కాని యీ పంచాయతీ సమితుల అధ్యక్షులు తమకు అధికారాలు పెరగాలి విస్తృతంగా ఉండాలి అంటున్నారు. ఇపుడు ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను పంచయతీరాజ్ సెక్షను విడతీస్తే పంచయతీరాజ్ నాశనమై పోతుంది. పంచాయతీరాజ్ పొలిటికల్‌గా చెడు పరిస్థితులకు ఆలవాలమై పోతుంది. ఇపుడు యీ ఎలక్షన్స్‌లో పంచాయతీ సమితి అధ్యక్షులు నాకు ఓటర్లను తెచ్చి యివ్వలేదు కాబట్టి వారిని వెళ్ళండి అన్నారు. ఇప్పడున్న ఫంక్షన్స్ చాలవట. ఇక్కడ శాసన సభ్యుడు ప్రజల నుంచి ఎన్నికై వచ్చిన వాడు. అనియోజక వర్గానికి సుప్రీం రిప్రజెంటేటివ్ అతడు. పంచాయతీ సమితి అధ్యక్షుడు నేనూ ప్రజల చేత ఎన్నుకోబడినవాడినే అంటున్నాడు. ప్రభుత్వం బంట్రోతును అప్పాయంట్ చేస్తారు. గుమాస్తాను అప్పాయంట్ చేస్తారు. వారికి తేడా లేదన్నట్లు వ్యవహారం చేస్తే ఎట్లా ? సమితులలో జరుగుతున్నది ఏమిటి ? విషయ జ్ఞానం మనకు కలుగలేదు దానిని అనుసరించి వ్యవహారం చేయాలి. ఎన్ ఆర్ ఇ పి క్రింద 5 లక్షల రూపాయలు సమితులకు ఇచ్చారు 10-15 లక్షల ఒక్కక్క రోడ్డు నామినేషను కొరకు వేస్తే కమిటి సజెస్ట్ చేయాలంటారు. అంతాబోగస్. సమితి ప్రెసిడెంటె గ్రామ సర్పంచ్ ఏకమైతే బిడివో సంతకం పెడతాడు. ఇదంతా ప్రభుత్వం చూస్తూ ఊరుకునే దుర్గతి పట్టిందని చెబుతున్నాను. చెక్స్ ప్రాసి ఇవ్వడమే వారి పని ఆ రోడ్డు వేసాం, ఈ చెరువు త్రవ్వించాం-అంటే-ఎంత దుర్వినియోగం కావాలో అంతా అవుతోంది. ఈ విషయాలలో పునరాలోచన అవసరం. ఎన్ ఆర్ ఇ పి కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు నుంచి నడుస్తున్నాయి దీనిని డి ఆర్ డి ఏకి అప్పగించి ఎక్కువ బాధ్యత కలిగిన శాసన సభ్యులకు ఇతర ఆఫీసర్లకు అప్పగించాలి. అంతే కాని లంచగొండి తనానికి ఆలవాలమైన పంచాయితీ సమితులకు ఇవ్వకూడదని మనవిచేస్తున్నాను. సిద్ధాంత రీత్యా పంచాయతీ రాజ్ సిస్టంను పూర్తిగా మార్చవలసిన అవసరం ఉంది. జిల్లాలలో పొలిటికల్ బ్యాలన్స్ అనేది పోయింది, తగవులాటలు ఎక్కువైవాయి. పబ్లిక్ రిప్రెజెంటేవ్ అయిన శాసన సభ్యుడు ఉండగా సమితి ప్రెసిడెంటు అని అక్కడ మరొక

ఇన్‌స్టిట్యూషన్ ఉండపలసిన పనిలేదు. శాసన సభ్యుని సమితి ఎక్స్-ఆఫిషియో హెడ్‌గా ఉంచే పరిస్థితి ఆలోచించాలని కోరుతున్నాను.

There must be a fresh thinking and re-thinking in terms of the experience of the last 30 years. In 1949, Panchayati Raj was established. I was one of the members of the Select Committee. To-day I regret that such a system had really been sponsord not for the betterment of the people but for the loss of the people.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు సభ ముందున్న ఐదారు డిమాండ్ల మీద మాట్లాడపలసి ఉంది. అందరికి అన్నం పెట్టే వెంకటస్వామి గారివి, అందరికి ఇండ్లు కట్టించే శేషశయన రెడ్డి గారివి డిమాండ్లు ఉన్నాయి. ఐట్లలకు సంబంధించి కుటీర పరిశ్రమలకు సంబంధించి మునిసిపాలిటీలకు సంబంధించి ఎన్నో విషయాలున్నాయి. మునిసిపాలిటీల గురించి చెబుతాను. ఈ నాగిరెడ్డి సంపద అంతా సరోజిని పుల్లారెడ్డి గారి వద్ద ఉంది. మనకు 82 మునిసిపాలిటీలున్నాయి. ఇక్కడ హాలులో ఉన్న ఫాన్స్ నా నియోజకవర్గంలో అన్ని గ్రామాలను కలిపినా ఉండవు. 40-42 మొత్తం ఉంటాయి. నేను పోతే చిన్న ఫాన్ ఉంటుంది. తాలూకాలో తహసిల్దారు వద్ద ఉంటుంది. 82 మునిసిపాలిటీలలో హేల్త్ ఆఫీసరు లేడు. దినదినం అడల్టరేషను పెరిగి పోతున్నది. కంట్రోలు చేసే వారెవ్వరూ లేరు. కడప విషయంలో ఇచ్చిన కాల్ ఎటెన్షన్ నోటీసు ఉంది. మెదడు వాపు వ్యాధితో ప్రతి సంవత్సరం 200 మంది వరకు చనిపోతున్నారు మూడు సంవత్సరాలుగా. మనం ఎంత చిన్న చూపు చూస్తున్నామో అర్థం అవుతుంది. ఈ సంవత్సరం 26 మేజరు గ్రామ పంచాయితీలను 65 వేల జనాభా దాటిన కారణంగా మునిసిపాలిటీలు చేయబోతున్నారు. వాటి భవిష్యత్తు కూడా ఇట్లాగే ఉంటుంది. మునిసిపాలిటీలలో డబ్బు దుర్వినియోగం బాగా జరుగుతోంది. ఖమ్మం పెద్ద మునిసిపాలిటి. చైర్మన్ గారి రిపోర్టు చదివితే తొమ్మిది మరుగు దొడ్లు మూడు మూత్రశాలలు ఉన్నాయి. కొన్ని లక్షల పాపులేషన్ గుంటూరులో ఉంటే త్రాగే నీళ్ళకు ఇబ్బంది. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం కొన్న ట్యాంకర్లు నీళ్ల పోస్తుంటే కారుతూనే ఉంటాయి. రేపు కార్పరేషనుగా డిక్లేర్ చేయబోతున్నారు మంత్రి గారు. వారి అవస్థ అట్లా ఉంది. ఇక్కడ మనం చట్టాలు రూల్సు చేసుకుంటాము కాని జనంలో ఎక్కడా కమిట్‌మెంట్ లేదు. మంత్రులలో ఆఫీసర్లలో శాసన సభ్యులలో ఎవరిలోను కమిట్‌మెంటు లేదు. మన దోరణి వేరైపోయింది, దృక్పథం వేరైపోయింది. మునిసిపల్ కార్పరేషన్లకు మునిసిపాలిటీలకు మార్గదర్శకంగా ఉంటామేమో ఆనుకుంటే కాలేకపోయాం. సిమెంటు స్కాండలు చూచాము. సిటీ బిల్డర్సు మంత్రి గారికి తెలుసును.

మాట్లాడడం నుంచి మొదలైనది. మనం ఇచ్చే పర్మిషన్లలో కాని కోటా సిస్టంలో కాని దేనిని ఒక పంధాలో నడుపలేకపోతున్నాము. సిస్టమేజైజ్ చేయలేకపోతున్నాము. ముఖ్య మంత్రి గారి నుంచి క్రిందివరకు సిమెంటు దుర్వినియోగంలో భాగస్వాములే. ఇక్కడ కాదు, ఢిల్లీనుంచే మొదలైనది. మన మంత్రి గారిపైననే పడడానికి నేను సుతరామూ ఒప్పుకోను. ఈ కరప్షన్ గంగోత్రికి ఫౌండేషను ఢిల్లీలో ఉంది. అక్కడ నుంచి పర్మిషను వస్తేనే కదా చేసేది. మునిసిపాలిటీం విధానాన్ని మార్చుకోవాలి. మూడు కార్పరేషన్లు క్రియేట్ చేసాడు. హైదరాబాదులో ఎన్నికలే లేవు. దీనికి తోడు హుడా. అంతా ఒక దానికి ఒకటి ఓవర్‌లాపింగ్, ఇల్లు కట్టుకోవాలంటే హుడా నుంచి అర్బన్ సీలింగ్సు ఆఫీసు నుంచి కార్పరేషను ఆఫీసు నుంచి మూడు చోట్ల నుంచి సముజాయించి, తెచ్చుకోవాలి. ఇదంతా ఎంత ఖర్చు అవుతుందో సామాన్య కుటుంబీకునికి తెలుసు. పర్మిషను కోసం ముగ్గురి వద్దకు ఎందుకు పోవాలి? హుడా మీద నమ్మకం ఉంటే కార్పరేషనును తీసివేయండి. కార్పరేషను బాగా ఉంటే వారికే ఇవ్వండి. మధ్యలో సీలింగ్స్ ఆఫీసు. ఎక్కడనో ఒక చోట సమన్వయం చేయాలి కదా. సరోజిని పుల్లారెడ్డి గారు ధైర్యంగా పనిచేస్తే సమస్య తీరుతుంది. లేకపోతే హుడాకు కార్పరేషనుకు తగాదా వస్తుంది. 1970 నుంచి ఇప్పటివరకు ఎన్నికలు లేవు. పంచాయితీ సమితిలో పనిచేసే పి ఎల్ డబ్ల్యూ—కాళయ్య గారు చెప్పినట్లు—80 సంవత్సరాలుగా ఏ ప్రమోషనల్ ఎవెన్యూస్ లేక బాధపడుతున్నాడు. 80 సంవత్సరాలుగా అట్లాగే ఉంటే ఎందుకు పని చేయాలని వారికి కూడా ఉంటుంది. మునిసిపల్ మంత్రి గారు ఇదివరలో కార్పరేటరు గాను మేయరుగాను కూడా ఉన్నవారు. 89 నెం. తీర్మానంలో డిప్యూటీ కమిషనరు లెవెలు వరకు మునిసిపలైజ్ చేయాలని తీర్మానం చేసారు. ఆ విధంగా చేస్తే అక్కడ పనిచేసే వారికి ఇంటరెస్ట్ పెరుగుతుంది. వారికి ప్రమోషన్లు దొరుకుతాయి. ఇప్పటివరకు అది అమలు కాలేదు. నాలుగైదు సంవత్సరాలై హుడా ఇస్మోంచింది. అందులో పనిచేసే వారికి ఏమీ ప్రమోషన్లు లేవు. ఆఫీసర్సు లెవెలులో ఇతర డిపార్టుమెంట్సు నుంచి వచ్చి వారికి కాపలసిన బూటీ పంచుకుని వెళ్ళిపోతూంటారు. అక్కడనే ఉండేవాడు ఏమి కావాలి? ఏ సంస్థను అయినా నడిపేది అక్కడ పనిచేసే ప్రజలు. వారికి తగిన అవ కాశాలు కల్పించాలి. లేకపోతే మీరు ఎన్ని సంస్థలు ఏర్పాటు చేసినా అవి సరిగా పని చేయవు. పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి రెండు మాటలు చెప్పాలి. నిజానికి ఇందులో ఏమీ కాంట్రవర్సీ లేదు. శాసన సభ్యులను పంచాయతీ సమితి అధ్యక్షులను సమన్వయ పరచే అవసరం ఉంది. సమన్వయం కాకపోతే మంత్రి గారికే ఇబ్బంది. మంత్రి గారికి తెలుసు—ఒక్కక్క సమితిలో 400 మంది టీచర్లు ఉంటే 800 ట్రాన్స్‌ఫర్స్. డిసెంట్రలైజేషను మీద నమ్మకం ఉన్న వారిలో నేనూ ఒకణ్ణి. అక్కడ కూడా మిగతా చోట్ల

మాదిరిగానే ఆవిసీతి చోటు చేసుకున్నది. ఎట్లా దేశాన్ని కాపాడిచాము ? పట్టణానికి 8 కి. మీ లోపల ఉంటే 15 శాతం ఇంటి అద్దె ఎలవన్స్ ఇవ్వాలి. నేను మంత్రి గారి దృష్టికి తెచ్చాను. 40 కి. మీ దూరం ఉన్నప్పటికి 8 కి. మీ దూరం ఉన్నట్లు సర్టిఫికేటు సంపాదించి 80 లక్షల రూపాయిలు తీసివేసారు. బిల్లా పరిషత్తు వారికి తెలుసు. మేమచర్య తీసుకొనకపోతే సత్వం వాటిల్లేది. పంచాయతీ రాజ్ అయినా మరొకటి అయినా ఎక్కడో ఒక చోట చెక్ సిస్టం ఉండాలి. స్టాండింగ్ కమిటీ చేర్మన్స్‌ను పెట్టాము. ఆయనకు అధికారం లేదు. హౌసింగ్ కార్యక్రమం క్రింద వెయ్యి రూపాయిలు సరిపోవు. మేనేజింగు డైరక్టరు ఉత్సాహంగా పనిచేసే వారే. రెండు ఏలకు పెంచి బాగా ఇండ్లు నిర్మాణం జరిగేట్లు చూడండి. రెండు వేలు, నాలుగు వేలు పెట్టడంలో శాసన సభ్యులకు సమితి అధ్యక్షులకు ఇబ్బంది. లేకపోతే ఒకే సిస్టం పెట్టండి—నాలుగు వేలకు తక్కువ ఇండ్లు కట్టడానికి లేదని పెట్టండి. ఈ మంత్రి గారి హయాంలో అందరికి ఇండ్లు కట్టించాలని మరవిచేస్తున్నాను. హనుమకొండ పంచాయతీ సమితి నుంచి దరఖాస్తు వచ్చింది. ఒక మెంబరు సమితికి ఒక లక్షా 11 వేలకు సైకిలు మోటారుకు లోన్ ఇచ్చారట. అక్కడ జనరల్ ఫండ్స్ లేవు. ఎట్లా నడుస్తుందో తెలియకుండా ఉంది. మాకు జీతాలు వేవు, ఏమీ లేవు, మా మీద కూర్చుంటే జరగని పని అంటున్నారు. ఎక్కడనో ఒకచోట వుల్ స్టాప్ పెట్టాలి. ఐ. ఎ ఎస్ ఆఫీసరును జిల్లా పరిషత్తుకు సెక్రటరీగా వేసారు. పంచాయతీ రాజ్‌కు వచ్చిన తరువాత ఆయన పరువు ప్రతిష్టలు కూడా ఉండవు. బాగా రూల్సు, చట్టాలు అమలు చేస్తాడు అనుకుంటాం. ఎక్కడా చప్పుడు చేయకుండా పడుక్కుంటే ఏమి చేసేది ? శాసన సభ్యులకు మంత్రులకు భయపడి రాత్రింలో పని చేయడం లేదా ? ఈ దేశం ఎవరి కొరకు ? రూల్ మైండెడ్‌గా ఉన్న ఐ ఎ ఎస్ ఆఫీసరు ఆ విధంగా ఉంటే ఎవరు పకడ్‌బందీగా పని చేస్తారు ? ఇంకా చెప్పాలంటే స్థైం లేదు కనుక పెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (నందిగామ) :- అధ్యక్షా, పంచాయతీ రాజ్ ఎన్నికలైనవి. వీటి ఫలితంగా పంచాయతీ గ్రామాలు ఎంతో బాగుపడతాయి, రోడ్లు వస్తాయి, నీళ్ళు దొరుకుతాయి, స్కూల్సు బాగుపడతాయి అని ఎన్నో విధాలుగా ఆశ పడి ఎన్నో కలలు కని మౌలికమైన మార్పులతో చట్టం చేస్తారు. బల్వంతరాయిమెహతా కమిటి, వెంగళరావు కమిటి ఇంకా ఎన్నో కమిటీలు చెప్పిన విషయాలు చూచి ఎంతో మంచి నిర్ణయం చేసాం అనిపించుకున్నాము. ఇంట్లో స్థలాలు ఇవ్వడానికి మాటలు త్రవ్వడానికి స్కూలు బిల్డింగ్స్ మరమ్మత్తు చేయడానికి చేతి వృత్తులు వారికి రుణాలు ఇవ్వడానికి ఆపకాశాలు కలిగించారు. 1981 లో చట్ట పాపైతే మంత్రులు నూరారు కాని ఈ చట్టం అమలు చేయకపోవడానికి కారణం ఏమిటో తెలియకుండా ఉంది.

క్యాబినెట్ మినిష్టర్సుకు కావలసినప్పుడే తెల్లవారేసరికి ఆర్డర్సు యిస్తారు. ఎం. ఎల్. ఎ లు యిందులో భాగంగా వుండాలని ఆక్టు పాస్ చేశారు. ఎం. ఎల్. ఎ. లకు సమితి ప్రెసిడెంట్లకు ఘర్షణఅనే పద్ధతిని తీసుకువచ్చి పెడుతున్నారు. వర్గసంఘర్షణ తీసుకువస్తున్నారు. గ్రామాలు ఎట్లా అభివృద్ధి అవుతాయి ? గ్రామాభి వృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? కేవలము మంత్రులకు విలువ వుంటే సరిపోతుందనుకొంటున్నారు. ఎం. ఎల్. ఎ లకు విలువ వుండాలనుకొంటే చేసిన ఆక్టును ఎప్పుడు అమలుచేస్తారు ? ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు కమిటీల ఏర్పాటు గురించి ముఖ్యమంత్రిగారిని అడిగాము. ఎంతకాలము తీసుకొంటారు ? కాలయాపన చేసి గ్రామాభివృద్ధి పోగొడతారా ? వారే సంఘర్షణను పెంచుతున్నారు. ఇప్పటివరకు కాలయాపన చేశారు. డెవలప్‌మెంటు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు వారి సమాధానములో చెప్పాలని మనవి చేస్తున్నాను. సర్పంచ్, సమితి ప్రెసిడెంటు డైరెక్ట్ ఎలక్షన్ కావాలన్నాము. ఈ పనులు చేయాలనుకొన్నాము. ఆక్టు చేశాము. అసలు ఎం. ఎల్. ఎ లు లేకుండా చట్టాన్ని ఎట్లా చేస్తారు ? ఎం. ఎల్. ఎ లకు కూడ అభివృద్ధి కార్యక్రమాలలో భాగము యివ్వండి. ఎం. ఎల్. ఎ ల భాగము గురించి మాట్లాడారు. ఎప్పుడు చేస్తారు ? దీనికి సంబంధించి మంత్రిగారు చెప్పాలి. ఎం. ఎల్. ఎలను ఏమి చేస్తారో తెలుస్తుంది ఈ స్థితి రాకుండా చేస్తే సంతోషించేవారము. పంచాయతీ సమితి ప్రెసిడెంటు ఎన్నిక కాగానే వైస్ ప్రెసిడెంటు, ఎన్నిక స్టాండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి. వారు ఏంక్షన్ ఆఫీసర్‌గా వుంటారు. వేలు ముద్రలు వేసే వారు సర్పంచ్‌లు అయినారు. వారు వచ్చి ఎవరికి ఓటు వేస్తున్నది సమితి ప్రెసిడెంటుకు చెప్పాలి. కోదేశ్వరరావు అని చెబితే సమితి ప్రెసిడెంటు నాగేశ్వరరావుకు మార్క్ చేస్తున్నారు. వైస్ ప్రెసిడెంటు ఎన్నిక, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ ఎన్నిక ఒక జిల్లా అధికారి చేత జరిపించేవిధంగా చట్టాన్ని సవరించాలని మనవిచేస్తున్నాను. పంచాయితీ సమితిలో అభివృద్ధి పనులకు యిచ్చే డబ్బు సరిపోదు. చాల తక్కువ యిస్తున్నారు. ఒక్కొక్క సమితికి కోటి రూపాయలైనా యిస్తే తప్ప అభివృద్ధి జరగదు. రోడ్స్ లేవు. చెరువుల మరమ్మత్తు లేదు. నూతులు లేవు. మా తాలూకాలో 144 స్కూల్స్ వున్నాయి. 70 స్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు. ఏకోపాధ్యాయ పాఠశాలలు వున్నవి. వాటికి బిల్డింగులు లేవు, ఏ అభివృద్ధి పని చేయాలన్నా డబ్బు లేదు. ఎక్కువ డబ్బు లేదు. ఎక్కువ డబ్బు యివ్వాలని కోరుతున్నాను. గ్రామాలలో యిళ్ళు కట్టిస్తామంటే తహశీల్దారు లాండ్ అక్వైర్ చేయరు అక్విజిషన్ ప్రొసీడింగ్స్ ప్రారంభించేటప్పటికి లాండ్ ఓనర్ కోర్టు నుంచి స్టే తీసుకువస్తాడు. స్టేలు యివ్వకుండా ప్రభుత్వం చట్టాన్ని పాస్ చేయాలంటున్నాము. జిల్లాకు 25 లక్షలు యిస్తున్నారు. అంటే తాలూకాకు 2 లక్షలు కూడ రాదు. దీనిని ఎక్కువ చేయాలి.

వుడ్ ఫర్ పవర్ క్రింద కొన్ని పనులు చేశాము. ఇంకా [illegible] డబ్బు యివ్వలేదు. ఎప్పుడు యిస్తారు? వుడ్ ఫర్ పవర్ క్రింద [illegible] పేరుతో పెట్టారు. ఎన్. ఆర్. ఇ. పి. పెట్టాపున్నారు. దీనిక్రింద ఇరిగేషన్ పనులు చేస్తారు. [illegible] లేదు. రోడ్ లేదు. ఊరూర బస్ వేస్తామన్నారు. మా తాలూకాలో [illegible] మిగిలిపోయిన లింక్ రోడ్స్ కట్టాలి. డబ్బు లేదు. ఎట్లాగో మొత్తుకొని కొన్ని గట్టుకొన్నాం. ఏ గ్రామానికి వెళ్ళినా అంటారు. యూరియా బస్తా రేటు రు. 160/లు పుంది. సబ్సిడీ యివ్వండి. ఇక మున్సిపాలిటీలకు కూడా తగిన నిధులు [illegible] యివ్వాలి.

శ్రీమతి జి. ధనలక్ష్మి (నిడుమోలు) : ఆధ్యక్షా, గృహ నిర్మాణ విషయం. హరిజన, గిరిజన, యితర బలహీన వర్గాల పరిస్థితి ఎంతోకష్టంగా వుంది. ఏ మాత్రం నివాసయోగ్యమైన యిల్లు కట్టించి యివ్వలేదని చెప్పవచ్చు. 1971 లో 400 రూపాయల రిమ్మత్తుగల యిల్లు కట్టిస్తామన్నారు. ధరలు పెరిగాయని ఇప్పుడు 1000 రూపాయలు చేశారు. అప్పుడు 400, ఇప్పుడు 1000 రూపాయలకు సమానము. పెంచింది ఎక్కడ? ఇక మీదట అయినా మీరు సెక్షన్స్‌కి యిల్లు కట్టించి యిచ్చే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెడతారని ఆశిస్తున్నాను. ఎన్. ఆర్. ఇ. పి. ఆన్నారు. వర్షాకాలములో నీరు యిళ్ళలోకి పస్తున్నది. చాలా యిబ్బంది పడుతున్నారు. అటువంటి పనులు చేయడానికి ఎన్. ఆర్. ఇ. పి: ఫండ్స్ లేవు అంటున్నారు. ప్రతి సంవత్సరం భూమి శిస్తు రూపేణా, అబ్కారీ క్రింద వచ్చే మొత్తాలు పెరుగుతున్నాయి. సమితులకు ఎక్కువ నిధులు ఎందుకు యివ్వరాదు? పేదవర్గాల వారు గ్రామాలలో చాల యిబ్బంది పడుతున్నారు. కూలి జనానికి ఇకపైన 8 నెలలు పని వుండదు. ఆ 8 నెలలు వారికి పని అయినా కల్పించాలి లేక ఆహారధాన్యాలైనా అందచేయాలని మనవిచేస్తున్నాను.

6-00 p m.

మూడు నెలలు పాటు వారికి ఉపయోగపడినట్లుగా వుంటుంది. అధ్యక్షా, నా తోటి సోదరీమణి, మంత్రిణి అయినా సరోజిని పుల్లారెడ్డిగారికి ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. అనేక మునిసిపాలిటీలలో డ్రయినేజి సౌకర్యములు లేవు మురుగు నీటితో అనేకరకాలైన వ్యాధులు వస్తూ ప్రజలు నానా బాధలు పడుతున్నారు. కనుక అన్ని మునిసిపాలిటీలలో డ్రయినేజ్ సౌకర్యం కల్పించవలసిందిగా ఆమెను కోరుతున్నాను. దివితాలూకాలో, ఇంకా అనేక గ్రామాలలో సాయంత్రం ఆరుగంటలు నుండే రోడ్ల ప్రక్కనే మల విసర్జన చేయవలసిన దుర్గతి స్త్రీలకు పడుతున్నది. ప్రతి గ్రామంలో స్త్రీలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను మునిసిపాలిటీలలో నాల్గవ తరగతి ఉద్యోగులను పెంచితే పట్టణాలు పరిశుభ్రంగా వుండి అనారోగ్య పరిస్థితులు తగ్గుతాయి, అంటురోగాలు తగ్గుతాయి, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది కనుక మంత్రిణి గారు దీనిపట్ల కూడా చర్య తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

श्री शिवलाल। मान्य अध्यक्ष महोदय। १ मे का दिन सारी दुनिया मे मनाया जाता है। मै लेबर मिनिस्टर को मुबारकबाद देता हूँ कि पिछले ३ सालों में मजदूर नेताओं को जैसे कि गोविंदसिंग, महादेवसिंग कनेजयनयलू सरमाराज बहादूर गौड में उनका सम्मान किया गया उन्हे अवार्ड दियेगए। मैं आज मजदूर समस्याओं के बारे में इस सदन मैं कुछ प्रस्ताव रखना चाहता हूँ।

म्युनिसिपल कारपोरेशन या, गवर्नमेंट के एमप्लाईज कि जानिब से जो भी मांग रक्खी जाती है तो उनके बारे में विचार किया जाता है और यह कहा जाता है कि उन्हें पूरा किया जाएगा। लेकिन देखा गया है कि इनको इम्पलिमेंट नहीं किया जाता। उस पर कोई तवजमी नहीं की जाती। अगर प्राईवेट मेनेजमेंट कि जानिब से कोई गलती हो जाती है तो गवर्नमेंट उसको प्रासिक्यूट करती है नोटिस दी जाती है एक्शन लिया जाता है। लेकिन गवर्नमेंट के जो कारपोरेशनस है जैसे कि ए. पी. कन्स्ट्रक्शन कारपोरेशन, फिशरीज कारपोरेशन या म्युनिसिपल कारपोरेशन के इम्पलाईस को अस्पूरेन्स तो दिया जाता है लेकिन उसका इम्पलेमेंट नही होता। मेरा सिफारिश यह है कि जिस तरह प्राईवेट मेनेजमेंट पर इन्डस्ट्रियल एक्ट लागू होता है उसी तरह गवर्नमेंट कारपोरेशनस में भी उसको लागू किया जाए अगर गवर्नमेंट कारपोरेशनस इम्पलाईज कि मांगों को इम्पलिमेंट नही करते हैं तो उनके खिलाफ भी एक्शन लेना चाहिए। जिस वक्त म्युनिसिपल कारपोरेशन के इम्पलाईज कि मांगों के सिलसिले में श्री गोविन्द सिंग भूख हडताल पर बैठे थे तो श्रीमती पुल्ला रेड्डी ने उन्हें अस्पूरेन्स दिया था कि मांगें पूरी की जाएंगी। गवर्नर कि स्पीच में भी इसको लाया गया था कि इन्डस्ट्रियल वर्कर्स को मकानात दिए जाएं गे। अन्जय्या साहब के जमाने मे भी यह प्रस्ताव लाया गया कि इन्डस्ट्रियल वर्कर्स के लिए एक हौजिंग कारपोरेशन बनाया जाएगी और इन्डस्ट्रियल वर्कर्स को मकानात देने की स्कीम पूरी की जाएगी तो इसके लिए ५० लाख का बजेट भी दिया गया और केबिनट का डिसिजन भी हुआ। रूल्स और रेगुलेशनस भी बनाए गए। लेकिन आम तौर पर कुछ भी नहीं हुआ। इसके चैरमेन का अनाव्न्समेंट भी हुआ। यह पालिसी मर्यादा है गवर्नमेंट का पालिसी डीमीजन है। मैं चाहता हूँ कि चीफ़ मिनिस्टर इस पर खास तौर पर ध्यान दे। इसके बारे में वह एक स्टेटमेंट दें।

हैदराबाद कि सुन्दरता बढाने के लिए श्रीमती सरोजिनी पुल्ला रेड्डी जो काम कर रही है मै उसके लिए उनका आभारी हूँ। उनका काम सराहनीय है। वह शेहर की ही नहीं बल्कि हर चीज को अच्ची बनाना चाहती है। वह इसके लिए रात दिन काम कर रही है। उन्होने वाटर सिवेज बोर्ड भी बनाया है। मैं इसके लिए उन्हें मुबारकबाद देता हूँ। एक अवाज धुन्धली सी उठी थी कि २५ पाइंट प्रोग्राम का इम्पलिमेंट करने के लिए स्लमस को इमप्रू करने के लिए एक मास्टर प्लान बनाया जाएगा। २५० स्लमस यहां है जो मास्टर प्लान में शामिल किए गए हैं और

इसकी इम्पलिमेंट भी किया जा रहा है। स्लमक्लियरेन्स बोर्ड बनाने के लिए अडिलेस भी पास हुआ लेकिन क्या रुकावट है मालूम नहीं कि वह बोर्ड अब तक कायम नहीं हो सका। मैं मंत्री महोदय से कहूँगा कि वह जल्द से जल्द इस बोर्ड को बनाएं। जहां पर गरीब लोग बसते है वहां पीने के पानी, शहरों में लाईट का इन्तेजाम नहीं है। मैंने हमेशा यह कहा है कि मेरी कान्सटिट्यन्सी स्लम ऐरिया के तहत आती है। कारवान से ले कर लगरहौज, गोल्कुन्डा, ये ऐसे भी मोहल्ले है जहा पत्थर और पहाड है। वहां सिवेज और डेनेज का तक इन्तेजाम नहीं है। हैदराबाद के बीच में रहने के बावजूद वहां न तो एम. वि. ल्याप्स है न ट्यूब लाईटस है न सड़के अच्छी है वहा इन चीजों का इन्तेजाम होना जरूरी है।

सिटी में मच्छरों कि इक दम से बडी तकलीफ हो रही है। मै समझता हूँ कि जो मेबर्स यहाँ बैठे है उनके खून का मजा भी मच्छर लेते होंगे। इस के बारे में मंत्रीजी विशेष ध्यान दे और दवाई से इनको खत्म कियाजाए। तब हम रात को सुकून से सो सके। कारवान में मुस्लिम आबादी ज्यादा है वहां पानी की इन्तजाम नहीं है वहां के लोगों को दो दो बजे रात तक पानी लेने के लिए ठहरना पडता है। मैं ने रिप्रजेनटेशन भी दिया लीफ इनजिनियर साहब ने अशूरेन्स भी दिया कि वाटर सप्लाई का सिस्टम चेज करेंगे। मै मंत्री जी से कहूँगा कि वह पानी का जल्द इन्तेजाम करें और वहां के लोगों को दो ढ़ो बजे रात तक ठहरने की तकलीफ से बचेंगे।

డాక్టరు ఎస్. చంద్రమౌళి : అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖ గాని కమ్యూనిటీ డెవలప్‌మెంటు గాని ఏదైనా గ్రామాల్లో స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే వుద్దేశముతో ఏర్పాటు చేయబడింది. వికేంద్రీకరణ ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలనను అప్పజెప్పి వారి సుఖసౌఖ్యాలకు వారే పాటుపడాలనే సిద్ధాంతముతో చేయడం జరిగింది. ఈనాడు జరుగు తున్నది ఏమిటి ? ముఠా రాజకీయాలకు ఆలవాలమై కక్షలకు కావేశాలకు స్థానమై ఆ విధంగా గ్రామాల్లో తగాదాలు ఏర్పడి యిప్పటికీ కోర్టులలో నలుగుతున్నవి వున్నవి. ఎలక్షన్లు కండక్ట్ చేశామనే పేరే గాని వాటి ఫలితం శూన్యం. ముఖ్యంగా సమితి ప్రెసిడెంట్లు చూస్తే. వీరిలో నూటికి 90 మంది యారక్ కాంట్రాక్టర్లు, వారి దృక్పథం ఎలా వుంటుందో ఆలోచించండి. లాభము దృష్టితో వున్నవారిని సమాజములో ఆశాంతిని రేకిత్తించే వారిని ముఖ్య సంస్థలకు అధిపతులుగా చేయడం వల్ల ఆ సంస్థలు ఎలా బాగుపడుతాయో ఆలోచించండి. ఈ కమ్యూనిటీ డెవలప్‌మెంటులో ఎడ్యుకేషను చాలా ముఖ్యమైనది. సమితి ప్రెసిడెంట్లు వారి చేతిలో వుండే టీచర్సును రాజకీయ ప్రయోజనాలకు వుపయోగించుకుంటున్నారు. కనుక ఏ విధంగాను ఎడ్యుకేషను డిపార్టు మెంటు న్యాయం చేయడం లేదు. అలాగే హెల్త్, విలేజ్ పానిచేషను కావాలంటున్నాము. ప్రజల ఆరోగ్యం మెరుగు పర్చాలంటున్నాము. ఆ విధంగా దేశ సౌభాగ్యానికి తోడ్పడాలని, సంపదకు వుత్పత్తికి స్థానం కావాలన్నప్పుడు వారి ఆరోగ్యమును కాపాడ

వలసిన బాధ్యత ప్రైమరీ హెల్త్ సెంటర్సు మీద వుంది, వ్యవసాయం మీద అధార పడినవారు నూటికి 90 మంది వున్నారు, ఆలాంటి రైతులకు సరైన విత్తనాలు సప్లయి చేస్తున్నారా ? సీడ్ కార్పొరేషనులో మిశ్ఛీఫ్ వున్నట్లు కనబడుతున్నది. సాయిల్ టెస్టింగ్ సరైన పద్ధతిలో చేస్తున్నారా ? అనేక చోట్ల సాయిల్‌ను టెస్ట్ చేసి యీ పొలానికి యీ ఎరువు వాడాలి, యీ పంటను మార్చాలి అని సలహాలు యివ్వడం లేదు. గ్రామ పశు సంపద గురించి సరైన పద్ధతిలో వ్యవహరిస్తున్నారా ? ముఖ్యంగా చీరాల చూస్తే గాని వానిపాలెం పెద్ద సెంటరు. చుట్టుప్రక్కల 15 గ్రామాలు వున్నవి. రైతులు దీనావస్థలో వున్నారు. వారి పశు సంపదకు ప్రభుత్వం ఏ విధంగాను సహాయం చేయడం లేదు. పశువులకు జబ్బు చేస్తే దాదాపు పది కిలో మీటర్ల దూరములో వున్న చీరాల హాస్పిటల్‌కు రావలసివస్తున్నది. వేటపాలెంలో యిదివరకు పశువుల హాస్పిటల్ వుండే సమితి ప్రెసిడెంట్ల కృషలతో పందిరిపల్లె అనే మారుమూల ప్రదేశానికి మార్చబడింది. దయచేసి నోటు చేసుకొని వేటపాలెంకు తిరిగి ఆ ఆసుపత్రిని తరలించాలని కోరుతున్నాను. పోతే వీకరు సెక్షన్సుకు సహాయం. నూటికి 40 మందికి పైగా దారిద్ర్య రేఖ క్రింద వున్నారని చెబుతున్నారు. గ్రామస్థాయిలో డి పి ఎ పి ఎస్ ఏఫ్ డి ఎ లాంటి స్కీములు వున్నవి. దర్శిక ప్రాంతాలైన కనిగిరి, దర్శి, పొదిలి, అద్దంకి లాంటి ప్రాంతాలలో త్రాగడానికి కూడ నీరు లేదు. పంటలు పండించడానికి వీలు లేకుండా బీటలు వారిపోయి వున్నవి. ఆలాంటి చోట్ల సహాయం చేయపలసిన పద్ధతిలో సమితులు సరిగా పని చేస్తున్నాయా అనేది ఆలోచించాలి. ఎస్ ఆర్ ఇ పి క్రింద యిదివరకు 100 పర్సంటు సెంటరు సబ్సిడైజ్ చేసింది, యిదివరలో జనతా ప్రభుత్వం వున్నప్పుడు చాలా మేలు చేసింది. రోడ్స్ డెవలప్‌మెంటు లేదు, వాటరు స్కార్సిటీ వుంది. స్కూల్ బిల్డింగ్సు ఆధ్వాన్న పరిస్థితిలో వున్నవి. బాగు చేయాలి. యూత్‌కు సరైన శిక్షణ యిచ్చి కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయవచ్చు. లైబ్రరీ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయవచ్చు. హౌసింగు ప్రోగ్రాం క్రింద వేయి బదలు నాలుగువేల రూపాయలు ఆందరికి వర్తింప చేస్తే బాగుంటుంది. వేయి రూపాయలకు యిల్లురాదు. క్యాష్ కాంపొనెంటుతోగాకుండా శ్రమ శక్తితో ఏర్పాటు చేసే పద్ధతిలో యూనిఫార్మ్‌గా నాలుగు వేలు యివ్వవలసిన అవసరం వుంది. ఎ. పి. హౌసింగు బోర్డు గురించి జయపాల్ రెడ్డి గారు చెప్పారు. సెల్ఫ్ ఏంప్లాయిమెంటు వుంది. హ్యాండ్లూం వీవర్సు వున్నారు. వారికి హౌసింగు ప్రోగ్రాం చాలా అవసరం, వారు చినచిన్న గూడులలో నివసిస్తున్నారు. వారికి ప్రయారిటి యిచ్చి యిండ్లు కట్టించవలసిన అవసరం వుంది. మునిసిపాలిటీలు చేయవలసిన పనులు చాలా వున్నవి. సిటి బస్సులను వారు స్వాధీనం చేసుకొని మునిసిపల్ ఆదాయం పెంచవచ్చు. ఎన్విరాన్‌మెంటల్ యింప్రూవ్‌మెంటు స్కీమ్సు పెడుతున్నారు. 'ఎయిర్ పొల్యూషను,

వాటరు పొల్యూషను, సౌండు పొల్యూషను గురించి ప్రత్యేక దృష్టి తీసుకోవలసిన అవసరం వుంది సినిమాలను జాతీయం చేయవలసిన అవసరం వుంది లేదంటే యూనిసిపాలిటీలు పెద్ద స్థలములో సినిమా హాల్స్‌ను కట్టించి - చండీగఢ్‌లో లాగా - ఆక్షను పెట్టి అద్దెకు యిస్తే డబ్బు వచ్చే అవకాశం వుంటుంది. రేటరుకు మిగతా వాటికి స్పెషల్ ఎంప్లాయిమెంటు గురించి చూడాలి చీరాల ప్రాంతములో అనేక మంది చుమిత్తులు, బి సి కి చెందినవారు, హరిజనులు, గిరిజనులు చదువుకున్నవారు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రతిసారి ఎంప్లాయిమెంటు వెళ్ళి రిజిస్టరు చేసుకోవాలంటే ఒంగోలును పోలవలసి వుంటుంది. చీరాలలో సబ్ సెంటరు ఏర్పాటు చేయమంటే మంత్రి గారు పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులకు పాలసీర్ ఎవార్డును ఆరంభించాలి. కోర్టులో వున్న వెండింగ్ కేసును విత్‌డ్రా చేసుకొని మేనేజ్‌మెంటుతో సంప్రదించి వారికి సహాయం చేయాలి. ఉత్పత్తి చేసేవారికి ఎంప్లాయిస్ స్టేటు యిన్సూరెన్సు పథకమును పరిపజేసి సరైన పద్ధతిలో వ్యవహరిస్తే బాగుంటుంది. రూల్ ఆఫ్ రిజర్వేషనును పాటించడం లేదు, ఏ విధంగా చర్య తీసుకోవాలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి ఆ విధంగా చేయాలని చెబుతున్నాను ఇక సివిల్ సప్లయిస్. రైస్‌మిల్స్ వున్నవి, యిమాని పెట్టర్లు, రబ్బరు పెట్టర్లు మొదలైనవి. కావాలని యిన్‌సిస్ట్ చేస్తున్నారు. వారు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ క్రిందకు వస్తారు అది తీసివేస్తు రెండు మూడు బస్తాలు అడించుకొని యింటింటికి వెళ్ళి అమ్ముకునేవారికి సహాయం చేస్తే బాగుంటుంది. అప్పుడు సివిల్ సప్లయిస్ బాగా ఎఫెక్టివ్‌గా పని చేసి రైతులకు ఉపయోగకరంగా వుంటుంది. ఇక రిలీఫ్ అండ్ రీహాబిలిటేషను. మా వద్ద వున్న చీరాల స్పిన్నింగు మిల్స్ గురించి మాట్లాడుతాను. రిలీఫ్ అండ్ రీహాబిలిటేషను క్రింద సిలోన్ రీపాట్రియేట్స్ వచ్చారు. అక్కడ వారికి పని చూపిస్తున్నారు. మిగతా వర్కర్సుకు పని లేకుండా వుంది. వర్కింగ్ కేపిటల్ లేకపోవడం వల్ల చాలా అన్యాయం జరుగుతున్నది. అందుకని వర్కింగ్ కేపిటల్ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, మునిసిపల్ వ్యవహారాల పద్దుపై కొన్ని విషయాలు ప్రభుత్వందృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈనాడు పట్టణాలలో జనాభా విపరీతంగా పెరిగిపోతున్నారు. గ్రామస్థాయినుంచి ప్రజలు వలస పోయి పట్టుగా విద్యకోసం, వైద్యం కోసం, ఉద్యోగం కోసం టౌనుకు రావడం జరుగుతున్నది. కూలివాలి చేసుకునే పేదవారు కూడా టౌనుకు వస్తున్నారు. అందువల్ల టౌన్సులో విపరీతమైన రద్దీ పెరిగి స్లం క్రియేట్ కావడం మనం చూస్తున్నాము. అందుచేత మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రిణి గారిపైన, ఆ సిబ్బంది పైన గురుతర బాధ్యత ఉంది. ఒక మాస్టారు ప్లాను వేసి క్రమబద్ధంగా పట్టణాలలో పారిశుధ్యం చేయకపోతే పట్టణ జీవితాన్ని కాపాడలేము.

ఉన్న మురికి వాడలను ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచించాలి. మురికివాడలు ఏర్పడకుండా క్రమబద్ధమైన ప్రణాళిక చేసి ఆ విధంగా తు. చ. తప్పకుండా అమలు చేస్తే మనం పట్టణాలను అభివృద్ధి చేయగలము రాబోయే 15, 20 సంవత్సరాలకు టౌన్సు ఏ విధంగా ఉండాలి, రోడ్సు ఏ విధంగా ఉండాలి మురికివాడలను ఏ విధంగా నిర్మూలించాలి అని ఒక ప్లాను తయారుచేసుకోవాలి. ఈనాడు శాంక్షను అయిన మాస్టరు ప్లాన్సు ఉన్నాయి. వాటిలో నెల్లూరు కూడా ఉంది. నెల్లూరు జిల్లాకు సంబంధించిన విషయాల గురించి మంత్రిగారికి బాగా తెలుసు. మాస్టరు ప్లాన్సు ఎక్కడైతే శాంక్షనై ఉన్నాయో అవి ఆ ఏరియాలలో ప్రాక్టికల్‌గా అమలు జరుగుతున్నాయా అని ఆలోచిస్తే లేదని చెప్పకతప్పదు. నేను మునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రి గారిని తప్పు పట్టడం లేదు. దానికి ప్రజలు సహకారం కూడా కావాలి. ప్రజలు సహకారం కూడా ఉంటే మురికివాడలను అభివృద్ధి చేయగలము. కాని కొన్ని రోడ్లను, కాలువలను ఆక్రమించుకొని ఉన్నారు. అది కలెక్టర్లు, సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు హౌసు సైట్సుకనికొని మునిసిపాలిటీవారి అనుమతితో, టౌను ప్లానింగువారి అనుమతితో క్రమబద్ధంగా టౌన్సు డెవలప్ చేస్తే తప్ప డెవలప్ కావు. నెల్లూరు 48 చ. కిలో మీటర్ల విస్తీర్ణం. ఆ పట్టణంలో 8 లక్షల మంది జనాభా ఉన్నారు. వారు నిళ్ళు లేకుండా, పారిశుధ్యపు వసతులు లేకుండా, లైట్సు లేకుండా టౌనుకు సంబంధం లేకుండా చాలా దూరంలో ఉన్నారు. దానికి చుట్టుప్రక్కల గ్రామాలను కలిపి ఒక ప్రణాళిక తయారు చేయడం జరిగింది. జనాభా ఎక్కువ ఉన్న మునిసిపాలిటీలకు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని ఇవ్వడం జరిగింది. వరంగల్, తిరుపతిలకు ఈ మధ్య ఇవ్వడం జరిగింది. నెల్లూరులో 8 లక్షల జనాభా ఉండి 48 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం ఉన్నప్పుడు దానికి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని ఏర్పాటు చేయలేదు. కాబట్టి దానిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డ్రెయినేజి విషయం ఒకటి మనవిచేస్తాను కేంద్ర ప్రభుత్వం ఒక ఆదేశం జారీ చేసింది. ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారం సెప్టిక్ లెట్రీన్సు, డ్రెయినేజీ ఫేసిలిటీను రెండు దశాబ్దాల కాలంలో పూర్తిచేయాలని. నెల్లూరులో 1950వ సంవత్సరంలో 80 లక్షల రు. లతో డ్రెయినేజి స్కీము ప్రారంభిస్తే చేయవలసిన దానిలో ఒక భాగంలో మాత్రమే చేసారు. అనాడు ఆ పట్టణంలో 80 వేలు జనాభా ఉన్నప్పుడు 4 వేల కనక్షన్సు ఇవ్వవచ్చుననుకుంటే ఒక వెయ్యి కూడా తీసుకోలేదు. ఇప్పుడు పెరిగిన జనాభా దృష్టిలో ఉంచుకుంటే మనం వన్‌థర్డు కాదు కదా ఫస్టింత్ ఏరియాను కూడా చేయలేదు. దానిని దృష్టిలో ఉంచుకొని మునిసిపాలిటీస్ యొక్క ఫండ్సును మనం అభివృద్ధి చేయాలి. గత సెషనులో మునిసిపాలిటీల ఫండ్సును ఏ విధంగా ఎక్కువ

చేయాలనే విషయంలోను, ఇతర విషయాలలోను టౌన్‌షిప్ సెక్రటరీని ఏర్పాటు చేసారు. వనరులు లేకుండా సౌకర్యాలు చేయాలనేది సాధ్యం అయ్యేది కాదు. ఇప్పుడు సినిమా హాల్సు ఉన్నాయి. వాటిని అదుపు చేసే అధికారం లేదు. కమీషనరు పోయి తనిఖీ చేయవచ్చు కాని శిక్షించే అధికారం లేదు. దానిమీద సేల్సు టాక్సు కోల్పో తున్నాము ఎన్విరాన్‌మెంటల్ స్కీమ్సు ఉన్నాయి. 1982-83 సం 474 లక్షలు ఇచ్చారు. అది చాలదు. సగం మంది ప్రజలు ఈనాడు స్లమ్సులో నివసిస్తున్నారు అందు చేత ఆ మొత్తం ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. పాత ఏరియా చాలా అభివృద్ధి జరుగుతున్నది. ప్రభుత్వం వారికి క్వార్టర్సు కట్టించాలని మనవిచేస్తున్నాను. వారికి హౌసు సైట్సు లేవు. కావలసిన కనీస సౌకర్యాలను అయినా కలుగ చేయాలని మనవిచేస్తున్నాను. స్త్రీల మరుగుదొడ్లు గురించి శ్రీమతి ఛాయాదేవి గారు చెప్పారు. రెవిన్యూవారు మునిసిపల్ కమీషనరును లెక్క చేయకుండా డైరక్టర్ ఆఫ్ టౌను ప్లానింగు అనుమతి లేకుండా నెల్లూరులో వారికి తోచినట్లు పట్టాలు ఇవ్వడంవల్ల స్త్రీలకు మరుగుదొడ్లు కట్టడానికి స్థలం లేదు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల యాక్టును 1965వ సంవత్సరంలో సవరించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నటువంటి రూల్సును క్రోడీకరించి ఆనాటి అవసరాలకు తగినట్లు చేసారు. బిల్డింగ్సు కట్టుటకు అనుమతి ఇచ్చే విధానంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. మీరు చట్టంలో చెప్పిన ప్రకారం బిల్డింగ్సు ఎక్కడా లేవు. మనకు రావలసిన రాబడి తగ్గిపోతున్నది. అందుచేత మీరు దానిని సవరించండి ఓల్డు టౌన్సులో మీరు రూల్సును కొంచెము సడలించి చేస్తే బాగుం టుంది. జోనల్ రెగ్యులేషన్సును ఓల్డు టౌన్సులో స్ట్రిక్టుగా అమలు చేయాలని చెప్పారు. 30 అంకణాలు ఉంటే అందులో సగం ఓపెన్ ప్లేస్ వదిలి పెట్టాలి. ఇరు వైపుల 5 అడుగులు వదలిపెట్టాలి. మరల ముందు భాగం 5 అడుగులు, వెనుక భాగం 10 అడుగులు వదలిపెట్టాలి. ఓల్డు టౌన్సులో ఇది సాధ్యమా? ఈనాడు మనం బలహీన వర్గాలకు 10, 12 అంకణాలు ఇస్తున్నాము. 5 అడుగుల ఓపెన్ ప్లేసు నిర్దేశిస్తే ఆ ప్లాను కోసం హైదరాబాద్‌కు రావాలంటే కష్టం. మునిసిపాలిటీలలో చిన్న చిన్న ప్లాన్సుకు అనుమతి ఇచ్చుటకు సహకరించాలని కోరుతూ ఇంకా మాట్లాడవలసిన విష యాలు చాలా ఉన్నా అధ్యక్షులవారు టైము లేదని అనడంవల్ల సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, ఈమధ్య విజయవాడ కార్పొరేషను చైర్మన్‌కు కొన్ని అధికారాలు ఇవ్వబడ్డాయి. అది సరిపోదు. దానికి సమగ్రమైన చట్టం తీసుకొని రావలసిన అవసరం ఉంది. క్రియాశీలమైన చట్టం తీసుకొని రావలసిన అవ సరం ఉంది. వారికి అదనంగా అధికారాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మంత్రిగారు

ఈ విషయాలన్నీ ఆలోచించి వెంటనే సమగ్రమైన ఒక చట్టాన్ని తీసుకొని రావాలని కోరుతున్నాను.

6–30 p.m.

పంచాయతీరాజ్ గురించి నేను కొన్ని సూచనలు చేస్తాను. పంచాయతీరాజ్ ఎన్నికలు చాలకాలం తరువాత జరిపారు. ఈ ఎన్నికలనుండి మనం కొన్ని గుణపాఠాలు నేర్చుకోవలసి ఉంది. ఎన్నో అవకతవకలు జరిగినాయి. అవినీతి జరిగింది. అక్రమ పద్ధతులలో ఇతర పద్ధతులలో ఈ ఎన్నికలు జరిగినాయి. కాని ప్రత్యక్ష ఎన్నికలు జరగడం ముదావహం. సంతోషించవలసిన విషయం. దీనికి ప్రధాన కారణం, ఈనాడు ఈ అవకతవకలకు ప్రధాన కారణం ఈనాడు మన రాష్ట్రాన్ని పాలించే పార్టీ దాని యొక్క కులతత్వం. దానికి ఆ పార్టీయే బాధ్యత వహించవలసి వస్తుంది. కాని ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నికలు జరిగినాయి. కాని మనం చేసేది ఎన్నికలు మటుకే కాదు. ఈనాడు ప్రజాస్వామ్యాన్నే గాని వికేంద్రీకరణే గాని మనం చూసినట్లయితే మరకు నర్సింహంగారి రిపోర్టు ఉన్నది. తరువాత అశోకమెహతాగారి రిపోర్టు ఉన్నది. ఇవి రెండూ గమనించవలసిన అవసరం ఉన్నది. చాల మంది మిత్రులు కూడా ఎంతో మంది నివేదికలు ఇచ్చారు. ఈనాడు స్వయం పోషకత్వం స్వయం వనరులు అవి సృష్టించుకోవలసిన అవసరం ఉన్నది. పంచాయతీలకు మీరు ఇప్పుడు పాలుపోత విధానం ప్రవేశపెట్టారు. ఈ విధానంతో మన రాష్ట్రంలో ఉన్న 2800 గ్రామాలను మనం ఎట్లా అభివృద్ధి చేస్తాము. అభివృద్ధి చేసుకోవాలి. వారికి స్వయం వనరులు కావాలి. పంచాయతీలకు కావాలి, సమితులకు కావాలి; జిల్లా పరిషత్తులకు కూడా కావలసిన అవసరమున్నది. ఎక్సయిజు ఆదాయం ఉన్నది. రివెన్యూ ఆదాయం ఉన్నది. కమ్మర్షియల్ టాక్సు ఆదాయం ఉన్నది. మగర్ కేన్ ఆదాయం ఉంది. ఈ ఆదాయం నుండి పంచాయతీలకు సమితులకు జిల్లా పరిషత్తులకు కేటాయించవలసిన అవసరం కూడా ఉన్నది. అప్పుడే స్వయం పోషకత్వం వస్తుంది. మీరు ఎన్. ఆర్. ఇ. పి. అని చెప్పి లేకుంటే ఏదో జనసంఖ్యనుబట్టి లేకుంటే మాచింగు గ్రాంట్సు అని చెప్పి ఏ విధంగానో చెప్పి మీరు ఈ పాలుపోత విధానంవల్ల స్వయం పోషకత్వం రాదు. నా సూచనలు మీరు అంగీకరించాలి, పరిశీలన చేయాలి. అదే కనుక జిల్లా పరిషత్తుకి కనీసం ఒక కోటి రూపాయలు ప్రతి సంవత్సరం వాళ్ళ వనరుల ద్వారా రావాలి. అట్లాగే ప్రతి పంచాయతీకి 50 లక్షలు రావాలి. అట్లాగే ప్రతి పంచాయతీకి మరి కనీసం 50 వేల రూపాయలు ఒక ఆదాయం వారి స్వంతం క్రింద వచ్చినట్లయితే ఈనాడు గ్రామీణ ప్రాంతంలో బ్రహ్మాండంగా అభివృద్ధి అయి గ్రామాలు స్వయం పోషకత్వం, స్వయం పరిపాలన ఒక రామ రాజ్యంగానే గాక ఒక వేరే విధంగా ఒక బ్రహ్మాండమైన రాజ్యం

పస్తుంది. కాబట్టి ఇవి మీరు గుర్తుంచుకోవలసిన అంశాలు ఉన్నాయి. ఆర్. అండ్ బి. శాఖ కూడా పంచాయతీలకు జిల్లా పరిషత్తు అప్పగించి చాలా పనులు చేయాలి. అట్లానే రహదారి ఉంది. ఎడ్యుకేషను ఉంది, వైద్యశాఖ కూడా ఉన్నది. డబ్బులు కేటాయించండి. వైద్యశాఖను కూడా జిల్లా పరిషత్తుకు అప్పగించండి. సూపర్‌వైజు చేసేందుకు మీరు అప్పగించండి. కాబట్టి ఇన్ని సమస్యలు మూలం పరిష్కారం చేయవలసిన అవసరం ఉన్నది. కాబట్టి ఎం. ఎల్. ఎ. లకు సమితి అధ్యక్షులకు కొంచెం అధికారం ఏర్పరుచుకున్నది. దానికి ప్రధాన కారణం ఈ ప్రభుత్వం అనుసరించే విధానాలే. ఎందుకంటే ఎం.ఎల్.ఏ. కూడా ప్రజలచే ఎన్నుకోబడి వాడు; సమితి అధ్యక్షులు కూడా ప్రత్యక్షంగా ఎన్నుకోబడినవారు. కాబట్టి ఇద్దరకు తగాదా వచ్చినట్లయితే ఆ యొక్క సమితిలో ఏమి అభివృద్ధి జరుగుతుంది? ఆ గ్రామాలు గాని ఆ కాన్స్టిట్యూయన్సీ గాని ఏమి అభివృద్ధి జరిగే అవకాశం ఉండుంది? కాబట్టి మీరు ఇద్దరిని సమన్వయం చేయవలసిన అవసరం ఉంది. వారు సమిష్టి బాధ్యత నిర్వహించేందుకు వారిని ఒక విధంగా కన్విన్సు చేసి వాళ్ళను పిలిచి వారు ఏ విధంగా కార్యక్రమాలు నిర్వహించాలి అనేవి ఈ ప్రభుత్వం చెప్పవలసిన అవసరం కూడా ఉన్నది. పంచాయతీ ఛాంబరు అని ఉన్నది. దానికి ఏమి కార్యక్రమం ఉంది? అసలసలుగా అసమర్థులను పంచాయతీ మెంబర్లుగా పెట్టి ఒక శాసనసభ్యుని పెట్టి పిపరీతంగా ప్రజాధనాన్ని మీరు దుర్వినియోగం చేస్తున్నారు. ఎందుకు మీరు దీనిని రద్దు చేయరు? దీని కార్యక్రమం ఏమి ఉన్నది? అని నేను అడుగుతున్నాను. వెంటనే మీరు పంచాయతీ ఛాంబరును రద్దు చేయాలి. వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా చేయాలి. ఈమధ్యనే సివిల్ సప్లయిను ద్వారా గాసు నూనె, చక్కెర, బియ్యము గ్రామాలకు సరఫరా చేయడంలో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. దాని పర్యవసానంగా గ్రామీణ ప్రాంతాలకు సివిల్ సప్లయిస్ సరుకులు పోతున్నాయి. చాలమంది అన్నారు. సివిల్ సప్లయిను చాల లాసుతో కూడుకున్న శాఖ అని. దుర్వినియోగంతో కూడుకున్న శాఖ అని అనే వారు. వెంకటస్వామిగారికి కాస్త కృతజ్ఞతలు చెప్పుకోవాలి. రెండు కోట్ల రూపాయలు మనకు లాభం వచ్చింది. కాని అంతటితో వారు సంతృప్తి పడవలసిన పనిలేదు. ఇంకా చాల కార్యక్రమాలు మనం నిర్వహించవలసిన అవసరం కూడా ఉంది. దీనితోపాటు ఈనాడు నిత్యావసర వస్తువులు గ్రామీణ ప్రాంతాలకు గ్రామాల ప్రజలకు అందాలి. గాసు నూనె మందులు, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువులు ఎన్ని ఉన్నాయో అన్ని కూడా ఈ సివిల్ సప్లయిస్ చేపట్టవలసిన అవసరం ఉంది. మంత్రిగారు సోవియట్ యూనియన్ కూడా దర్శించారు అక్కడ ఉన్నటుపంటి పంపిణీ విధానం ఇక్కడ ఈ రాష్ట్రంలో చేపట్టాలి అంటే అది సాధ్యమయ్యే పనికాదు. అది వారు అర్థం చేసుకోవాలి. సైంటిఫిక్

సోషలిజంతోనే అది సాధ్యం అవుతుంది. వారు సోవియట్ యూనియన్ పోయివారుగాని అక్కడ జరుగుతున్న పంపిణీ విధానాన్ని గురించి వారు ఒక్క మాట కూడా చెప్పలేదు. పెర్సనల్‌గా అడిగితే వారు ఏమంటారు అంటే మనం ఈ పద్ధతిలో ఉంటే నూరు సంవత్సరాలకు ఆ పంపిణీ విధానం వస్తుందేమో అంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా కొంచము ఆలోచించి ఆ పంపిణీ విధానం అంత జోరుగా ప్రహ్మాండంగా చేపట్టకున్నా గాని అందులో కొన్ని ఉదాహరణలు తీసుకుని ఇక్కడ పంపిణీ విధానం చేపట్టినట్లయితే ఈ పంపిణీ విధానంలో మనకు కోట్లకు కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అది చేపట్టమని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గత 25 సంవత్సరాల నుంచి ఈ గ్రామ పంచాయతీరాజ్‌తో నాకు సంబంధం ఉంది. పంచాయతీరాజ్ ఫారమ్ చేసిన తరువాత 482/3 లెటరులో గ్రామ పంచాయతీ ఫారమ్ అయిందని చెప్పి ఆ గ్రామ కరణం చెబుతారు. 482/3 లెటరులో ఆ పోరంబోకు ఎక్కడ ఉందో కూడా పంచాయతీరాజ్ ఫారమ్ అయిన తరువాత ఈనాటివరకు తెలియదు. గ్రామాలలో ఒక అయోమయ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర మొత్తానికి సంబంధించిన విషయం ఇది. లెటర్ నెం. 482/81 ప్రకారం పోరంబోకులన్ని గ్రామ పంచాయతీకి చెందినట్లు చెప్పారు. అయితే ఏ పోరంబోకు ల్యాండ్ ఎక్కడుందో, పంచాయతీ అధ్యక్షునికిగాని, పంచాయతీకి గాని తెలియదు పంచాయతీ వాద్దులు కూడా ఏ వైపు నుండి ఏ వైపువరకు వుందో కూడా పంచాయతీ వారికి తెలియదు, రెవిన్యూ వారు చెప్పరు. ఈ విధంగా గ్రామ పంచాయతీ అయోమయ పరిస్థితిలో వుంది. పంచాయతీరాజ్ పెద్ద డిపార్టుమెంటు. రామభూపాల్‌రెడ్డిగారు యువకులు, చదువుకొన్నవారు. పట్టుదలగలవారు, ఉత్సాహవంతులు. వారి శాఖను చేపట్టిన తరువాత ఈ శాఖ త్వరితగతిని అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. పంచాయతీరాజ్ ఫార్మేషనయి 20 సంవత్సరాలయింది. అయినప్పటికి, పీరి వాయాములో బాజుపట్టిన కాగితాలు డబ్బాలలోనుంచి బయటపడుతాయని అనుకొన్నాము, కాని బయటపడలేదు.

ఎస్. ఆర్. ఇ. పి. వుంది. అందులో సెంట్రల్ గవర్నమెంటు గైడ్‌లైన్స్ యిచ్చింది. దీనిని ఎవరు చేపట్టాలో, ఎవరు ఆర్డర్సు వేయాలో, ఏ రోడ్డు వేయాలి అని కొన్ని గైడ్‌లైన్స్ యిచ్చారు. అయితే ఎవరూ దానిని పాలో కాలేదు జిల్లా పరిషత్తులో చూచినా, పంచాయతీ సమితిలో చూచినా కూడా, ఆసలు మెట్ట ప్రాంతాలలో ట్రవుబ్, కరువు వచ్చినపుడు, సైక్లోన్ వచ్చినపుడు గ్రాంట్లు వస్తాయి. దానితో ఒక రోడ్డు

నాలుగు కిలోమీటర్లో, మూడు కిలోమీటర్లో వేస్తాము. ఆ విధంగా వేయగా, మిగతా రోడ్డు మిగిలిపోయింది. దానిని గురించి రిప్రజెంట్ చేస్తే, జిల్లా పరిషత్తు చైర్మన్ గాని, సమితి అధ్యక్షులు గాని వినే స్థితిలో లేరు. పంచాయతీరాజ్ కమిషనర్ వున్నారంటే ఆ డిపార్టుమెంట్ ఏమి పని చేస్తున్నది తెలియదు. అందుచ్లల వీరిని గురించి చెప్పక తప్పలేదు. పంచాయతీ అధ్యక్షులుగా ఎలెక్ట్ అయిన ఎస్.సి లకు నెలకు 100 రు. లు యిచ్చారు. ఎ. సి. లు కాకుండా, ఎలెక్ట్ అయిన ఎకనామిక్లీ బాక్వర్డ్ క్లాస్వారికి (అధ్యక్షులుగా) నెలకు రు. 100 ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎన్.ఆర్.ఇ.పి పంచాయతీలో ఒక భాగము. నా నియోజకవర్గములో కంచికచెర్ల వుంది. ఆది సమితి హెడ్క్వార్టరు, తాలూకా హెడ్క్వార్టర్. ఆరు మాసాల క్రిందట 18 లక్షల ఖర్చుతో ఒక స్కీము చేపట్టారు. మంత్రిగారు చూచారు, సి.ఎం. గారు, సి ఇ. గారు చూచారు. 18 లక్షలు ఖర్చు అయింది. ఓపెన్ చేసే డేట్ కూడా తెలియజేశారు. కాని అది ఫెయిల్ అయింది. ఆరు మాసాలయినా చూచే నాధుడు లేడు కె. ఎల్. రావుగారు మాకు పార్లమెంటు మెంబరుగా వున్నపుడు, సీటిలోని ప్లోరైడ్ కంటెంట్ను గురించి 47 లక్షలతో దాన్ని చేపట్టారు. 40 లక్షలు ఖర్చు కూడా అయింది 60 ఎకరాలు రైతుల దగ్గర నుండి ఎకరా 3 వేలకు కొని యిచ్చారు. త్రాగే వాటరులో ప్లోరైడ్ కంటెంట్ తాతా ముత్తాతల పితామహుల కాలము నుండి వుండడం జరుగుతూ వస్తున్నది. ఆది మంచి వాటరు కావాలనే అభిప్రాయంతో 60 ఎకరాల భూమిని ప్రభుత్వానికి యిచ్చాము. ఎపుడో సంవత్సరము క్రిందటనే యింకో లక్ష రూపాయలతో అయిపోవలసి వుండవలసింది. దానిని గురించి ఇంతవరకు పట్టించుకొన్నవారు లేరు.

టీచర్ల ట్రాన్స్ఫర్సుకు సంబంధించి చూచినట్లయితే, మంత్రిగారు ఇక్కడ వున్నారు. 20-7-82 తరువాత యిచ్చిన ఆర్డర్సు చెల్లవని ప్రతిపక్ష నాయకుల, మంత్రి సమక్షమున... (బెల్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- త్వరగా ముగించండి. 7-30 కి అడ్జర్న్ చేయాలి.

ఎన్. నరశింహారెడ్డి :- ఇది మేజర్ డిమాండ్. కొద్దిగా మాటాడండి అని అంటే ఎట్లా? కావాలంటే పొడిగించండి టైం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్రతి సమస్యమీద, ప్రతి డిమాండుమీద అందరు మాట్లాడండి. నాకు అభ్యంతరము లేదు. కాని టైంను అడ్జెస్టు చేసుకొని మాట్లాడండి. సభ్యులు నాతో కోపరేట్ చేయాలి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇందులో టీచర్ల బదిలీల విషయంలో 20 వ తేదిని ఒక గైడ్‌లైన్‌గా పెట్టారు. 21వ తేది తరువాత ఆర్డరు చెల్లవని అన్నారు. 22 వ తేది నందిగామ పంచాయతీ సమితిలో 82 మంది టీచర్లను బదిలీ చేస్తే వారు రిప్రజెంట్ చేశారు. దానిమీద యిచ్చిన ఆర్డరును సస్పెండ్‌చేస్తే, ఇంతవరకు ఆ ఆర్డర్సు ఇంప్లిమెంట్ కాలేదు. మంత్రిగారు యిచ్చిన ఆర్డరుకు వ్యాల్యూ లేదా ? ఎర్లియర్ ఆర్డరును సస్పెండుచేస్తూ యిచ్చిన ఆర్డర్సును ఇంప్లిమెంట్ చేయకపోవడంవల్ల, ఉపాధ్యాయులు జాయిన్ అవకుండా, గాలిలో తిరుగుతున్నారు. మాకు అధికారము లేదని చెబితే వారు వెళ్ళి జాయిన్ అవుతారు. ఉపాధ్యాయుల పరిస్థితులను సాకల్యంగా పరిశీలన చేయండి. (బెల్)

శ్రీ ఎం. జయరాములు :- అధ్యక్షా, పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగి. సర్పంచులు, సమితి ప్రెసిడెంటులు, జెడ్.పి. చైర్మన్లు పని చేస్తున్నారు. కాని కొత్తగా వచ్చిన ఎన్. సి; బి. సి; సర్పంచులు ఎవరయితే పని చేస్తున్నారో వాళ్ళకు చట్టము తెలియకుండా వుంది. అందువల్ల, మంత్రిగారిని కోరేది ఏమిటంటే పంచాయతీ సర్పంచులందరకు ఒక ట్రెయినింగ్ సెంటర్ లాంటిది పెట్టి, వాళ్ళకు చట్టములోని విధుల గురించి మరియు డి.సి; బిల్సు ఎలా తయారుచేయాలి వగైరా విషయాలపై శిక్షణయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. పనికి ఆహారం పథకం క్రింద రోడ్లు చేకవ్ చేయడం జరిగింది. కాని ఆ రోడ్లు మధ్యంతరంగా నిలిచిపోయాయి. ఆ రోడ్లు కంప్లీట్ చేస్తే బాగుంటుంది. స్కూలు బిల్డింగులు, డ్రింకింగు వాటర్ స్కీములు, నూతులు యివన్నీ కూడా పంచాయతీరాజ్ ద్వారా చేయాలంటే అవి కంప్లీట్ కావడంలేదు. ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రామ్సుక్రింద సమితులలో కొన్ని స్కీమ్సు మాత్రమే వారు తీసుకుంటున్నారు. అందువల్ల పుడ్ ఫర్ వర్క్సు ప్రోగ్రాము క్రింద కంప్లీట్ చేయవలసినవాటిని వెంటనే ప్రభుత్వం కంప్లీట్ చేసేట్లు చూడాలని కోరుతున్నాను. పంచాయతీరాజ్‌వారికి ఏమో నిధులు సరిపోవడం లేదు. ఇపుడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్లకు యీ స్కీమ్సు విషయంలో ఏమీ అధికారాలు ఉండడం లేదు. మన రాష్ట్రంలోని గ్రామాలలో చాలా చోట్ల రోడ్లు బాగా లేకపోవడంవల్ల కేపటం వాగులు వేసుకొని మగవారు దూరాన ఉన్న బావులలో నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. ఆంతేకాకుండా చాలా ప్రాంతాలు మరికివాడలుగానే ఉంటున్నాయి. వాటిని బాగు చేయాలి. తరువాత గ్రామాలలో చాలా శివార్లలో చెరువులు ఉన్నాయి. చాలా కుంటలు కూడా ఉన్నాయి. వాటిని మన మత్స్య శాఖవారు బాగా ఉపయోగించుకొని వాటిలో చేపలు పెంచితే ఎక్కువ ఆదాయము వస్తుంది. తరువాత గ్రామాలలో ఉన్న బంజరు భూములో చాలా చెట్లు పెంచడానికి అస్కారం ఉంది. అట్లా చెట్లు పెంచితే పంచాయతీ సమితులకు ఆర్థిక వనరులు కూడా

పెరుగుతాయి. ఆ ఆర్థిక వనరులతో సమితిలలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట వచ్చును. తరువాత గ్రామాలలో పండిన పంటలు మార్కెటు యార్డులకు తీసుకువెళ్ళే ముందు కాటా, కొలగారం వేసే పద్ధతి ఉంది. ఆ పద్ధతి ప్రకారం లభించే డబ్బు పంచాయతీలవారికే లభించేట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత గ్రామాలలోని తగాదాలు తీర్చేందుకు యిదివరకు సర్పంచులే కోర్టులుగా వ్యవహరించి సమస్యలు పరిష్కారం చేసేవారు, ఆటాగే వారికి ఆ అధికారాలు యిస్తే యిపుడు కూడా బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత గ్రామాలలో బావులు బట్టలు ఉతుక్కునేందుకు నీళ్ళు కావాలి. ఆ నీటికోసం చాలా దూరం బావులు బోవలసివస్తున్నది. దానివల్ల చాలా బాధపడుతున్నారు కాబట్టి గ్రామాలలో ధోబీఘాటలు ఏర్పాటు చేసి వీరి ప్రజలకు సౌకర్యం చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

7–00 p.m.

శ్రీ సి. జంగారెడ్డి :- అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని వెంటనే అరెస్టు చేయించాలని కోరుతున్నాను. మినిమం వేజెస్ చట్టం పంచాయతీరాజ్ శాఖలో అమలు చేయడం లేదు. లేబరుకు రు. 6 లు ఇస్తున్నారు. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీమ్ క్రింద రు. 6 లు ఇస్తే దానితో ఎవరైనా పని చేస్తారా ? రైతులు కూలివానికి ఆ విధంగా ఇస్తే బాండెడ్ లేబరు క్రింద తీసుకుని బుక్ చేసే సందర్భంలో ఎన్ఆర్ఇపి క్రింద రు. 6 లు మినిమం వేజ్ ఇవ్వాలని ఉత్తరువులు జారీ చేసిన మంత్రిగారిని ఎందుకు అరెస్టు చేయరు అని అడుగుతున్నాను. ప్రభుత్వంలోనే మినిమం వేజెస్ చట్టం అమలు కాకపోతే బైట ఎట్లా ఇంప్లిమెంటు అవుతుందని అడుగుతున్నాను. ఎన్ఆర్ఇపి క్రింద లేబరుకు డైరక్టు పేమెంటు కావాలి. ఎక్కడైనా జరుగుతోందా అని అడుగుతున్నాను. డైరెక్టు పేమెంటు ఎక్కడా జరగడం లేదు. కంట్రాక్టర్ల ద్వారా సూపర్వైజర్లు పని చేసుకుంటూ కంట్రాక్టర్ల సూపర్వైజర్ల దయాదాక్షిణ్యంపై లేబరు బ్రతుకుతున్నారు. మనలను మనం ఆత్మవంచన చేసుకుంటున్నామని చెప్పకతప్పదు. డైరెక్టుగా పేమెంటు చేసినట్లు లేకపోతే ఇవ్వరు కనుక మధ్యలో ఏజెంటు డైరెక్టు ఇచ్చినట్లు చూపిస్తున్నాడు, కాలితో వ్రేలితో ముద్రలు వేసి తీసుకుంటున్నారు. దీనిపల్ల చాలా అవకతవకలు జరుగుతున్నాయి. లేబరు కాంపొనెంటుగా ఉన్నదానికి మేసనరీ వర్క్ క్రింద సిమెంటు పోర్షను ఉండాలి. రెండు బస్తాలు అమ్ముకుంటే సూపర్వైజరుకు పోతుంది. చింతకొండ గ్రామంలో 800 బస్తాల సిమెంటు సర్పంచ్ ఇంట్లో అమ్ముకున్నారు. కంట్రాక్టరు లేడు. చర్య తీసుకోలేదు. కంట్రాక్టరు ద్వారా ఎన్ఆర్ఇపి వర్క్స్ చేయిస్తే తప్ప ఏమిటి అని అడుగుతున్నాను. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు

అంటే చాకలివాళ్ళ డిపార్టుమెంటు. చాకలివాని భోజనంలో ఎన్ని కల్తీ పదార్థాలుంటాయో అన్ని కల్తీ పదార్థాలు పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఉంటాయి. ఎడ్యుకేషను డిపార్టుమెంటు నుంచి పంతుళ్ళను తెచ్చుకోవాలి. హెల్త్ డిపార్టుమెంటునుంచి ఎక్స్‌టెన్షన్ ఆఫీసరును తెచ్చుకోవాలి. నీళ్ళకు గోవర్ధనరెడ్డి దగ్గరనుంచి తెచ్చుకోవాలి. సోషల్ వెల్ఫేరునుంచి వార్డెన్సును మాట్రన్స్‌ను తెచ్చుకోవాలి. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు అంతా మిక్చర్. చాకలివానికి ఒక అమ్మ ఇంటికిపోతే అన్నం పెడుతుంది, ఒక అమ్మ రొట్టె వేస్తుంది, మరొక అమ్మ కూర వేస్తుంది. ఈ పద్ధతిని సవరించుకోవాలి. ఈ డిపార్టుమెంటును సెల్ఫ్-సఫిషియంట్ చేసుకోవాలి. సోర్సెస్ పెంచుకోవాలి. వరంగల్లులో మునిసిపల్‌వారు స్కూలు పెడితే సరోజిని పుల్లా రెడ్డిగారు పంతుళ్ళను ఇస్తారు. పంచాయతీరాజ్‌వారు గ్రామంలో స్కూలు పెడితే మూడు సంవత్సరాలే పంతుళ్ళ మెయింటెనెన్సు, పదవ తరగతి ఇస్తే 12 వేలు కట్టాలి. అదే మునిసిపాలిటీలో అయితే స్కూలు ఓపెన్, టీచర్ గివెన్. పంచాయితీరాజ్ క్రింద గ్రామంలో స్కూలు ఓపెన్, నో టీచర్. ఇదేమి న్యాయం ? 1956 నవంబరు ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఇప్పటికి రూల్సు ఒకటి కాలేదు. నేను కృష్ణ నుంచి నీళ్ళు తెచ్చి రాయలసీమకు ఇవ్వాలనడం లేదు. ఆంధ్ర ప్రాంతంలో 200 ఎకరాల లోపల ఉంటే పంచాయతీరాజ్. తెలంగాణాలో 100 ఎకరాలేసట ఇటువంటివైనా ఒక విధంగా చేయకపోతే ఆంధ్రప్రదేశ్ ఐక్యతను ఏ విధంగా కోరుతున్నారని అడుగుతున్నాను. ఆ మాత్రం ఆలోచన లేదా ? అక్కడ భూస్వాములు ఎక్కువగా ఉన్నారు కనుక చెనస్సీ చట్టం చేయకపోవచ్చును. ఇటువంటివి ఎందుకు చేయరు అని అడుగుతున్నాను. జిల్లా పరిషత్తు రోడ్డు. జిల్లా పరిషత్తులో పంచాయతీ సమితి ప్రెసిడెంటే బిడివో వెళ్ళి సూపర్వైజరు నుంచి 20 వేల రూపాయలు పెట్టాడు. సమితి ప్రెసిడెంటు పెట్టాలి అన్నాడు. ఇక్కడ డబ్బు తీసుకుని జిల్లా పరిషత్తు నుంచి వేరే తీసుకుంటారు. డబుల్ పేమెంటు. ఎన్నిసార్లు రోడ్డు వోసారో తెలియదు. మొరం కూడా వేసారో లేదో తెలియదు. ఇపుస్సి ఆర్-బికే ఇవ్వాలని నేను సూచిస్తున్నాను. ఎడ్యుకేషన్ను కంప్లీట్‌గా పంచాయతీరాజ్ నుంచి బైటకు తీయాలి. అధికారాల సమస్య కాదు, పార్టీలోనే తగాదా. హౌసింగ్ కార్యక్రమం విషయంలో పంచాయతీ సమితికి అధికారం ఉంది. పరకాల సమితి మా చేతికి వచ్చింది. సమ్మయ్యగారు అక్కడ శాసన సభ్యుడు, మంత్రి అయినాడు. పట్టా సర్టిఫికేట్లు పంచే కార్యక్రమం సమితి ప్రెసిడెంటు వేస్తే ఆయన వే స్వంత కార్యక్రమం పెట్టుకున్నాడు. సమితి ప్రెసిడెంటుకు తెలియకుండా బిడివో పట్టా సర్టిఫికేట్లు తీసుకుని వెళ్ళాడు. బిడివో వద్ద పట్టా సర్టిఫికేట్లు ఉంటాయి. అందువేత తహసిల్దారువేత డూప్లికేటు పట్టాలు తయారు చేయించి పంపిపెట్టాడట. కొండ నాలుకకు

మందు వేస్తే ఉన్న నాలుకి పోయించట. ప్రొటోకాల్ ప్రకారం మంత్రి ఎస్తే సన్మానం చేయడమే మన బాధ్యత అన్నారు కలెక్టరు. భారత రాష్ట్రపతి ఎస్తే ఏమి చేస్తారు? ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా ఆయనకు గౌరవ మర్యాదలు ఇచ్చి స్వాగతం చెబుతారు. అయితే అక్కడి ప్రభుత్వానికి తెలియకుండా స్కూలు నిల్డింగ్స్ ఓపెన్ చేస్తానని అడుగు. సమితి ప్రెసిడెంటు పట్టా సర్టిఫికేట్లు ఇవ్వకపోతే మా కలెక్టరుకు కోపం వచ్చి సమితుల అధికారాలు పీకివేసాడు.

Who is the Collector to remove the powers? You please go through this order :—

> "The Tahsildars and R.D.Os. are directed to ensure that the distribution of pattas of house-sites would be organised by the Tahsildars and not by the B.D.Os,"

కలెక్టరు ఇటువంటి ఆర్డర్లు పాస్ చేయడానికి అధికారాలు ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను. రాంభూపాల్‌రెడ్డిగారికి చెబుతున్నాను. మంత్రులకు సన్మానాలు చేయడానికి సమితికి రు. 500 లు ఇచ్చారు. పి. వి నరసింహారావుగారు ఇచ్చినప్పుడు వారి కార్యక్రమానికి రు. 900 లు ఖర్చు అయింది. రోజూ మంత్రులు ఎస్తుంటే రు. 500 లతో ఎంత మందికి సన్మానాలు జరుగుతాయి? రోజూ సన్మానాలు చేయడానికి పైసలు ఎక్కడ? కలెక్టరుగారి ఆర్డరును సిగ్గుపడాలి. డూప్లికేటు పట్టాలు తయారు చేయడానికి కలెక్టరు ఎవరు? 8 వ తారీఖునాడు పట్టా కార్యక్రమం అయితే 9 వ తేదీన ఒక ఆర్డరు ఇచ్చాడు. ఇది చాలా విచారకరమని మనవి చేస్తున్నాను.

I am sorry to bring certain points here.

శ్రీ సి. జంగారెడ్డి :- అయన ఎక్స్-ఆర్డివో కనుక బాగా తెలుసును. లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు బిడివో. కలెక్టరుకు ఏమీ అధికారం లేదు. ఇందులో ఒక డామేజింగ్ ఇస్యూ ఉంది.

SRI N. YETHI RAJA RAO :- The Land acquisition Officer is Tahsildar. The Collector is the competent authority and the Government will allot funds to the Collector for conducting the programmes.

శ్రీ సి. జంగారెడ్డి :- వారికి నేను జవాబు చెప్పాలి. లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు అంటే, he is a broker.

(INTERRUPTIONS)

I am withdrawing the Word 'Broker', Sir.

నా అభిప్రాయం ఏమిటంటే భూమిని తీసుకునేవాడే, బిడివోయే, బెనిఫీషియరీకి పట్టా ఇవ్వాలి. భూమి సెంక్ట్ చేసేది బిడివో, పైసలు ఇచ్చేది సంక్షేమశాఖవారు. రిక్విజిషన్ ఆఫీసరు, ఎల్ఏవో ఒకరే కావడానికి లేదు.

Requisition Officer and L.A.O. cannot be the same.

ల్యాండ్ ఓనరుకు ల్యాండ్ తీసుకున్నవానికి మధ్య ఎల్ఏవో తప్ప రిక్విజిషన్ ఆఫీసరుకు సంబంధం లేదు. సోషల్ వెల్ఫేరు ద్వారా ఎల్ఏవోకు డబ్బు ఇస్తున్నాము. బిడివో రిక్విజిషను ఆఫీసరు. లాండ్ ఐడెంటిపై చేసింది అతడు. అతనికే పవర్సు ఉంటాయని చెబుతున్నాను. మనవద్ద 87-88 మునిసిపాలిటీలు ఉన్నాయి. 100 కోట్లు వారికి ఇస్తున్నాం. అర్బన్ డెవలప్‌మెంటుకు 100 కోట్లు ఇచ్చి రూరల్ డెవలప్‌మెంటుకు కేవలం 22 కోట్లు ఇస్తే ఏ విధంగా సరిపోతుంది. మంచినీళ్ళకు ఎక్కువ కేటాయింపులు చేయాలని చెబుతున్నాను. పంచాయతీరాజ్ నుంచి ఎడ్యుకేషను ప్రభుత్వపరం చేయాలని చెబుతున్నాను. మునిసిపాలిటీలలో కూడా ప్రైమరీ స్కూల్సు, ఎడ్యుకేషను వరంచేయాలని కోరుతున్నాను.

SRI V. PADMA RAJU (Burugupudi) :- I support the Demand, Sir. I suggest Sir that in regard to clubbed villages, it would be better if they are bifurcated. Why I am saying this is that certain villages are neglected in this way.

క్లబ్‌డ్ విలేజస్ బైఫర్కేట్ చేయాలని కోరుతున్నాను; ఇరైస్పెక్టివ్ ఆఫ్ డిస్టెన్స్. వెయ్యి జనాభా దాటితేనే గ్రామ పంచాయతీలు సవ్యంగా ఫీన్‌పుల్‌గా ఉంటాయి. గ్రామాల అభివృద్ధి ఉంటుంది.

Prosperity of the town is depending on the village prosperity.

ఇండ్లే కార్యక్రమం విషయంలో ఒక డూరిలో రు. 400 లు, రు. 1000 లు అంటూ తేడాలవల్ల శాసన సభ్యులకు చాలా ఇబ్బంది వస్తున్నది. కొన్నిచోట్ల ఒక విధంగా మరికొన్ని వేరొక విధంగా చేయడం కాకుండా ఒక యూనిఫారం పద్ధతి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. గ్రామ పంచాయతీలకు రోడ్లు, సానిటేషను, ఆరోగ్యం చూడవలసిన బాధ్యత ఉంది కనుక గ్రామ పంచాయతీలకు తగిన నిధులు కావలసి ఉంది. ప్రభుత్వమే ఇవ్వకపోయినప్పటికి పంచాయతీలే చేకూర్చుకునే అవకాశా

లున్నాయి. ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే గ్రామంలోని హారిస్టులు పోరంబోకులు పంచాయతీ తీసుకోవచ్చు.

శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం) :- అధ్యక్షా, మన ప్రభుత్వం తరపున ప్రవేశ పెట్టబడిన డిమాండ్లను నేను ఆమోదిస్తూ కొన్ని సలహాలు చెప్పాలి అనుకుంటున్నాను. ప్రతి శాసన సభ్యుడు గ్రామ పంచాయతీలకు నిధులు కావాలి, నిధులు కావాలి అంటున్నాడు. ఏ విధంగా డబ్బులు ఏస్తాయనేది చూడాలి. నూతనమైన మార్గాలలో మనం వ్యవహరించాలి. పంచాయతీ, పంచాయరీ సమితి, జిల్లా పరిషత్తు ఏర్పేది పంచుకుంటున్నారు. నేను చెప్పే క్రొత్త పద్ధతి ఏమిటంటే- గ్రామ రెవెలులో వచ్చే ల్యాండ్ రివెన్యూ గ్రామ పంచాయతీలకు ఇచ్చి రెండు మూడు సంవత్సరాలకు సరిపడిన ప్లాను తయారుచేసి ఆ గ్రామంలో ఏఏ అవసరాలైతే ఉన్నాయో- మరుగుదొడ్లు కాని మంచినీళ్ళు కాని స్కూలు భవనాలు కాని- వాటిని అన్నింటి పూర్తికావించి గ్రామంలో సర్వసౌఖ్యాలు కల్పించే పద్ధతి ఆలోచించాలి. నాలుగైదు సంవత్సరాలు ఈ రకంగా ప్లానువేసి చూడాలి. నిరుద్యోగం కూడా తీసివేసే పద్ధతి ఇది. చదువు కాగానే నాకు ఎక్కడ ఉద్యోగం అని వెతుకకుండా అక్కడనే ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టుకోవచ్చు. చిన్న వ్యాపారాలు చేసుకోవచ్చు. గ్రామాలలో అనేక పంటలు పండుతున్నాయి. రైతుల చేతుల నుండి షావుకార్ల ద్వారా పంటలన్నీ బైటకు పోతున్నాయి. తిరిగి గ్రామంలో బెడ్డలతో రాళ్ళతో కొనుక్కుంటున్నాము.

రామచంద్రపురం తాలూకా తరువాత రాయపరం తాలూకా వచ్చింది. కపిలేశ్వరపురం సమితి వచ్చింది. మొదట అయిన సమితిని తీసివేశారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా మంత్రిగారు లెక్కచేయకుండా రామచంద్రపురం సమితిని ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను. స్కూల్‌టీచర్స్ ట్రాన్సఫర్స్. సమితి ప్రెసిడెంటు, స్థానిక ఎం.ఎల్.ఎ. ఎస్.సి. మెంబరు, వీకర్ సెక్షన్స్‌కి చెందిన మెంబరు, బి.డి.ఓ. ఈ ఐదు మందితో కూడిన కమిటీ ట్రాన్సఫర్స్ కన్సిడర్ చేయాలనే పాలసీని పటాలని మనవి చేస్తున్నాను. విలేజి ఆఫీసర్లను పంచాయతీలలో కలుపుతారని చెప్పారు కాని యింతవరకు కలపలేదు. సమితి ప్రెసిడెంటుకు అధికారాలు లేకపోతే రెవెన్యూ అధికారులు లొంగరు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, రాష్ట్రములోని అన్ని మునిసిపాలిటీలకు ఎన్నికలను పెట్టి రాజధాని నగరములో కార్పొరేషనుకు ఎన్నికలు పెట్టకపోవడంవల్ల పౌరులు చాల యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. మునిసిపల్ మంత్రిగారు చాల చాకచక్యముతో, తెలివితో యిక్కడ సమాధానం చెబుతారు. కార్పొరేషన్‌కి ఎన్నికలు లేకపోవుటవల్ల శాసనసభ్యులమైన మేము చాల యిబ్బందులకు గురి

కావలసివస్తున్నది. ప్రతి ప్రజా సమస్య మా దృష్టికి తెచ్చుటవల్ల ఆ భారమంతా మాపైన పడుతున్నది. కాంగ్రెస్ ఐ వారు ఎక్కడ ఓడిపోతారో అనే భయముతో ఇక్కడ ఎన్నికలను పెట్టడం లేదు. ఇప్పుడు అధికారము వారి చేతులలో వుంది. భయ పడకుండా ఎన్నికలను పెట్ట మెజారిటీ సంపాదించుకోడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపూర్) :– ఎన్నికలలో మేము ఓడిపోతామని వారు పగటి కల కంటున్నారా? లేక ఏమైనా జోస్యము చెబుతున్నారా?

శ్రీ సి. జంగారెడ్డి :– రెండు కార్పొరేషన్స్ ఏరియాలలోను ఓడిపోయి యిక్కడ గెలుస్తాము అంటే ఎట్లా?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :– మునిసిపల్ ఎన్నికలను ఈరోజే డిక్లేర్ చేయండి. మేము సిద్ధముగా వున్నాం ఎవరు గెలుస్తారో చూద్దాము. ఎన్నికలకు సిద్ధం కండి. మెజారిటీ సంపాదించుకోండి. మాకు అభ్యంతరము లేదు. సివిక్ ఎమెనిటీస్ కిలుగచేయకుండా చాల తెలివిగా ప్రయత్నం చేస్తున్నారు. మురికివాడలలో వున్న ప్రజానీకము ఓటువేసి వారిని అధికారంలోకి తెచ్చారు. కాని వారి సదుపాయాలనుగూర్చి ఏమీ పట్టించుకోక పోవుటవల్ల మురికివాడలలోనే ప్రమ్గి బాధపడుతున్నారు. వారికి సరి యైన సౌకర్యాలు లేవు. నిజాయితీ వున్నట్లయితే వారిని గెలిపించిన మురికివాడల ప్రజా నీకానికి మేలుచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. సరోజనీ పుల్లారెడ్డి :– వారి నియోజకవర్గములోని ఎన్ని స్లమ్స్‌లో పని చేసిరది న్యాయముగా మాట్లాడాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :– అన్ని మురికివాడలను క్లియర్ చేయడానికి ఐడ్డెటును ప్రొవైడ్ చేయలేకపోతున్నారు అని క్లియర్‌గా నోట్‌లో వ్రాశారు. మేము వేరే ఎక్కడనుంచి చెప్పడం లేదు. వారు వ్రాసినదే చెబుతున్నాము. నాగమయికొండలో 820 గుడిసెలు వున్నాయి. ఆక్కడ హరిజనులు, వెనుకపడినవారు, ముస్లిమ్స్ వున్నారు. లైట్ సదుపాయం లేదు. ఆక్కడ ఏమి సదుపాయం కలుగచేస్తున్నారు. గ్రామాలలో మంచి నీరు లేదు. 5 మైళ్ళ దూరముతుంచి మోసుకొని తెచ్చుకొనవలసి వస్తున్నది. హైదరాబాదు సిటీ నీటి సమస్య గురించి ఏమి చెప్పాలి.

శ్రీమతి బి. సరోజనీ పుల్లారెడ్డి :– వారి ప్రాంతములో పెద్ద టాంక్ కట్టాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :– రిజర్వాయరుకు ఫౌండేషన్ వేశారు. 6 మాసా లైనది. పని ఎందుకు జరగడములేదో అర్థము కాదు. రాష్ట్రము మొత్తముమీద మంచి

నీటి సమస్య తీవ్రముగా వుంది. వారిని అధికారములోకి తీసుకుపచ్చిన ప్రజలకు కనీ సము మంచినీటి వసతి అయినా కలుగచేయాలని మనవి చేస్తున్నాను. లేకపోతే వచ్చే ఎన్నికలలో ఓడిపోతారు. లేబరు డిపార్టుమెంటుకు ఏమీ పవర్స్ లేవు. కార్మిక సమస్యల పరిష్కారంలో మేనేజిమెంటు ప్రభుత్వము యొక్క మాటను వినకపోతే మేనేజిమెంటు ప్రాసక్యూట్ చేసే అవకాశం లేదు. లేబరు మినిష్టరుగారు వారికి వున్న అనుభవముతో చాల చాకచక్యముతో పరిష్కరిస్తున్నారు. వెంకటస్వామిగారు ఆరితేరిన నాయకుడు. బీడి కార్మికుల వేజెస్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. సినిమా, హోటల్ వర్కర్స్ వేజెస్ పెంచటానికి ప్రయత్నం చేయాలి. మినిమమ్ వేజెస్ అన్ని ఆపులు కావడంలేదు. అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలి. స్ట్రీట్ లైట్స్. మెయిన్ రోడ్స్‌మీద పెద్ద లైట్స్. గల్లీలలో చూస్తే అంధకారం. రాజభవన్ రోడ్‌మీద, మంత్రులు వుండే ప్రాంతాలలోను లైట్స్ వుంటాయి. పేదప్రజలు వుండే ఏరియాలలో లైట్స్ లేవు. అక్కడ కూడ మెరుగు చేయాలి.

7-30 p.m.

శ్రీ జ. నిరంజనరావు :- అధ్యక్షా, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ప్రభుత్వానివి అనుకుంటే తప్పు. అవి స్థానిక సంస్థలు. లోగడ సమితి అధ్యక్షుని, ఇండైరెక్టుగా ఎన్నుకొనేవారు, ఇప్పుడు డైరెక్టుగా ఎన్నుకుంటున్నారు.

B. D. O. is under the control of Panchayat Samithis.

శ్రీనివాసులురెడ్డిగారు పంచాయతీరాజ్ మంత్రిగా వుండగా సమితి అధ్యక్షులకు టీచర్స్‌ను బదిలీ చేసే అధికారం ఇచ్చారు. వెంటనే అనేక మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. వారు వచ్చి శాసనసభ్యులమైన మాతో చెప్పుకుంటే మేము ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వుండిపోయాము. మా ప్రమేయం లేకుండా చేస్తే మేము ప్రజలకు ఏమి సమాధానం చెప్పుకోవాలి ? జిల్లాల్లో ఎన్.ఆర్.ఇ.పి. ఫండ్స్‌ను ఖర్చు పట్టేటప్పుడు ఎమ్.ఎల్.ఏ.ల సలహాలను కలెక్టర్లు తీసుకోవడం లేదు. శాసనసభ్యుల ప్రమేయం లేకుండా చేస్తే చాలా ప్రమాదం ఏర్పడుతుంది. ఫిషర్‌మెన్ సొసైటీలకు చెరువులు ఇవ్వటానికి పది మైళ్ళ రేడియస్‌లో వున్న పంచాయతీలు ఇవ్వాలని బైలాస్‌లో ఇంక్లూడ్ చేశారు. అందువల్ల ఫిషర్‌మెన్ బాగుపడటం లేదు. పంచాయతీలు వ్యాపార ధోరణిలో వ్యవహరిస్తున్నాయి. ఆ జి.వో.ను మార్చి గ్రామానికి ఆ గ్రామంకే ఇస్తే బాగుంటుంది. 4 రూపాయలతో ఇండ్లు కట్టిస్తున్నారు. మంచి పునాదులతో బెర్రన్ వేసి కట్టిస్తే బాగుంటుంది. పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల అధికారాలు తగ్గించకపోతే sooner or latter they would become citizens of antidemacrotic socialists...

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనప ర్తి) :- అధ్యక్షా, సిఐల్ సప్లయిస్‌కి సంబంధించి పల్లెలకు, పట్టణాలకు ఎ.బి.సి. కార్డులలో వ్యత్యాసం చూపడం బాగా లేదు. సి. కార్డు గలవారికి కూడా ఒక కె.జి. ఇవ్వడం న్యాయం. పంచాయతీలకు ఆదాయం తగ్గి పోతున్నది. సూపర్‌వైజరి చార్జెస్ 15 పర్సంటు వసూలు చేయకుండా దానిని తగ్గించాలి. ట్రెజర్ ఆండ్ ఎక్కౌంట్స్ ఆఫీసుకు వెళ్లాలంటే ఇబ్బందిగా వుంటున్నది కనుక పోస్ట్ ఆఫీసులలో ఎక్కౌంట్ తెరచుకొనే అవకాశం కల్పించాలి. మా నియోజకవర్గంలో చనిపోయిన వి.ఎల్.డబ్లియు. పిల్లవానికి జాబ్ ఇప్పించాలని కోరుతున్నాను. అలవ ర్తిలో మంచినీటి కొరత వున్నది కనుక రక్షిత మంచినీటి పథకాలు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI D. K. SAMARA SIMHA REDDY (Gadwal) :- Sir, though I don't want to make a speech, I would like to have clarification. Under the amended act of the Municipality, the M.L.As., have been made Members in the Municipalities. Because there has been lot of misgivings in the Legislature about certain circulars issued recently, that must he clarified. The role of the M.L.A., in the municipality has been confined only to the extent of voting with regard to certain works and other things and regarding selection of Chairman and other things, the M.L.As., are not considered according to that circular. The Hon'ble Minister may clarify that position. That is very important Sir.

శ్రీ కె. గోవిందరావు :- అధ్యక్షా, ఇవాళ ఇన్ని డిమాండులు ఒకేసారి ప్రవేశపెట్టడం వల్ల ఏ డిమాండుకూ న్యాయం చేయలేనివారం అవుతున్నాము. ఇచ్చిన కొద్ది సమయంలో అన్ని డిమాండులపై మాట్లాడటం సాధ్యం కాదు. ఇకముందు అయినా కొన్ని ముఖ్యమైన డిమాండులను మాత్రమే ప్రవేశపెట్టి మిగిలినవాటిని వదిలివేస్తే బాగుంటుందేమోనని భావిస్తున్నాను. నా కిచ్చిన కొద్ది సమయంలో లేబర్ డిపార్టుమెంటు గురించి ముందు మాట్లాడ దలచుకున్నాను. ప్రభుత్వం ఒక ప్రక్క 20 పాయింట్స్ కార్యక్రమం గురించి చెబుతూ మరో ప్రక్క కార్మిక సంక్షేమానికి ఆప్రధానమైన పాత్ర ఇవ్వడం విచారించ వలసిన విషయం. అంతకుముందు సోషలిజం అనేవారు. తరువాత సోషలిస్టిక్ పాట్రన్ అనేవారు. ఇప్పుడు అది కూడా మానేశారు. మానేసినందుకు సంతోషం. పెట్టుబడిదారీ విధానాన్ని దోహదం చేస్తూ దానిని పెంపొందించి కోటీశ్వరులను చేస్తూ సోషలిజం గురించి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడం కంటే మాట్లాడక పోవడమే మంచిది.

శ్రీ బి. టి. ఎత్. ఎస్. చౌదరి :- మేము సోషలిస్టిక్ పాట్రన్ గురించి మాట్లాడడం లేదని గోవిందరావుగారు అంటున్నారు. అది పొరబాటు. మేము భారత రాజ్యాంగ సంవిధానములోనే పొందుపరిచాము. సామ్యవాద స్థాపనకు కట్టుబడి వున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి :- ఇంటిపేరు కస్తూరి వారు. ఇంట్లో గబ్బిలాల వాసన అన్నట్లుంది మీ వాదన.

7-40

శ్రీ కె. గోవిందరావు : సంవిధానములో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ చాలా పెట్టుకున్నాము. కాని వాటిని అమలు చేయలేదు. అది చీఫ్ విప్‌కు బాగా తెలుసు, కాబట్టి వాదన కొరకు వచ్చినా ఏమీ చేయగదని తెలుసు. ఈ బడ్జెటు డిమాండులో యియర్ ఆఫ్ ప్రొడక్షను అని తెలియజేశారు. కొంత వుత్పత్తి ఎక్కువ చేయాలసిన సంవత్సరముగా దీనిని భావిస్తూ భారతదేశములో మొత్తంమీద ప్రత్యేకమైనటువంటి ఎఫర్ట్ చేస్తున్నట్లు చెప్పారు. దీనికి 82 సెప్టెంబరులో ఒక సెమినారు కూడ పెట్టబోతున్నట్లు మంత్రిగారు నోటులో తెలియచేశారు సెమినార్ పెట్టడం వుంచిదే. కాని ఒకవైపు రోజు రోజుకు ధరలు పెరిగిపోతూ కార్మికుల నిజమైనటువంటి వేతనాలు పడిపోతూ నిరుద్యోగం శరవేగముతో పెరిగిపోతున్నప్పుడు సెమినార్ పెట్టినంతమాత్రాన సమస్య పరిష్కారం అవుతుందా ? ఉత్పత్తి అనుకున్నట్లు పెంచడానికి అవకాశం వుంటుందా అని అడుగుతున్నాను. సోషలిస్టు రాజ్యాలలో నేను కొంత కాలము వెళ్ళి అక్కడి పరిస్థితులను చూశాను. వారు యిస్తున్న యిన్సెంటివ్స్, వారు యిస్తున్న సోషల్ సెక్యూరిటి మెజర్సు, ఒక పర్యాయం బాగా పని చేసినప్పుడు వాడిని వీధి మలుపులో కార్మికులు గేటువద్ద సన్మానం చేయడమే గాకుండా పెద్ద పెద్ద ఫొటోలు తీసి ఎన్నో రకాల యిన్సెంటివ్స్ క్రియేట్ చేస్తారు. అలాంటి యిన్సెంటివ్స్ దగ్గర నుండి ఎన్నో రకాల మెజర్సు తీసుకొని ప్రొడక్షను ఓరియంటెడ్ ఎకానమీని డెవలప్ చేస్తున్నారు. మనం ఏ పరిస్థితులలో వున్నామనేది ఆలోచించమని కోరుతున్నాను. నిజంగా యియర్ ఆఫ్ ప్రొడక్టివిటి అనుకున్నట్లయితే ప్రతి రోజు పూరేగింపులేనా ? ఒకరోజు ఉపాధ్యాయుల పూరేగింపు, మరొక రోజు సినిమా కార్మికుల పూరేగింపు, ఒకరోజు హోటలు కార్మికుల పూరేగింపు. ఇవాళ యూనివర్శిటీస్‌లో పనిచేసే నాన్‌టీచింగు స్టాఫ్ పూరేగింపు. యియరు ఆఫ్ ప్రొడక్టివిటి మీనింగు అర్థం చేసుకున్నవారికి ఎంత బాధ కలుగుతుంది అని అడుగుతున్నాను ఈ పరిస్థితులలో వుత్పత్తిని పెంచగలుగుతాము అనే విశ్వాసం కలుగుతుందా అని అడుగుతున్నాను. కాబట్టి యీ పెట్టుబడిదారి విధానాన్ని ఆంతమొందించనంతవరకు కార్మికుడికి, యిది నా మిషనరీ యీ ఫ్యాక్టరి నాది,

వుత్పత్తి పెంచాలి, బాగా చేయాలి అనే భావం కలగదు. అలాంటి భావం కలుగాలంటే పెట్టుబడిదారి విధానం పోవాలి. కేపిటలిస్టులను ప్రభుత్వములో పెట్టుకొని యిరయ ఆఫ్ ప్రొడక్టివిటి అని చెప్పినంతమాత్రాన ఆచరణలో సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

ఇక లేబరు డిపార్టుమెంటు గురించి కొంత మంది మిత్రులు చెప్పారు. చాలా నిస్సహాయ పరిస్థితులు వున్నవి. వారికి ఏ రకమైనటువంటి అథికారాలు లేవు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టుకు అమెండుమెంటు తెస్తామని ఎంతో కాలమునుండి చెప్పకుంటున్నాం. కాని యింతవరకు జరుగలేదు. సెంటరు చేస్తుందవి చెబుతున్నారు. ఇన్ని సంవత్సరాలు అయినప్పటికి యీ మిషనరికి కావలసిన బలాన్ని చేకూర్చకపోతే ఏ మేనేజ్‌మెంటు వింటుంది? కన్సిలియేషనుకు రమ్మంటే రాదు. నోటీసు యిచ్చినా రాను అంటాడు. అంతేగాదు, ఆ తరువాత ట్రిబ్యునల్‌కు పంపిన తరువాత మీరు పాసు చేసిన ఎవార్డును అమలు జరుపకపోతే మీరు ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంటు మిషనరీ చాలా నిస్సహాయ స్థితిలో వుంది. అది ఒప్పించడానికి ప్రయత్నం చేస్తుంది, వారి మనస్సును మార్చడానికి ప్రయత్నం చేస్తుంది. కాని వారు మాత్రం మారరు. పులి చారలు మారుమంటే మారవు. కాబట్టి కనీసం యిండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టుకు కావలసిన సవరణలను వెంటనే తీసుకువచ్చి ఆ మిషనరీని స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రయత్నం చేయకపోతే, లేబరు మిషనరీ నిరర్థకమైనటువంటిది అనే భావం యిప్పటికే వుంది, అది యింకా పెరుగుతుందని మనవి చేస్తున్నాను. పోతే మోడల్, ఐడియల్ ఎంప్లాయర్ అయిన ప్రభుత్వం సంగతి చెబుతాను. మిగిలిన పెట్టుబడిదారుల సంగతి వదలిపెట్టండి. ఐడియల్ ఎంప్లాయరు అయిన ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఒక ఉదాహరణ చెబుతాను, మొట్టమొదట వైజాగ్ స్టీలు ప్లాంటుతో ప్రారంభిస్తాను. స్టీలు ప్లాంటు అనేది పబ్లిక్ సెక్టారులో బ్రహ్మాండమైనటువంటి ఆంధ్రప్రదేశ్ ఎకానమిని మార్చడానికి అవకాశం వున్న మూడు వేల కోట్ల ప్రాజక్టు. రోజుకు మూడు మిలియన్ల టన్నులు వుక్కు వుత్పత్తి చేయవలసిన ప్రాజక్టు, ప్రపంచములోని మోస్ట్ సొఫిస్టికేటెడ్ మిషనరీని పెట్టి తయారు చేస్తున్న చోట– ఆ స్టీలు ప్లాంటులో వున్న ఎంప్లాయీస్ డిమాండ్సు ఏమిటీ, వాటిని తీర్చడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని చూస్తే చాలా విచారంగా వుంది. వారు ఏమి అడుగుతున్నారు, ఒక డిమాండు వుదాహరణకు చెబుతాను. వర్క్–స్పాట్‌లో ఎక్కడైనా దెబ్బతగిలి నెత్తురు కారుతుంటే– వన్ను ఎయిడ్ బాక్స్ కూడ లేదు– హాస్పిటల్ పెట్టాలనే యింగితజ్ఞానం కూడ అక్కరలేదా? ఒక డాక్టరును పెట్టడానికి సాధ్యం కాదా? ఎంతో విచారకరమైనటువంటి విషయం. స్టీలు ప్లాంటులో పనిచేసే వర్కర్సు 15, 20 అంతకంటే ఎక్కువ కిలోమీటర్ల దూరం నుండి రావలసి వుంటుంది. ట్రూప్స్ పోర్టు ఫెసిలిటీస్ కావాలంటున్నారు. అది అన్యాయమా? వారు టైముకు రాకపోతే

ఆబ్సెంట్ మార్క్ చేస్తారు, కాని అవుట్‌పుట్ మెజ్బు తింటుంది గదా. ప్రాథమిక కోరికలు కోరినా యాజమాన్యం విసకపోతే ఆశ్చర్యంగా వుంది. స్టీలు ప్లాంటు యజమానులు ఎవరు, ప్రభుత్వ ఆఫీసర్సు. కార్మికులు వారి స్వంతానికి ఆడగడం లేదు, ప్రొడక్షను అభివృద్ధి చేయడానికి కావలసిన న్యాయమైనటువంటి కోరికలను చూడ చూడకపోతే తప్పిదం చేసినవారు అవుతారు. ఇప్పుడు ఏదో కన్సిలియేషను అన్నారు, తరువాత ప్రభుత్వానికి వచ్చింది. ఇప్పటివరకు ఎడ్జుడికేషనుకు రెఫరు చేయలేదు. ఏమి న్యాయం? ప్రభుత్వానిది అయినంతమాత్రాన న్యాయమైనటువంటి కోరికలు వున్నా ఎడ్జుడికేషనుకు రెఫరు చేయనక్కర లేదా? Why it should be like that Sir? మ్యాన్ పవరు ప్రోగ్రాం అని స్టేటులో పెట్టామన్నారు. స్టీలు ప్లాంటులో మ్యాన్ పవరు ఆన్ ది జాబ్ ట్రైనింగు అని ఒకటి పెట్టడం జరిగింది- ఐ టి ఐ పాసు అయినవారికి వుద్యోగాలు యిస్తామని, ట్రైనింగు పొందాలని. ఐ టి ఐ, డిప్లోమా హోల్డర్సు కొంత మంది వుద్యోగాలు చేస్తూ- దే హ్యావ్ గాట్ ఎక్స్‌పీరియన్స్- ఆ వుద్యోగాలు మానివేసి వచ్చారు. అటువంటి వారికి స్టీలు ప్లాంటులో డిఫరెంటు వాటిల్లో ట్రైనింగు యిస్తున్నారు. మన స్టేటు గవర్నమెంటు 180 రూపాయల స్టయిఫండు యిస్తున్నది. ఇప్పుడు స్టీలు ప్లాంటులో టెక్నిషియన్సును తీసుకోవాలనేది వచ్చేసరికి, వారి ఎడ్వర్టయిజ్‌మెంటు చూసినప్పుడు- 28 సంవత్సరాల లోపు వారిని తప్ప మిగతావారిని తీసుకోము అని చెప్పారు. ఇది న్యాయమా? స్టీలు ప్లాంటులో కొంత ఎక్స్‌పీరియన్సు వుండి, వెల్డింగులో కాస్టింగులో అనుభవం సంపాదించిన యువకులు ఐ టి ఐ పాసు అయి ప్రభుత్వ స్టయిఫండుతో ప్రత్యేకంగా కొన్ని కంపెనీలలో పని చేస్తున్నవారికి ప్రిఫరెన్సు యివ్వవలసిన అవసరం లేదా? ఇప్పటికైనా ఐ టి ఐ, డిప్లోమా హోల్డర్సు ఆన్ ది జాబ్ ట్రైనింగు యిస్తున్న వారికి ప్రిఫరెన్సు యివ్వమని స్టీలు ప్లాంటులో అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. నాలుగైదు వందల మంది వుద్యోగాలు వదిలిపెట్టినవారు వున్నారు. యిందులో వున్నారు. దయాదాక్షిణ్యాలతో కూడిన వైఖరితో మీరు ఆలోచించండి. ట్రైనింగు పొందుతున్నవారికి స్టీలు ప్లాంటులో ప్రిఫరెన్సు యివ్వాలని కోరుతున్నాను. పోతే యింకొక మోడల్ ఎంప్లాయర్ గవర్నమెంటు ప్రెస్. గవర్నమెంటు ప్రెస్ లేకపోతే యిక్కడ యీ డిస్కషన్సు చేయడం సాధ్యం కాదు. ఈ బిల్లెటు పుస్తకాలు మనకు రావు. క్వశ్చన్ పేపర్సు రావు. మనకు కావలసిన సరంజామా రాదు. అటువంటి కీలక స్థానములో వున్నటువంటి గవర్నమెంటు ప్రెస్‌లో పని చేస్తున్న వర్కర్సు స్వల్పమైనటువంటి డిమాండ్సును అడిగారు. వారు డబ్బు అడుగలేదు. వారు ఏమి అడిగారు? పే రివిజను కమిటీ చేసినటువంటి సిఫారసులలో కొన్ని ఎనామలిస్ వున్నవి, వాటిని సరి చేయండి అని కోరారు.

పిఆర్‌సి చేసినటువంటి రికమెండేషన్స్ తరువాత ఈ స్కూల్‌లలో ఉన్నటువంటి ఎనామిలిస్ గురించి ఒక ఉదాహరణ చెబుతాను. ఇంపోజర్స్ పోస్టు ఉంది.

This is a promotion post and it has been converted into a feeder post. It is a glaring incidence of injustice. అంటే చిన్నవాడి క్రింద పెద్దవాడిని పెట్టారు.

7-52 p.m.

మిష్టరు డెప్యూటీ స్పీకరు :- గొవిందరావుగారు- మీరు రేపు మీ స్పీచ్‌ని కంటిన్యూ చేయవచ్చును. ఇప్పుడు హౌసును ఎడ్జరన్ చేస్తున్నాను.

The House stands adjourned to meet again at 8-30 a.m., to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a.m., next day i.e, Wednesday the 1st September, 1982)